అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 27-8-2023
సంపుటి : 9 సంచిక : 237
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు + (వెబ్‌లో సోపతి) వెల : 8.00


55,781 మందికి కేరళ ఓనం కానుక 5లో



మాట్లాడుతున్న కేరళమంత్రి రాధాకృష్ణన్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ హయాంలో దళితులపై వివక్ష, అసమానతలు పెరిగాయి. చరిత్ర, సైన్స్ రంగాల్లో మతోన్మాద భావజాలాన్ని చొప్పించేవిధంగా కుట్రలు చేస్తోంది. కేరళ రాష్ట్రంలో అసమానతలు, వివక్షతకు తావులేకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. నారాయణగురు లాంటి నాయకులు వివక్షపై తిరుగులేని పోరాటాలు చేశారు. కేరళ వామపక్ష ప్రభుత్వం దేవాలయాల్లో దళితులను అర్చకులుగా నియమించింది. ఉన్నత కుటుంబం నుంచి వచ్చిన కృష్ణ పిళ్లై 1931లో దళితులపై వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారు. ఆయనపై ఆర్‌ఎస్‌ఎస్ గూండాలు దాడి చేశారు. అయినా వాళ్లకు ఎదురొడ్డి నిలిచారు.

కేరళ దేవాదాయ శాఖ మంత్రి రాధాకృష్ణన్

దళిత సమస్యలే
జాతీయ ఎజెండా
బీజేపీ అధికారంలోకొచ్చాక ఎస్సీల పరిస్థితి అధ్వాన్నం

- విద్య, ఉపాధితోనే దళితుల్లో సాధికారత
- ఎన్‌ఈపీతో దేశానికే ప్రమాదం
- దేశవ్యాప్తంగా ఉద్యమానికి కార్యాచరణ : జాతీయ దళిత సమ్మిట్‌లో వక్తలు
- హైదరాబాద్‌లో ఉత్సాహంగా సదస్సు ప్రారంభం

ప్రమాదంలో ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వావలంబన, లౌకికతత్వం

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

'వచ్చే పార్లమెంట్ ఎన్నికలతోపాటు రాబోయే కాలంలో దళితుల సమస్యలే జాతీయ స్థాయిలో ప్రధాన ఎజెండా కావాలి. బీజేపీ అధికారంలోకొచ్చాక దళితుల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. హైదరాబాద్ తరహాలోనే డిసెంబర్, జనవరి మాసాల్లో దేశవ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తాం' అని పలువురు వక్తలు అన్నారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో రెండురోజులపాటు జరగనున్న నేషనల్ దళిత్ సమ్మిట్ శనివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సదస్సుకు ...5లో

రాజ్యాంగం రద్దుకు ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర



భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతిని తెచ్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర చేస్తోంది. దళితుల్లో ఎక్కువగా మహిళలే పీడనకు గురవుతున్నారు. దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా హిందూత్వ శక్తులు చట్టాలు చేస్తున్నారు. తెలంగాణలో మాల, మాదిగల మధ్య, మణిపూర్‌లో గిరిజనులు, ఇతర ప్రాంతాల్లో ప్రజల మధ్య ప్రభుత్వాలే చీలికలు తీసుకొస్తున్నాయి. వీటన్నింటిని ప్రజలు తిప్పికొట్టాలి.

దళిత్ సోషణ్ ముక్తి మంచ్ (డీఎస్ఎంఎం) నేత సుభాషిణీఅలీ

మోడీ కో హటావో..
సెక్యులరిజం బచావో
కమలం, కారు దోస్తులే


చేవేళ్ల ప్రజాగర్జన సభలో అభివాదం చేస్తున్న ఖర్గే, రేవంత్‌రెడ్డి తదితరులు

- మోడీని, ఆయన దోస్తుల్ని ఇంటికి పంపాలి
- ప్రభుత్వ రంగ సంస్థలను నిర్మించింది కాంగ్రెస్సే
- భూ సంస్కరణల ఘనత ఇందిరాగాంధీదే : కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే
- చేవెళ్ల ప్రజాగర్జన సభలో 12 అంశాలతో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని కూలదోసి.. సెక్యులర్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, మోడీని, మోడీ ప్రభుత్వానికి సపోర్టు చేస్తున్న పార్టీలను తరిమికొట్టాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ప్రకటించిన 12 హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కేవీఆర్ గ్రౌండ్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన సభకు ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి ఖర్గే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ దళిత, గిరిజన సాధికారత, సమగ్ర అభివృద్ధికై 12 అంశాలతో కూడిన ...2లో

ఇవి డిక్లరేషన్‌లోని అంశాలు..

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను మల్లికార్జున ఖర్గే విడుదల చేయగా.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రకటించారు.

1. ఎస్సీ రిజర్వేషన్ల పెంపు - ఎస్సీ వర్గీకరణ:
జనాభా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 18శాతానికి పెంపు. ఎస్సీ రిజర్వేషన్లలో ఏ, బి, సి, డి వర్గీకరణ అమలుకు నిర్ణయం

2. అంబేద్కర్ అభయ హస్తం:
ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందజేత. వచ్చే ఐదేండ్లలో ప్రతి బడ్జెట్లోనూ సరిపడా నిధులు కేటాయించి, పూర్తి స్థాయిలో పథకం అమలు.

3. ప్రత్యేక రిజర్వేషన్లు:
ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ అన్ని కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో, ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందే ప్రయివేట్ కంపెనీల్లో రిజర్వేషన్ల కల్పన.

4. ఇందిరమ్మ పక్కా ఇండ్ల పథకం:
ఇల్లు లేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికీ ఇంటి స్థలంతో ...2లో


అమెరికాలో కేటీఆర్

చిన్నసారొచ్చాకే..
సిట్టింగ్ సీట్ల మార్పులు..చేర్పులు...

- నియోజకవర్గాల వారీగా మరోసారి సర్వే
- ఆ తర్వాతే పెండింగ్ స్థానాలు, అసంతృప్తులపై బీఆర్‌ఎస్ తుది నిర్ణయం
- రంగంలోకి 20 బృందాలు
- జిల్లాల్లో తారాస్థాయికి అసంతృప్తులు
- టిక్కెట్ వచ్చినా బీ-ఫామ్ దక్కే వరకూ ఆందోళనే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్‌ఎస్ తొలి జాబితాలో 115 మందికి స్థానం కల్పించి... సంచలనం సృష్టించిన సీఎం కేసీఆర్, పెండింగ్‌లో ఉంచిన నాలుగు సీట్లతోపాటు నియోజకవర్గాల వారీగా మరోసారి బలాబలాలను బేరీజు వేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా మూణ్నెల్ల సమయమున్న నేపథ్యంలో అభ్యర్థుల సామర్థ్యాలను ఇంకోసారి తూకం వేయాలని ఆయన నిర్ణయించారు. అమెరికా పర్యటనలో ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత సామాజిక సమీకరణాలతోపాటు అసంతృప్త నేతలు, ఆశావహుల పేర్లను మరోసారి పరిశీలించి, జాబితాలో మార్పులు చేర్పులు చేయనున్నారు. తద్వారా పెండింగ్‌లో ఉన్న వాటికి కూడా అభ్యర్థులను ...2లో


ఇస్రోలో ప్రధాని మోడీ

శాస్త్రీయ ప్రగతికి మతతత్వ ముద్ర

- 'శివశక్తి' కేంద్రంగా విక్రమ్ అడుగిడిన ప్రాంతం : మోడీ

వివరాలు 2లో..



ఆగివున్న కోచ్‌లో మంటలు

- 10 మంది మృతి
- మధురై రైల్వే జంక్షన్ వద్ద దారుణం

వివరాలు 2లో..

చర్యకు ప్రతి చర్య తప్పదు
బీఆర్‌ఎస్‌లో అణచివేతకు గురయ్యా..



- మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు నా వ్యక్తిగతమే..
- వారం తర్వాత భవిష్యత్ కార్యాచరణ : 2లో.. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

రాష్ట్రంలో 22వేలకు పైగా ఖాళీలు
5,089కి అనుమతించడం కంటి తుడుపు చర్యే

- ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో 5,089 పోస్టులకే డీఎస్సీ వేస్తామంటూ ప్రభుత్వం జీవో జారీ చేయడం, నిరుద్యోగులకు కంటితుడుపు చర్య మాత్రమేనని ...5లో

బీజేపీ చేసిన మణిపూర్ గాయం



పోలీసులే సామూహిక హింసాకాండకు కారకులు

- అవి జాతుల అల్లర్లు కాదు..రాజ్యహింస : 2లో.. 'మణిపూర్ మారణకాండ– ఉమ్మడి పౌరస్మృతి'పై సభలో ఐద్వా, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శులు మరియం ధావలె, అనీరాజా

ఆగివున్న కోచ్‌లో మంటలు

- 10 మంది మృతి, 20 మందికి తీవ్రగాయాలు
- మధురై రైల్వే జంక్షన్ వద్ద దారుణం

చెన్నై : ఆగివున్న రైల్వే కోచ్‌లో మంటలు చెలరేగి ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 10 మంది పర్యాటకులు మృతి చెందిన దారుణం తమిళనాడులోని మధురై రైల్వే జంక్షన్ సమీపంలో సంభవించింది. ఈ ప్రమాదంలో మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. శనివారం ఉదయం 5:30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అధికారుల సమచారం ప్రకారం ఒక టూర్ ఆపరేటర్ ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి ఒక స్లీపర్ క్లాస్ కోచ్‌ను బుక్ చేసుకున్నారు. ఈ కోచ్ వివిధ ట్రైన్లకు అనుసంధానించబడుతూ వివిధ పర్యాటక స్థలాలకు వెళుతుంది. ఈ కోచ్‌లో 55 మంది పర్యాటకులు, ఎనిమిది మంది సహాయక సిబ్బంది, ఈ కోచ్‌ను బుక్ చేసుకున్న టూర్ ఆపరేటర్ పర్యాటిస్తున్నారు.

శుక్రవారం ఈ కోచ్ పునలౌర్-మధురై ఎక్స్‌ప్రెస్‌కు అనుసంధానించబడి కన్యాకుమారి, పద్మనాభపురం స్థలాలను సందర్శించి శనివారం ఉదయానికి మధురై రైల్వే జంక్షన్‌కు చేరుకుంది. దీంతో ఈ కోచ్‌ను జంక్షన్‌కు దక్షిణంగా 800 మీటర్ల దూరంలో స్టేబ్లింగ్ లైన్‌లో నిలిపించారు. ఉదయం 5:45 గంటల సమయంలో కోచ్‌లో మంటలు చెలరేగుతున్నట్లు అగ్నిమాపక, సహాయక విభాగానికి సమాచారం వచ్చింది.

వెంటనే సిబ్బంది అక్కడి చేరుకుని మంటలను అదుపు చేసి, సహాయక కార్యక్రమాలను ప్రారంభించారు. గాయపడిన రైల్వే ఆసుపత్రికి, ప్రభుత్వ రాజాజీ ఆసుపత్రి (జిఆర్‌హెచ్)కు తరలించారు. ఈ కోచ్‌లో లోపలి నుంచి లాక్ చేసి ఉండటంతో అందులో ఉన్న ప్రయాణీకులు బయటకి రావడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రాథమిక విచారణలో ఈ కోచ్‌లోకి అక్రమంగా గ్యాస్ సిలిండర్‌ను తీసుకుని వచ్చారని, టీ తయారు చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలోనే ఈ మంటలు చెలరేగాయని వెల్లడయింది. ప్రమాద స్థలం వద్ద నుంచి గ్యాస్ సిలిండర్, ప్రెషర్ కుక్కర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంటలకు కోచ్ దాదాపుగా పూర్తిగా దగ్ధమయింది. ఈ నెల 17న లక్నోలో ఈ కోచ్ ప్రయాణం ప్రారంభించింది. ఈ నెల 29కి మళ్లీ అక్కడకు చేరుకోవాల్సి ఉంది. శనివారం మధురైలోని మీనాక్షి ఆలయాన్ని పర్యాటకులు సందర్శించాల్సి ఉంది.ఈ ప్రమాదంపై రైల్వే శాఖ పూర్తి స్థాయి విచారణకు ఆదేశించింది. మృతుల కుటుంబాల ఒకొక్కరికీ రూ 10 లక్షల పరిహారాన్ని ప్రకటించింది. తమిళ నాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాల ఒకొక్కరికీ రూ 3 లక్షల పరిహారం ప్రకటించారు. మృతదేహాలను స్వగ్రామం తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

ఇవి డిక్లరేషన్‌లోని అంశాలు..

(మొదటిపేజీ తరువాయి)

పాటు నిర్మాణానికి రూ.6 లక్షలు అందజేత. ఐదేండ్లలో అర్హులైన ప్రతి కుటుంబానికీ వర్తింపు.

5. అసైన్డ్ భూముల పునరుద్ధరణ - సమాన హక్కులు

బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను తిరిగి వారికే అన్ని హక్కులతో పునరుద్ధరణ. ప్రజా ప్రయోజనార్థం, భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూములను సేకరించినప్పుడు, అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం.

6. పోడు పట్టాల పంపిణీ :

సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ తెచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, అర్హులైన అందరికీ పోడు భూముల పట్టాలు పంపిణీ.

7. సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం :

ఈ పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామ పంచాయతీలకు ఏటా రూ.25 లక్షల కేటాయింపు.

8. 3 ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు:

మాదిగ, మాల, ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్తగా 3 ఎస్సీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాదీ ఒక్కో కార్పొరేషన్‌కు రూ.750 కోట్లు మంజూరు.

9. 3 ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు:

తుకారాం ఆదివాసీ కార్పొరేషన్, సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, ఎరుకుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాదీ ఒక్కో కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు మంజూరు.

10. 5 కొత్త ఐటీడీఏలు - 9 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు:

మైదాన ప్రాంత ఎస్టీల కోసం నల్లగొండ, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 5 కొత్త ఐటీడీఏల ఏర్పాటు. అన్ని ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల స్థాపన.

11. విద్యా జ్యోతులు పథకం:

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదవ తరగతి పాసైతే రూ.10,000, ఇంటర్ పాసైతే రూ.15,000, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 25,000, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.లక్ష.. ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు రూ.5 లక్షలు.

12. రెసిడెన్షియల్ స్కూళ్ళు, హాస్టల్స్, విదేశాల్లో విద్య:

ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ హాస్టల్ సదుపాయ కల్పన. విదేశాల్లోని యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికీ ఆర్థిక సహాయం.

బీజేపీ చేసిన మణిపూర్ గాయం

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ ఖమ్మం

మణిపూర్ గాయం బీజేపీ ప్రభుత్వం చేసిందేనని, మణిపూర్‌లో రాజ్యహింస జరుగుతోందని ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శులు మరియం ధావలె, అనీరాజా అన్నారు. అందమైన పర్వత శ్రేణులున్న మణిపూర్ అల్లకల్లోలమవుతోందన్నారు. అక్కడి ప్రభుత్వం ఏమాత్రం జవాబుదారీతనం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. సుందరమైన రాష్ట్రానికి అయిన గాయం మానడానికి అనేక సంవత్సరాలు పడుతుందని తెలిపారు.

ప్రత్యామ్నాయ పౌరసమూహం ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో శనివారం రాత్రి నిర్వహించిన 'మణిపూర్ మారణకాండ- ఉమ్మడి పౌరస్మృతి'పై సీపీఐ సభ్యులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో మరియం ధావలె మాట్లాడారు. సామాజికంగా ఎంతో ఐక్యంగా ఉండే ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక రాత్రికి రాత్రే శతృత్వాన్ని పెంచిందన్నారు. ఇప్పటికీ కుకీలు, మైతీలు సఖ్యతతో ఉండేందుకు ముందుకొస్తున్నా పాలకులు మాత్రం వారిని ఏకంకాకుండా నిలువరిస్తున్న దుస్థితి ఉందన్నారు. అలీవియా అనే యువతిని, మైతీ తెగకు చెందిన వ్యక్తిని వివాహమాడిన కుకీ మహిళ జోషావాను అత్యంత దారుణంగా హతమార్చారని తెలిపారు.

రక్షించాల్సిన పోలీసులు సామూహికంగా లైంగికదాడికి పాల్పడిన ఉదంతాలు మణిపూర్‌లో చోటు చేసుకున్నాయన్నారు. సోదరి మాన ప్రాణాలను రక్షించేందుకు ప్రయత్నించిన యువకున్ని, అతని తండ్రిని కూడా హతమార్చిన దురాఘతాలు మణిపూర్‌లో నెలకొన్నాయని తెలిపారు. దేశంలో ఉన్న మహిళలందరూ సిగ్గుతో తలదించుకునే పరిస్థితిని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆరోపించారు. ఇటువంటి దుస్థితి మరో మహిళకు, మరే రాష్ట్రానికి రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు తమను కోరినట్టు తెలిపారు. అందరూ తమ కోసం పోరాడాల్సిందిగా ఆకాంక్షించారన్నారు. కుటుంబ సభ్యులను హతమార్చిన వారిపైనా.. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిపైనా కనీసం కేసులు కూడా నమోదు చేయలేదని వాపోయారు. ప్రజాపంపిణీ వ్యవస్థ కుప్పకూలిందన్నారు. ఇంతలా హింస జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మణిపూర్‌లో రాజ్యహింస: అనీరాజా

మణిపూర్‌లో హింస.. జాతులు, తెగల మధ్య కాదని అది రాజ్యహింస అని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ విమెన్ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ప్రధాన కార్యదర్శి అనీరాజా అన్నారు. మణిపూర్‌ను చీల్చే కుట్రలో భాగంగానే హింస ప్రేరేపితమైందన్నారు. ఇంఫాల్‌లో చర్చిలను సైతం ధ్వంసం చేశారని తెలిపారు. అమిత్‌షా పర్యటన తర్వాతే మణిపూర్‌లో రాజ్యహింస మొదలైందన్నారు. కుకీ, నాగ, మైతీలుగా మణిపూర్‌ను విభజించి పాలించాలని చూస్తున్నారన్నారు. కుకీ ప్రాంతాన్ని అస్సాం రైఫిల్స్‌కు అప్పగించారని, మైతేయి ప్రాంతాలను ఇతర వర్గాలకు అప్పగించారన్నారు. హిందుత్వ శక్తులు ఈ దేశ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నాయన్నారు.

ప్రజాస్వామ్య మూలస్తంభాలను కూల్చివేయా లని ప్రయ త్నిస్తున్నారని ఆరోపించారు. మణిపూర్‌కు చెందిన సామాజికవేత్త, అధ్యాపకులు కిమ్ కోవా సైతం ప్రసంగించారు. వీరి ఉపన్యాసాలను ఐద్వా ఖమ్మం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు, మున్సిపాల్టీ మాజీ చైర్మెన్ అఫ్రోజ్ సమీనా తెలుగులో అను వాదం చేశారు. సభలో ప్రత్యామ్నాయ పౌరసమూహం సభ్యులు ఐవీ రమణా రావు, ముస్వా శ్రీనివాసరావు, రవిమారుత్, డాక్టర్ భారవి, ఓరుగంటి శేషగిరి రావు, స్వర్ణ భాస్కర్, దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'షా' రొస్తారా..!

ఇప్పటికే రెండుసార్లు కేంద్రహోం మంత్రి పర్యటన రద్దు

- మూడోసారి కచ్చితంగా వస్తారని బీజేపీ శ్రేణుల విశ్వాసం
- చివరి నిమిషంలో భద్రాచలం పర్యటన క్యాన్సిల్..
- రైతుగోస.. బీజేపీ భరోసా సభకు సవాల్‌గా మారిన జనం తరలింపు..
- రైతుగోసకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమంటున్న అన్నదాతలు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఖమ్మం పర్యటన ఎట్టకేలకు ఖరారయింది. ఇప్పటికే రెండుసార్లు సభ వాయిదా పడటంతో బీజేపీ శ్రేణుల్లో నైరాశ్యం అలుముకుని ఉంది. ఈసారి రాకపోతే శ్రేణుల విశ్వాసం కోల్పోతామని స్థానిక నాయకత్వం ఒత్తిడి తేవడంతో పెద్దగా రాజకీయ ప్రాధాన్యత లేకపోయినా హోం మంత్రి పర్యటనకు సుముఖత వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించే 'రైతు గోస.. బీజేపీ భరోసా' బహిరంగసభకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారికంగా శనివారం విడుదల చేశారు. ఇప్పటికే ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ సమీక్ష నిర్వహించారు. హోంమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. హెలిపాడ్, బహిరంగసభా స్థలిని సందర్శించారు. హోంమంత్రి విమానం, హెలికాప్టర్ ద్వారా ప్రయాణం చేసి సభకు వస్తారు కాబట్టి వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోతే మరోసారి సభ వాయిదా పడినా ఆశ్చర్యం లేదని పలువురు అంటున్నారు. మరోవైపు మూడురోజుల క్రితం విడుదల చేసిన షెడ్యూల్‌లో భద్రాద్రి జిల్లా పర్యటన సైతం ఉంది. భద్రాద్రి రాముని విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వివక్షతపై స్థానికుల నుంచి నిరసనలు వెల్లువెత్తే అవకాశం ఉండటంతో చివరి నిమిషయంలో భద్రాద్రి జిల్లా పర్యటనను హోం మంత్రి రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది.

షెడ్యూల్ సరే.. సక్సెస్ ఎలా..?

కేంద్ర హోంమంత్రి పర్యటన తాజా షెడ్యూల్ శనివారం సాయంత్రం విడుదలైంది. కానీ సభ సక్సెస్ ఎలా.. అనే సందేహాలు ఇప్పుడు ఆ పార్టీ శ్రేణులను తొలిచి వేస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.35 గంటలకు ఢిల్లీ నుంచి ఇండియన్ ఆర్మీ ఫోర్స్ విమానంలో మధ్యాహ్నం 2.50 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టులో దిగుతారు. అక్కడి నుంచి బీఎస్ఎఫ్ హెలికాప్టర్‌లో 2.55 గంటలకు బయలుదేరి 3.25 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. 3.45 గంటల నుంచి 4.35 గంటల వరకు బహిరంగసభలో ఉంటారు. ఆ తర్వాత 4.40 నుంచి 5.30 వరకు పార్టీ పరమైన మీటింగ్‌లో పాల్గొని సాయంత్రం 6.20 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. మొత్తమ్మీద వచ్చామా.. పోయామా.. అనే రీతిలో సాగే అమిత్‌షా పర్యటన, సభను సక్సెస్ చేసేందుకు బీజేపీ శ్రేణులు నానా తంటాలు పడుతున్నారు. ఏర్పాట్లు ఘనంగా ఉన్నా ఉభయ జిల్లాల నుంచి పేరెన్నికున్న నేతలు ఎవరూ లేకపోవడంతో సభ సక్సెస్‌కు జనం తరలింపు ఎలా అనే మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. సూర్యాపేట, మహబూబాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఏపీలోని సరిహద్దు గ్రామాల నుంచి కూడా జనాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. స్థానికంగా వచ్చేవారికి బిర్యానీ, రూ.200-300 వరకు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని సమాచారం.

చివరి నిమిషంలో భద్రాద్రి పర్యటన రద్దు

మూడు రోజుల క్రితం ఖరారు అయిన షెడ్యూల్‌లో ఖమ్మం సభ అనంతరం భద్రాచలం వెళ్తారని ప్రకటించారు. కానీ శనివారం విడుదల చేసిన షెడ్యూల్‌లో భద్రాద్రి ఆలయ దర్శనాన్ని రద్దు చేశారు. భద్రాద్రి ఆలయం, భద్రాచలం పరిరక్షణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలవరం ఎత్తు పెంచడంతో బ్యాక్‌వాటర్ ప్రభావంతో కొద్దిపాటి వర్షం వచ్చినా భద్రాచలం, బూర్గంపాడు తదితర మండలాలు ముంపునకు గురవుతున్నాయి. ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు భద్రాచలం ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చాయి. భద్రాచలం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు ఏపీలోకి వెళ్లడంతో భద్రాచలం ఛిన్నాభిన్న మైంది. సమీపంలోని ఐదు పంచాయతీలు గుండాల, పురుషోత్తపట్టణం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, ఎటపాక సైతం ఏపీలోకి వెళ్లడంతో కనీసం చెత్త డంపింగ్‌కు కూడా భద్రాచలంలో చోటులేకుండా పోయింది. పురుషోత్తపట్టణంలోని 900 ఎకరాల భూమి శ్రీరామునికి దక్కుతుంది. రాముని పేరు చెప్పి రాజకీయం చేసే బీజేపీ భద్రాద్రి రామున్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నట్టు అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిదేండ్లలో భద్రాచలం అభివృద్ధికి చేసిన ఏ ఒక్క చిన్నపని కూడా లేకపోగా.. భద్రాద్రిని చిన్నాభిన్నం చేసిందనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో స్థానికంగా కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల నుంచి నిరసనలు వెల్లువెత్తే అవకాశం ఉందన్న సమాచారంతోనే అమిత్‌షా భద్రాచలం టెంపుల్ దర్శనాన్ని రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. రైతు భరోసా పేరుతో నిర్వహిస్తున్న సభపైనా విమర్శలు వస్తున్నాయి. రైతు గోస పట్టని బీజేపీకి అన్నదాత గురించి మాట్లాడే అర్హత లేదని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

శాస్త్రీయ ప్రగతికి మతతత్వ ముద్ర

'శివశక్తి' కేంద్రంగా విక్రమ్ అడుగిడిన ప్రాంతం

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటన
- బెంగళూరులో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందన

బెంగళూరు: ఆరు దశాబ్దాలుగా రోదసీ రంగంలో శాస్త్రవేత్తలు సాగించిన అద్భుతమైన కృషి, విజయాలపై మనువాద మతతత్వ ముద్ర పడింది. చంద్రుని ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్ అడుగుపెట్టిన ప్రదేశానికి 'శివశక్తి' పాయింట్‌గా పేరు పెడుతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. అలాగే చంద్రునిపై చంద్రయాన్-2 ల్యాండర్ క్రాష్ అయిన ప్రాంతాన్ని 'తిరంగా పాయింట్'గా ఆయన ప్రకటించారు. జాబిల్లి దక్షిణ ధృవంపై తొలిసారిగా అడుగు పెట్టి చరిత్ర సృష్టించిన భారత దేశ శాస్త్రవేత్తల బృందాన్ని మోడీ అభినందనల్లో ముంచెత్తారు. దక్షిణాఫ్రికా, గ్రీస్‌ల్లో పర్యటన ముగించుకుని శనివారం ఉదయం నేరుగా బెంగళూరుకే చేరుకున్న ప్రధాని ఇస్రోకు వెళ్ళి శాస్త్రవేత్తలతో కాసేపు ముచ్చటించారు.

'శివ శక్తి'లో నారీ శక్తి ఇమిడి వుందని మోడీ పేర్కొన్నారు. అనేకమంది మహిళలు చంద్రయాన్-3 మిషన్‌లో అపారమైన, విలువైన సేవలందించారని కొనియాడారు. "శివ భావనలో మానవతా దృక్పథం ఇమిడి వుంది. మన కర్తవ్యాలను అంకిత భావంతో నెరవేర్చే శక్తి సామర్థ్యాలు మనకు శక్తి నుండి సంక్రమిస్తాయి.

కన్యాకుమారి నుండి హిమా లయాల వరకు భారతదేశ ఐక్యతకు ప్రతిరూపమే చంద్రునిపై శివశక్తి పాయింట్' అని ఆయన వ్యాఖ్యా నించారు. 'నిబద్ధత, అంకితభావంతో విధులను నిర్వర్తించగలగడం, ఆలోచనలకు, విజ్ఞాన శాస్త్రానికి ఊపునివ్వగలగడమే సంక్షేమం పట్ల నిబద్ధత అని రుషులు చెప్పారంటూ మోడీ గుర్తు చేశారు. అందరికీ లబ్ది చేకూర్చే కోరిక నెరవేరాలంటే అందుకు శక్తి ఆశీర్వాదం తప్పనిసరి అని అన్నారు. 'ఆ శక్తే మన నారీ శక్తి. మన మాతృమూర్తులు, కుమార్తెలు. సృష్టి నుండి వినాశనం వరకు ప్రతి చోటా నారీ శక్తి వుంటుంది. చంద్రయాన్- 3 మిషన్‌లో మన మహిళా శాస్త్రవేత్తలు పోషించిన అద్భుతమైన పాత్రను మనం దరం చూశాం' అని ఆయన అభినందనలు కురిపించారు. చంద్రుని దక్షిణ ఉపరితలానికి 70డిగ్రీల కోణానికి సమీపంలో బుధవారం సాయంత్రం 6.04గంటలకు ల్యాండర్ మాడ్యూల్ దిగింది. చంద్రునిపై ఒక రోజు అంటే భూమిపై మనకు 14 రోజులతో సమానం. చంద్రునిపై సూర్యోదయం సమయంలో ల్యాండ్ అయిన లాండర్, రోవర్‌లు పలు శాస్త్రీయ ప్రయోగాలు చేపట్టనున్నాయి.

ప్రయాణం ఆరంభించిన ప్రజ్ఞా

దక్షిణ ధృవం వద్ద చంద్రుని రహస్యాల అన్వేషణలో భాగంగా ప్రజ్ఞా రోవర్ జాబిల్లి ఉపరితలంపై 8మీటర్లు ప్రయాణించిన తాజా వీడియోను ఇస్రో శుక్రవారం విడుదల చేసింది. మొత్తంగా 500మీటర్లు దూరం ప్రయాణించే సామర్థ్యం రోవర్ స్వంతం. బిలాలతో నిండి వున్న ఉపరితలంపై రోవర్ కదలడాన్ని 40సెకన్లు నిడివి వున్న ఈ వీడియోలో చూడవచ్చు. ఆ దారి పొడుగునా రోవర్ చక్రాల గుర్తులు కనిపిస్తున్నాయి. వెనుకవైపున్న విక్రమ్ ల్యాండర్ ఇదంతా వీడియో తీసి పంపింది. ల్యాండర్ నుండి రోవర్ కిందకు జారడం కూడా వీడియోలో కనిపిస్తోంది. రోవర్ నిర్వహించే రెండు సైన్స్ ప్రయోగాలు కూడా ఆరంభమయ్యాయని ఇస్రో తెలిపింది. "శివశక్తి పాయింట్ చుట్టూ ప్రజ్ఞా రోవర్ తిరుగుతూ చంద్రుని దక్షిణ ధృవంపై గల రహస్యాలను అన్వేషిస్తోంది." అని ఇస్రో, ఎక్స్‌లో ట్వీట్ చేసింది.

మోడీ కో హటావో.. సెక్యులరిజం బచావో

(మొదటిపేజీ తరువాయి)

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రకటించారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో తీసుకొచ్చిన ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ముతూ.. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేసిందని మోడీ, షాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో గుండు సూది నుంచి అంతరిక్షంలో ఎగిరే రాకెట్ సంస్థలను స్థాపించింది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెసేతర ప్రభత్వాలు దేశానికి ఏం చేశాయని నిలదీశారు. నెహ్రూ, పటేల్ కలిసి చిన్న చిన్న రాజ్యాలను ఏకం చేశారని గుర్తు చేశారు. 53 ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనలో దేశాన్ని బలోపేతం చేశామని గుర్తుచేశారు.

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులను ఎవరు నిర్మించారని నిలదీశారు. నాగార్జు సాగర్ ప్రాజెక్టు చేపట్టింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. పేదల ఆకలి తీర్చేందుకు ఆహార భద్రతా చట్టాన్ని తామే తెచ్చామని తెలిపారు. భూ సంస్కరణలు అమలు చేసి జమీందారీ వ్యవస్థను నిషేదించామన్నారు. బ్యాంకులను జాతీయం చేసింది కాంగ్రెస్సేనని తెలిపారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం కాంగ్రెస్ హయంలోనే వచ్చాయన్నారు.

మేం చేపట్టిన కార్యక్రమాల వల్లే మహిళా అక్షరాస్యత 65 శాతమైందన్నారు. విద్యా, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలు చేపట్టింది కాంగ్రెస్సేనని స్పష్టంచేశారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడమే కాంగ్రెస్ సిద్ధాంతమని, దాని కోసం ఇందిర, రాజీవ్ ప్రాణాలు వదిలారని గుర్తుచేశారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేస్తే.. తనవల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ చెబుతున్నారని విమర్శించారు. సోనియాతో ఫొటో తీసుకుని బయటకు వచ్చి మాట మార్చారన్నారు. కేసీఆర్.. బయట బీజేపీని తిడతారు.. లోపల మంతనాలు జరుపుతారని విమర్శించారు.

చిన్నసారొచ్చాకే..

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించి... పూర్తి లిస్టును ఖరారు చేయనున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. పెండింగ్‌లో ఉంచిన నర్సాపూర్ నుంచి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డిని బరిలోకి దించాలని సీఎం ఇప్పటికే నిర్ణయించారు. జనగామ నుంచి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టిక్కెట్ నిరాకరించిన దరిమిలా... ఆయన స్థానంలో పల్లా రాజేశ్వరరెడ్డిని నిలిపేందుకు కేసీఆర్ రంగం సిద్ధం చేశారు. కానీ అక్కడ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి... కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడు కావటంతో దీనిపై మంత్రి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోనున్నారు. ఈ క్రమంలో పల్లా, పోచంపల్లి... ఈ ఇద్దరిలో ఎవరిని అభ్యర్థిగా ప్రకటించాలనే దానిపై కేటీఆర్ వచ్చాక నిర్ణయం తీసుకోనున్నారు. గోషామహల్, నాంపల్లిలో మిత్రపక్షమైన ఎంఐఎం కోసం నామ్ కే వాస్తేగా బలహీనమైన అభ్యర్థులను బరిలోకి దించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. వీటన్నింటిపై వర్కింగ్ ప్రెసిడెంట్‌తో చర్చించి, తుది జాబితాను విడుదల చేయనున్నారు. దీంతోపాటు అభ్యర్థుల శక్తి సామర్థ్యాలను మరింత లోతుగా విశ్లేషించి, బేరీజు వేయాలని గులాబీ బాస్ నిర్ణయించారు. ఇందుకోసం ఇప్పటికే 20 బృందాలు రంగంలోకి దిగినట్టు సమాచారం. ఆయా టీమ్‌లు ఇచ్చే నివేదికల ఆధారంగా ప్రస్తుతం విడుదల చేసిన తొలి జాబితాలో కూడా మార్పులు, చేర్పులుండొచ్చని తెలుస్తోంది. ఇప్పటికి 10 నుంచి 18 స్థానాల వరకూ మార్పులు, చేర్పులు చేయొచ్చని చెబుతుండగా... బృందాలు ఇచ్చే రిపోర్టు ఆధారంగా వీటి సంఖ్య ఇంకా పెరిగే అవకాశం లేకపోలేదని అధికార పార్టీకి చెందిన ఓ సీనియర్ నాయకుడు అభిప్రాయపడటం గమనార్హం. ఒకవైపు బీఆర్ఎస్ జాబితాలు, సర్వేలు, అంచనాలు ఇలా ఉండగా... మరోవైపు వివిధ జిల్లాలు, నియోజకవర్గాల్లో మాత్రం అసంతృప్తులు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. జహీరాబాద్, ఉప్పల్, మల్కాజ్‌గిరి, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలేరు, నాగార్జున సాగర్, కోదాడ తదితర నియోజకవర్గాల్లో టిక్కెట్ దక్కని నేతలు తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నారు. ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్‌కు ఆ పార్టీ జహీరాబాద్ టిక్కెట్ కేటాయించనుంది. దీంతో హస్తం పార్టీ తరపున బలమైన అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న ఆయన్ను ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే తొలి జాబితాలో చోటు దక్కించుకున్న మాణిక్‌రావు ఢీకొట్టలేరని స్థానిక నేతలు చెబుతున్నారు. అందువల్ల ఆయన్ను మార్చి.. వేరే వారికి అవకాశమివ్వాలంటూ వారు కోరుతున్నారు. ఒకవేళ అభ్యర్థిని మార్చకపోతే ఆ సీటు కాంగ్రెస్ ఖాతాలో పడటం ఖాయమన్నది వారి వాదన. ఉప్పల్ నుంచి టిక్కెట్ దక్కని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్... కేటీఆర్ వచ్చాక తాడో పేడో తేల్చుకుందామనే ఉద్దేశంతో ఉన్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఇప్పటికే తన కార్యకర్తలు, నాయకులతో సమావేశాల మీద సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆయన కాంగ్రెస్‌లో చేరే అవకాశాలను కొట్టిపారేయలేమని గులాబీ పార్టీ నేతలే పేర్కొనటం గమనార్హం. జనగామలో ముత్తిరెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్‌లో మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య...సీటివ్వకపోతే 'తగ్గేదేలే...' అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

పాలేరులో తుమ్మల నాగేశ్వరరావు రూపంలో బీఆర్ఎస్‌కు గట్టి దెబ్బ తగులుతోంది. శుక్రవారం ఆయన అభిమానులు నిర్వహించిన భారీ కార్ల ర్యాలీతో అధికార పార్టీకి దిమ్మ తిరిగింది. నాగార్జున సాగర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్‌ను మార్చి.. వేరే వారికి టిక్కెట్ ఇవ్వాలంటూ సీనియర్ నేత వెలగపూడి కరుణాకర్‌రావు డిమాండ్ చేస్తున్నారు. గుర్రంపోడు మండలంలో స్థానిక నేతలు, కార్యకర్తలతో ఆయన నిర్వహించిన సమావేశాలు గులాబీ పార్టీలో గుబులు రేపుతున్నాయి.కోదాడలో స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు...తన మద్దతుదారుడు శశిధర్‌రెడ్డితో మంతనాలు కొనసాగిస్తున్నారు. వారు తమ అనుయాయులతో కలిసి త్వరలోనే సీఎంను కలవనున్నారని సమాచారం. మరోవైపు టిక్కెట్ దక్కినా...బీ-ఫామ్ అందుకునే వరకూ గ్యారెంటీ లేదనీ, వ్యవహారమంతా సస్పెన్స్‌గా, సైలెంట్‌గా జరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ద.మ.రైల్వే జీఎమ్ తనిఖీలు

నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం కాచిగూడ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు.

ఆయన వెంట హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ (అర్ఆర్ఐ) వ్యవస్థను తనిఖీ చేసారు. అక్కడ అనుసరించే భద్రత, సాంకేతిక అంశాలను సమీక్షించారు.

సిగ్నలింగ్ పరికరాలు, బాక్సులు, పాయింట్లను పరిశీలించారు. ప్రయాణికుల సౌకర్యాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. బుకింగ్, పార్శిల్ బుకింగ్ కార్యాలయాల్లో కలియతిరిగారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి రోజూ 105 రైళ్ల రాకపోకలు సాగిస్తాయనీ, సగటున 50 వేలమంది ప్రయాణీకుల ద్వారా దాదాపు రూ.70 లక్షల ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ స్టేషన్ వందశాతం ఎనర్జీ న్యూట్రల్ స్టేషన్‌గా గుర్తింపు పొందిందని వివరించారు.

చర్యకు ప్రతి చర్య తప్పదు

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ పార్టీలో అణచివేతకు గురయ్యానని, ఈ విషయంపైనే మెదక్ కార్యకర్తలూ ఆవేదన వ్యక్తం చేశారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మెదక్ ప్రజలు తనకు రాజకీయ భిక్ష పెట్టారన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దూలపల్లిలోని ఆయన నివాసానికి శనివారం పెద్దఎత్తున మెదక్, మల్కాజిగిరి బీఆర్ఎస్ కార్యకర్తలు తరలి వచ్చారు. ఇటీవల తిరుమలలో మంత్రి హరీశ్‌రావుపై మైనంపల్లి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన భవిష్యత్ కార్యాచరణపై నాలుగు రోజులుగా చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ అధిష్టానం మైనంపల్లి కుమారుడు రోహిత్‌కు మెదక్ అసెంబ్లీ టికెట్ నిరాకరించడంతో అనుసరించాల్సిన వ్యూహాలపై అనుచరులతో మైనంపల్లి చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏ పార్టీలో ఉన్నా వెన్ను పోటు పొడిచే అలవాటు తనకు లేదన్నారు. ప్రాణం పోయే వరకూ మాటపైనే ఉంటానని చెప్పారు. తాను ఎప్పుడూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను తిట్టలేదన్న మైనంపల్లి, అంతా కలిస్తేనే తెలంగాణ సాధ్యమైందన్నారు. తాను పార్టీని ఏమీ అనలేదనీ, పార్టీ కూడా తనను ఏమీ అనలేదని చెప్పుకొచ్చారు.

వారంలో నిర్ణయం..

పార్టీలు ముఖ్యం కాదని, మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలే సర్వస్వం అన్నారు. ఆస్తులు అమ్మి అయినా సరే వారిని కాపాడుకుంటానని స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానన్నారు. మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు తన వ్యక్తిగతమే అన్నారు. తన కుమారుడి ఇష్టాన్ని కాదనలేనని, మల్కాజిగిరి, మెదక్‌లో వారం రోజులపాటు పర్యటించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు. తాను వెనక్కి తగ్గే వ్యక్తిని కాదన్న మైనంపల్లి, చర్యకు ప్రతి చర్య ఉంటుందని హెచ్చరించారు. తనను వ్యక్తిగతంగా ఇబ్బంది పెడితే తాను కూడా ఇబ్బంది పెడతానని తెలిపారు. బీఆర్ఎస్‌లో ఓ పెద్ద నాయకుడు తనకు ఫోన్ చేసి తొందర పడొద్దని చెప్పారని, ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని ఆ నాయకుడు సూచించినట్టు చెప్పారు. మీడియాతో మాట్లాడొద్దని ఆ నాయకుడు ఒట్టు కూడా వేయించుకున్నాడని, అందుకే వారం రోజులు ప్రజల మాండెట్ తీసుకుంటానన్నారు. మెదక్‌లో తన కొడుకు తిరిగి ప్రజాభిప్రాయం కోరుతాడని వెల్లడించారు. మెదక్ ప్రజలు ఏది చెబితే తన కొడుకు అది చేస్తాడన్నారు. తన కంటే తన కొడుకు ఎక్కువ పని చేస్తున్నాడని, ఆయన్ను ఎందుకు సెట్ చేయొద్దని ప్రశ్నించారు. జీవితంలో సెటిల్ అనేది ఉండదన్న మైనంపల్లి, తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా పోటీ చేసి ఓడానని.. ఓటమితో వెనుకాడే వ్యక్తిని కాదన్నారు. రాజకీయాల కోసం వ్యక్తిత్వం మార్చుకునే వ్యక్తిని కాదన్నారు. తనను ఎవరు ఇబ్బంది పెడితే వారిని తిడతా అని, వ్యక్తిగతంగా ఎవరినీ తిట్టను అని చెప్పుకొచ్చారు. మెదక్‌లో సొంత పార్టీ నేతలపై కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలతో చర్చించి వారు ఇచ్చే సందేశాలతో ముందుకెళ్తానన్నారు. పార్టీ మార్పు గురించి మల్కాజిగిరి ప్రజలు ఏది చెబితే, అది చేస్తానని చెప్పారు. ఊహాజనితమైన వార్తలు రాయొద్దని కోరారు.

"జరిగిన దాన్ని గురించి ఎప్పుడూ చింతించకు. ఎందుకంటే, మనకు జరిగే మంచి మనకు ఆనందాన్ని ఇస్తే జరిగిన చెడు అనుభవాన్ని ఇస్తుంది."



పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

- మున్సిపల్ కమిషనర్ వసంత



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని వార్డుల పరిధిలో పరిసరాల పరిశుభ్రత పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తునట్టు, హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ అధికారుల సహకరంతో కృషి చేయటం జరుగుతుందన్నారు. శనివారం వారు నవతెలంగాణతో మాట్లాడుతూ మున్సిపల్ లో నివాసం ఉండే ప్రజలు నూతనంగా నిర్మించే ఇంటి,ఇతర నిర్మాణాలకు మున్సిపల్ అధికారుల అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు.లేని పక్షంలో చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.ప్లాట్లు కొనుగోలు చేసే ముందు వినియోగదారులు పాత గ్రామ పంచాయతీ అనుమతి ఉందా లేదా కొత్త లే అవుట్ చేశారా లేక హెచ్ఎండీఏ అనుమతి ఉందా అనే విషయం తెలుసుకోని ప్లాట్లు కొనుగోలు చేయాలన్నారు. ఎవ్వరైనా ప్రభుత్వ భూములను, పార్కులను, నాలాలను కబ్జాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతనంగా ఇండ్ల నిర్మాణం చేసుకోవటానికి మున్సిపల్ అనుమతి తీసుకునే ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల పరిసరాలల్లో విధిగా మొక్కలు నాటి పెంచాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు ఎవ్వరైనా చేపట్టిన వారిపై టౌన్ ప్లానింగ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించటం జరిగిందన్నారు. గృహ సంబంధిత, ఇతర పన్నులను ప్రజలు సకాలంలో పూర్తిగా చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులను సంబంధిత కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలన్నారు. ఇంజనీరింగ్ అధకారులు అభివృద్ధి పనుల నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా నిఘా పెట్టి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ సిబ్బంది సమయ పాలన పాటించి పరిసరాల పరిశుభ్రత పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను, పార్కులను గుర్తించి అందులో హరిత హారంలో భాగంగా మొక్కలను పెంచడంతో పాటు చుట్టు గోడలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశం మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను మున్సిపల్ ప్రజలందికీ చేరే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు,ప్రజల సహకారంతో ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చి దిద్దటానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా వారికి రక్షణ కల్పించడం తన ముందున్న లక్ష్యమని కమిషనర్ వసంత అన్నారు.



గోషామహల్‌లో సుమన్‌కు టికెట్ ఇవ్వాలి..



నవతెలంగాణ - ధూల్‌పేట్

గోషామహల్ నియోజకవర్గంలో ఎస్సీలకు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించి, దసరా సుమన్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని నియోజక వర్గం సీనియర్ యూత్ నాయకులు, సెక్రటరీ ఎస్.బాల్ ముకుంద్ అన్నారు. నియోజకవర్గంలోని చుడి బజార్ బంధు మిత్ర సంఘం అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. నియోజక వర్గంలో ఎంతో కాలంగా ఇతరులకు అవకాశాలు ఇచ్చారన్నారు. ఎక్కువ శాతం ఎస్సీ, వెనుక బడిన తరగతి ప్రజలున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ కన్వీనర్ క్రాంతి, జాన్‌బాగ్ డివిజన్ అధ్యక్షుడు సాయి బాబా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నేడు బాడీబిల్డింగ్, పురుషుల ఫిజిక్ చాంపియన్‌షిప్


- మొత్తం రూ.6 లక్షల నగదు బహుమతి
- టైటిల్ విజేతకు రూ.1 లక్ష నగదు బహుమతి
- ఉదయం వరకు పేరు నమోదుకు అవకాశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

భాగ్యనగర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్, హైటెక్స్ సంయుక్తంగా మిస్టర్ స్పోర్టెక్స్ క్లాసిక్ ఇండియా-2023ని నేడు నగరంలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారు. ఈవెంట్‌ను తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆమోదించింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీబీఏ ప్రెసిడెంట్ కె.సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఛాంపియన్షిప్‌లో పురుషుల ఫిజిక్, బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ అనే రెండు ఈవెంట్‌లు జరుగుతాయని తెలిపారు. టైటిల్ విజేతకు రూ.1 లక్ష నగదు బహుమతిగా, మొత్తం టోర్నీలో రూ.6 లక్షల నగదు అవార్డులు అందజేస్తామని తెలిపారు. ప్రతీ విభాగంలో రూ.35వేల నగదు బహుమతి ఉంటుందని తెలిపారు. బాడీబిల్డింగ్ పోటీలో 55 కిలోలు, 55-60 కిలోలు, 60-65 కిలోలు, 65-70 కిలోలు 70-75 కిలోలు, 75-80 కిలోలు, 80-85 వంటి విభాగాలు ఉంటాయని తెలిపారు. 85 కిలోల పైన పురుషుల ఫిజిక్ పోటీలు 170 సెంటీమీటర్ల లోపు, 170 సెంటీమీటర్ల పైన వంటి విభాగాల్లో జరుగుతాయన్నారు. ఉదయం 11 గంటల నుంచి ఈ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు పోటీలో పాల్గొనేందుకు ఒక్కో కేటగిరీకి ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు నిర్వాహకులు కె.సంజీవ 99480 84558 లేదా బి.శివ యాదవ్‌ను 83416 74988 నెంబర్‌లో సంప్రదించవచ్చు అని తెలిపారు.







'ఆఖరి యోధులు'

ప్రభుత్వ నిబంధనల, నిర్వచనాల ప్రకారం స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించబడని వాళ్లను గుర్తించిన పుస్తకమిది. ఏ ఒక్కరో, కొందరో చేస్తే వచ్చిన స్వతంత్రం కాదిది. దళితులు, ఆదివాసీలు, ఒబీసీలు, బ్రాహ్మణులు, ముస్లింలు, హిందువులు, సిక్కులు, మహిళలు, పురుషులు, పిల్లలు, అనేక భాషలు, భిన్న సంస్కృతుల గల వారెందరో పోరాటంలో పాల్గొన్నారని, అలా పోరాడి బతికున్న అనేకమంది మనోభావాలను, పోరాట సంఘటనలను,దృశ్యాలను ఎంతో ఆసక్తిగా కథనాత్మకంగా నమోదు చేసిన పుస్తకం 'ఆఖరి యోధులు' అందరూ గుండెకు హత్తుకోవాల్సినది.గొప్ప అనుభూతిని నింపుతుంది.

'విప్లవానికి మహాపురుషులే కారణంగా కన్పిస్తుంటారు. కానీ నిజమేమిటంటే, ప్రజలే స్వయంగా విప్లవానికి కారణం' ఈ మాటలు 1931లో ఎరవాడ జైలు నుండి ఎం.కె.గాంధీ రాసిన లేఖలోని వాక్యాలు 'ప్రజలే చరిత్ర నిర్మాత'లని మార్క్స్ చెప్పిన విషయాన్ని రుజువు చేస్తున్నాయి. నాయకులు అవసరమే కాదు ముఖ్యం కూడా. కాని ఉద్యమ నిర్మాణంలో పునాది మాత్రం సాధారణ ప్రజలే. ఈ సాధారణ సామాన్య ప్రజల బాధలగాథల గుర్తింపే నిజమైన చరిత్ర. గతం, కేవలం జరిగిపోయిన చరిత్ర మాత్రమే కాదు. వర్తమానపు చైతన్యం,భవిష్యత్తు నిర్దేశిత ఆశయం కూడా. అందుకనే మనం అప్పుడపుడయినా మన పూర్వ సమాజ చరిత్రను పరికించాలి. మనకు ముందున్న తరాల జీవనాన్ని, ఆలోచనలను అధ్యయనం చేయాలి. అప్పుడు మాత్రమే మనం నిలబడిన ఉనికి ఆధారం ఏమిటో బోధపడుతుంది. ఏ త్యాగాల నీడలో సేద తీరుతున్నామో తెలిసి వస్తుంది. అట్లా తెలుసుకోవడానికి 'ఇతిహాసపు చీకటి కోణం, అట్టడుగున పడి కాన్పించని కథ'లన్నింటినీ కొన్ని సంవత్సరాలుగా శ్రమించి, ఏరికూర్చిన చైతన్యపు సంపుటి 'ఆఖరియోధులు' అనే పుస్తకం. దీనిని ప్రముఖ ప్రజాపాత్రికేయులు పాలగుమ్మి సాయినాథ్ 'లాస్ట్ హీరోస్' అనే పేరుతో ఇంగ్లీషులో డెబ్బయి ఐదేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాల సందర్భంగా బహుమతిగా మనకు అందించారు. అది మనకిప్పుడు తెలుగులోనూ అందుబాటులోకి రావడటం ఒక గొప్ప అవకాశం.

మొన్ననే మనం 76యేండ్లు పూర్తి చేసుకున్న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నాము. స్వాతంత్ర్యమంటే ఏమిటని నిర్వహించుకుంటున్నాం మనం. దీనికోసం ఎన్నివందల ఏండ్లుగా పోరాడాము, ఎన్ని త్యాగాలు చేశాము. చరిత్రకెక్కకుండా చేసిన త్యాగలెన్నీ- ఇవన్నీ ఇప్పటి తరానికి పట్టని విషయాలుగా మారిపోయాయి.అది మాత్రమే కాదు. చరిత్రను, చరిత్రలో ప్రజలు, నాయకులు నిర్వహించిన పాత్రనూ పూర్తిగా కనుమరుగు చేస్తూ వక్రీకరణకు పాల్పడుతున్న సందర్భంగా ఈ చైతన్యపూరిత చరిత్రపుటలు మనల్ని మేల్కొల్పుతాయి. మనగతం, గతంలోని అభిమతం తెలుసుకోకుండా గమనం సరిగా కొనసాగదు. భవిష్యత్తునూ కలగనలేము. గొప్ప ప్రేరణను, భవిష్యత్తు పట్ల ఆశనూ రేకెత్తించే ఉద్విగ్నపూరిత రచన ఇది. 'మేము స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అన్న రెండు లక్ష్యాలతో పోరాడాము. స్వాతంత్ర్యం మాత్రమే సాధించాం. స్వేచ్ఛనింకా పొందవలసే వున్నది. అది కూడా ఈనాడు కొద్దిమంది చేతుల్లో గుత్తసొమ్ముగా మారింది' అని మహారాష్ట్రకు చెందిన కెప్టెన్ భావు రామచంద్ర శ్రీపతిలాడ్, ఆనాడు బ్రిటీష్ పరిపాలనకు సమాంతరంగా ప్రభుత్వాన్ని నడిపిన తుఫాన్‌సేన సభ్యుడు చెప్పిన మాటల్లాంటి అనేక మంది యోధుల భావాలను రికార్డు చేసిన పుస్తకమిది. విప్లవవీరుడు భగత్సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ ఈ చరిత్ర గ్రంథానికి ముందుమాట రాస్తూ...'ఆ కాలంతో పోరాటాలు నడిపి, ఇప్పటికీ బతికి వున్న కొద్దిమంది చెప్పే గాథలను తెలుసుకోవడం కంటే ఉత్తేజ భరితం ఏముంటుంది? విచారించాల్సిన విషయం ఏమిటంటే ఇప్పుడు యువతరం స్వాతంత్ర్య ఉద్యమ సంస్కృతి నుండి వేగంగా దూరమవుతోంది. వారికి సమాజ వికాసానికి తోడ్పడే సామాజిక విలువల గురించి తెలవదు. ఎవరూ చెప్పలేదు. కానీ ఇప్పుడు మరీ వక్రీకరణకు గురవుతోంది' అని ఆవేదన చెందారు. ఇలాంటి పరిస్థితిలో ఈ పుస్తకం ఓ కాంతిరేఖ.

భారతదేశంలో బ్రిటీష్ పాలన వల్ల ఏర్పడిన కరువులు, దారిద్ర్యాలు, వ్యాధుల వల్ల అమెరికా, కెనడా వంటి ప్రాంతాలకు వలసెల్లిన వారు, ఇండియాలో తమ సోదరులు అనుభవిస్తున్న కష్టాల గురించి , బానిసత్వం గురించి తెలుసుకుని 1914 ప్రాంతంలోనే దేశానికొచ్చి గదర్ తిరుగుబాటుదారులుగా పాల్గొన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారు.వాళ్లేమి గుర్తింపు కోసం పనిచేయలేదు. ఒరిస్సాలో ఆదివాసీ మహిళలు 'సాలిహాన్' కానీ , దేమతిదేయ్ సబర్ సాలిహాన్ కానీ హౌసాబాయి పాటిల్ కానీ తెలంగాణ వీరనారి మల్లు స్వరాజ్యం కానీ, తమిళనాడు లోని శంకరయ్య, ఒడిషా లక్ష్మీపాండా, బెంగళూరు దొరెస్వామి, పాండిచ్చేరి నల్లకణ్ణు, బాజీ మహమ్మద్, పురూలియా భబానిమెహతో... ఇంకా ఎందరెందరో చరిత్రకెక్కని యోధులు ఏ రకమైన గుర్తింపుల కోసం పాకులాడకుండా ఉద్యమానికి జీవితాలను ధారపోసినవారే.2018లో రైతులు చేసిన పోరాటాన్ని చూసి గొంతుకలిపిన వాళ్లే. సాధించిన స్వాతంత్ర్యం ప్రజలను ఇంత దారుణంగా చూస్తున్నందుకు పోరు సాగించాలని ప్రేరణనిచ్చినవారే. అట్లాంటి వీరుల ఉద్వేగపూరిత చరిత్ర. ప్రభుత్వ నిబంధనల, నిర్వచనాల ప్రకారం స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించబడని వాళ్లను గుర్తించిన పుస్తక మిది. ఏ ఒక్కరో, కొందరో చేస్తే వచ్చిన స్వతంత్రం కాదిది. దళితులు, ఆదివాసీలు, ఒబీసీలు, బ్రాహ్మణులు, ముస్లింలు, హిందువులు, సిక్కులు, మహిళలు, పురుషులు, పిల్లలు, అనేక భాషలు, భిన్న సంస్కృతుల గల వారెందరో పోరాటంలో పాల్గొన్నారని, అలా పోరాడి బతికున్న అనేకమంది మనోభావాలను, పోరాట సంఘటనలను, దృశ్యాలను ఎంతో ఆసక్తిగా కథనాత్మకంగా నమోదు చేసిన పుస్తకం 'ఆఖరి యోధులు' అందరూ గుండెకు హత్తుకోవాల్సినది.గొప్ప అనుభూతిని నింపుతుంది.

సంపాదకీయం

వార్నీ...తోలుతిత్తి రాజకీయం!

కోరి పిల్లనిస్తే..అల్లుడు అదేదో అయ్యిండంట! ఇప్పుడు బీఆర్ఎస్ పరిస్థితీ అలాగే తయారైంది. నిన్న మొన్నటి వరకు బీజేపీపైనా, కేంద్రంపైనా, గవర్నర్‌పైనా కారాలు మిరియాలు నూరిన బీఆర్ఎస్ అధినేత తీరా అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల్ని ప్రకటించేసరికి బేలగా మారిపోయారు. దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా చక్రం తిప్పుతానని ఉత్తర ప్రగల్భాలు పలికి, చివరకు ఆపార్టీ చంకెక్కారనే ప్రచారం రాష్ట్ర రాజకీయాల్లో జోరుగా సాగుతోంది. 'దొర' గారు బీజేపీపై రంకెలు వేస్తుంటే, ఆ మతోన్మాదాన్ని దునుమాడేందుకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావించే కమ్యూనిస్టులు 'మునుగోడు' సాక్షిగా తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధినేతపై తెలంగాణ ఉద్యమ సమయం నుంచీ ఓ నానుడి ప్రచారంలో ఉంది. 'ఏరుదాటాక తెప్ప తగలేస్తాడు' అని...! ఇప్పుడూ అదే జరిగింది. అయితే బీఆర్ఎస్ అధినేత వ్యవహారశైలిని ముందునుంచీ కమ్యూనిస్టులు అనుమానిస్తూనే ఉన్నారు. బీజేపీతో ఆయన వైఖరి 'నువ్వు కొట్టినట్టు చెయ్...నేను ఏడ్చినట్టు చేస్తా' అన్నట్టే ఉంటుందని ముందే అంచనా వేశారు. అందుకే మునుగోడు ఉపఎన్నిక అయిపోగానే సీపీఐ(ఎం) రాష్ట్ర అధినేత బస్సుయాత్ర చేపట్టి, ఆపార్టీ ఎమ్మెల్యేలను పక్కన పెట్టుకొని బహిరంగంగానే 'అవిశ్వాసం' వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల నుంచి తప్పుకుంటే తోలుతీస్తామని హెచ్చరించారు. బీజేపీని నిలువరించేందుకే బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామనీ తేల్చిచెప్పారు. అవకాశవాద రాజకీయంతో బీజేపీతో అంటకాగేందుకు సిద్ధపడిన గులాబీబాస్ తనను తాను సమర్థించు కొనేందుకు 'నన్ను కాదని...మీరు ఇండియా కూటమిలో ఉన్నారు' అంటూ చమత్కార 'నమస్తే'లు విసిరారు. దేశంలో చక్రం తిప్పుతానంటూ మహారాష్ట్ర, కర్నాటక, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లో పుణ్యక్షేత్రాలు సందర్శించి వచ్చిన 'పెద్దాయన' ఇప్పుడు పాహి...పాహి...అంటూ గవర్నర్‌తో గతాన్ని మర్చిపోయి సర్దుకు పోతున్నారు. బీజేపీ అధినేతల్ని ఒక్కమాటంటే ఒట్టు. అంతలోనే ఎంతమార్పు సామీ! నీ అవకాశవాదం కూల...!! అని సామాన్య జనం సణుక్కుంటున్నారు.

- ఎస్ఎస్ఆర్ శాస్త్రి

పాలకపార్టీల రాజకీయ క్రీడలకు
లెఫ్ట్‌పై అభాండాలా?


తెలకపల్లి రవి

తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వచ్చే ఎన్నికల కోసం తమ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించిన రోజునుంచి కమ్యూనిస్టు పార్టీలపై అవహేళనలూ అపహాస్యాలూ, ఆరోపణలూ మీడియాలో జోరుగా సాగుతున్నాయి. బీఆర్ఎస్‌లో టికెట్ రానివారి నిరసనలు ధిక్కారాలు, తిరుగుబాట్ల వార్తల కంటే వామపక్షాల భంగపాటు పేరిట కథనాలు, భవిష్యత్ ఎన్నికల అడుగులపై ఉచిత సలహాలు, వూహాగానాలు ఎక్కువయ్యాయి. షరామామూలుగా కమ్యూనిస్టులెప్పుడూ ఇంతే అనో, అసలీ ఎన్నికల రాజకీయాలే తప్పనో ఈసడింపులు సరేసరి, తప్పెవరిది దెప్పెవరికి అన్నట్టు ఇక్కడ కమ్యూనిస్టులపై విసుర్లు వికృత వ్యాఖ్యానాలు దేనికో బోధపడదు. ముంజేతి కంకణానికి అద్దం అన్నట్టు అన్నీ కండ్ల ముందు జరిగాయి. అధినేతల విన్యాసాలూ అందరూ చూశారు. ఇలా జరగ వచ్చనే సందేహాలు ముందే పుష్కలంగా వినిపించాయి. అయినా తీరా జరిగాక ఇందులో ప్రధానపాత్ర ధారులనూ సూత్రధారులనూ వారి వారి ఉద్దేశాలనూ అవకాశవాద వ్యూహాలను వదలిపెట్టి, ఒకే విధానంతో ఒకే మాట మాట్లా డుతున్న కమ్యూనిస్టులపై దాడికి దిగడం వింతల్లో వింత. సందర్భం ఏదైనా, సారాంశం ఏమైనా తేలిగ్గా తేరగా దాడికి దొరికేది కమ్యూనిస్టులేనని కొంతమంది ఉద్దేశం. కొన్ని మీడియాల అంచనా. కమ్యూనిస్టుల సొంత పాత్రనూ ఉద్యమా లనూ తక్కువ చేసి చూపడం, ఎన్నికలలో వారితోనో వీరితోనో కలిపి మాత్రమే చూపడం, అందుకు మళ్లీ వారినే నిందించడం గేళి చేయడం ఈ తరహా విమర్శకులకు వెన్నతో పెట్టిన విద్య. తెలంగాణలో ఇప్పుడు నడుస్తున్నది అలాంటి ప్రహసనమే. ఇందులోనే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలనూ కలగలిపి ఓ రాయి విసిరి కక్ష తీర్చు కునేవారు మరికొందరు. ఈ పరిణామాలపై ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకత్వాలూ విడివిడిగానూ ఉమ్మడిగానూ చర్చించి చెప్పవలసింది చెప్పాయి. భవిష్యత్‌లో ఏం చేయాలనే దానిపై ఆయా కమిటీలు సమీక్షిస్తు న్నాయి. ఆ నిర్ణయాలు ఎలాగూ వస్తాయి, పాలకపార్టీలలోవలెగాక వామపక్ష పార్టీలలో సమిష్టిగా తీసుకున్న విధాన నిర్ణయమే శిరోధార్యమవుతుంది. కాకపోతే సందట్లో సడేమియా తరహాలో ఈ చాటున వాస్తవాలను వక్రమార్గం పట్టించే వారికి వాస్తవాలతోనే జవాబు చెప్పవలసి వస్తున్నది.

బీజేపీపై పోరాటం...మునుగోడు విజయం

వాస్తవానికి ఈ కథ ఎక్కడ మొదలైంది? కేసీఆర్ హఠాత్తుగా ఒక రోజున బీజేపీ మతోన్మాదం, కేంద్రం పెత్తనం, ప్రధాని మోడీ నిరంకుశ పోకడలపై తీవ్ర భాషలో ధ్వజమెత్తారు. వామపక్షాల జాతీయ నాయకులతో చర్చలు జరిపారు. బీఆర్ఎస్‌గా జాతీయ రూపం తీసుకున్నారు. మునుగోడు ఉపఎన్నిక నాటికి బీఆర్ఎస్ దాదాపు ఎన్నికల సంఘం గుర్తింపు పొందింది. అయినా మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్‌గానే పోటీ చేశారు. ఆ ఎన్నికలో వామపక్షాల మద్దతు కోరడం, వారు కీలకంగా సహకరించడం జరిగాయి. నిజానికి అది సీపీఐ గతంలో ప్రాతినిధ్యం వహించిన స్థానమైనా వామపక్షాలు మనస్ఫూర్తిగా సహకరించాయి. అప్పుడే బీజేపీ కేంద్రం ఆపరేషన్ ఫాంహౌస్‌కు పాల్పడింది. మరోవైపున ఢిల్లీ లిక్కర్ స్కాం పేరిట కేసీఆర్ ప్రభుత్వంపైనా, కుటుంబంపైనా దారుణమైన దాడి సాగించింది. మునుగోడు విజయం వామపక్షాల మద్దతువల్లనేనని అందరూ అంగీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనూ దేశంలోనూ కూడా బీజేపీ నిరంకుశత్వానికి కక్ష సాధింపులకూ వ్యతిరేకంగా మిగిలిన ప్రతిపక్షాలతో కలసి బీఆర్ఎస్ గొంతు కలిపింది, ఈడీ దాడులను నిలవరించాలని సుప్రీం కోర్టులో మిగిలిన వారితో పాటు కేసు వేసింది. ప్రతిసందర్భంలోనూ బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పని చేస్తామని సంకేతాలిస్తూ వచ్చారు. వామపక్షాలు సహజంగానే అందుకు సానుకూలంగానే స్పందిం చాయి.వీలైనన్ని లౌకిక పార్టీలను బీజేపీ మత రాజకీయాలకు వ్యతిరేకంగా సమీకరించాలని కోరుకునే వామపక్షాల వైఖరి కారణంగానే కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ వంటివారు హైదరాబాద్ వచ్చినప్పుడు కేసీఆర్‌ను కలిసి మాట్లాడారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల ప్రధాన కార్య దర్శులు కూడా కలిశారు. ఈ అన్ని సమయాల్లోనూ కూడా మీడియా ఎన్నికల పొత్తుల గురించి అడగడం, బీజేపీకి వ్యతిరేకంగా లౌకిక పార్టీలు ఒక తాటిమీదకు రావడం అవసరమని వారు చెప్పడం జరుగుతూ వచ్చింది. తెలంగాణలో కచ్చితంగా ఏం జరుగుతుందనేది వారెప్పుడూ చెప్పింది లేదు.

నిజంగా జరిగిందేమిటి? ఎవరి విధానం మారింది?

గవర్నర్ తమిళసైతో ప్రభుత్వం పట్ల ప్రతికూల వైఖరి తీసుకోవడం, బిల్లులను నిర్ణయాలను నిలిపివేయడం, ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షా వంటివారు అప్పటి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండిసంజయ్ వంటివారు కేసీఆర్‌పై తీవ్రంగా మాటల దాడి చేయడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి, పార్లమెంటు ఓటింగులోనూ బీఆర్ఎస్ ప్రతిపక్షాలతో బీజేపీ వ్యతిరేక వైఖరినే తీసుకుంది. ఇన్ని కారణాల వల్ల నిర్దిష్టంగా ప్రతిపాదనలు, స్పష్టమైన చర్చలు జరగకపోయినా బీఆర్ఎస్ వామపక్షాల సర్దుబాట్లు వుంటాయనే భావన బలపడింది. సరైన సమయంలో కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని కేటీఆర్ వంటివారు చెబుతూ వచ్చారు. మరోవైపున కమ్యూనిస్టులకు ఒక అసెంబ్లీ ఒక కౌన్సిల్ స్థానమివ్వాలని కేసీఆర్ భావిస్తున్నట్టు మీడియా పదేపదే కథనాలు ఇచ్చింది. మధ్యలో బీఆర్ఎస్ కీలకనేతలు కొందరు కేసీఆర్ దూతలుగా లేక పార్టీ తరపు నాయకులుగా పేర్లతో సహా ఇదే ప్రతిపాదన తెచ్చినపుడు కూడా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనంగీకారం తెలిపాయి. కేసీఆర్‌తో ముఖాముఖి మాట్లాడాలని ప్రతిపాదించాయి.వారికి చెప్పడమే గాక ఆయనను కలుసుకోవాలనే సూచన బహిరంగంగానే చేశాయి. కేసీఆర్ మాటల్లో బీజేపీపై విమర్శల తీవ్రత తగ్గి కాంగ్రెస్‌పై దాడి పెరుగుతున్నదనే అంశం ఈలోగా చర్చనీయమైంది. కవితపై కేసు ద్వారా మోడీ ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్నట్టు వార్తలు వస్తున్నా వామపక్షాలు తమ విధానం యథాతథంగా కొనసాగించాయి. ప్రాంతీయ పాలక పార్టీలు తమ రాజకీయ అవసరాల కోసం బీజేపీతో చేతులు కలపడం వల్లనే అది బలపడిందనీ మూడో కూటమి నిర్దిష్టరూపం కూడా ఆ క్రమంలో ఎన్నికల తర్వాత గాని స్పష్టం కాదని సీపీఐ(ఎం) చాలాసార్లు చెప్పింది. నిజానికి సీతారాం ఏచూరి దేశంలో ఎన్నికల ఫలితాల తర్వాత (పోస్ట్ పోల్) మాత్రమే కూటములు సాధ్యమని చాలాసార్లు చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల స్థానే ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడం గురించి మాట్లాడినపుడు కూడా అందులో సవాళ్లను వామపక్షాలు ఎన్నడూ విస్మరించింది లేదు. బీజేపీ వ్యతిరేక లౌకిక పక్షాల ఐక్యత, అందులో కాంగ్రెస్ కూడా వుండాల్సిన అవసరం గురించి వైఖరి మార్చుకున్నదీ లేదు.

కేసీఆర్ మాటల్లో బీజేపీపై విమర్శల తీవ్రత తగ్గి కాంగ్రెస్‌పై దాడి పెరుగుతు న్నదనే అంశం ఈలోగా చర్చ నీయమైంది. కవితపై కేసు ద్వారా మోడీ ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్నట్టు వార్తలు వస్తున్నా వామపక్షాలు తమ విధానం యథాతథంగా కొనసాగించాయి. ప్రాంతీయ పాలక పార్టీలు తమ రాజకీయ అవసరాల కోసం బీజేపీతో చేతులు కలపడం వల్లనే అది బలపడిందనీ మూడో కూటమి నిర్దిష్టరూపం కూడా ఆ క్రమంలో ఎన్నికల తర్వాత గాని స్పష్టం కాదని సీపీఐ(ఎం) చాలాసార్లు చెప్పింది. నిజానికి సీతారాం ఏచూరి దేశంలో ఎన్నికల ఫలితాల తర్వాత (పోస్ట్ పోల్) మాత్రమే కూటములు సాధ్యమని చాలాసార్లు చెప్పారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ బీజేపీల స్థానే ప్రత్యా మ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడం గురించి మాట్లాడినపుడు కూడా అందులో సవాళ్లను వామపక్షాలు ఎన్నడూ విస్మరించింది లేదు

నిరాధార ఆరోపణలెందుకు?

కేసీఆర్, నితీశ్ కుమార్, అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ వంటివారు తామే ప్రధాని కావాలని కోరుకుంటున్నారని అనేక కథలు వచ్చాయి. వామపక్షాలు తమవిధానం బీఆర్ఎస్ నాయకత్వానికి కూడా స్పష్టంగా చెప్పాయి. కేసీఆర్ తప్ప మిగిలిన వారు నెమ్మదిగా కలసి రావడంతో ఈ క్రమంలో ఇండియా కూటమి ఏర్పడింది. ఇందులో ఏదీ కొత్త విషయం గానీ ఏకపక్షంగా లోలోపల జరిగింది కానే కాదు. "తెలుగు రాష్ట్రాలలో కమ్యూనిస్టుల ధోరణి వారి జాతీయ ప్రాధాన్యాలకు భిన్నంగా కనిపిస్తున్నది" అని ఒక తెలుగు పత్రిక సంపాదకుడు రాయడం నిరాధార ఆరోపణ. ఆ విధానాన్ని నిలబెట్టడం కోసమే వారు ఇంత ఓపిగ్గా క్లిష్ట పరిస్థితుల మధ్య పోరాడవలసి వచ్చింది. కమ్యూనిస్టులతో అవగాహన అంటూ ప్రతినిధులను పంపించి, తామే ఏకపక్షంగా ముగించి తమ అభ్యర్థుల జాబితా ప్రకటించిన బీఆర్ఎస్ నేతలు లేదా వారి మీడియా ఇప్పుడు ఇండియా కూటమిలో వామపక్షాల చేరిక వల్ల ఇలా జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదం. సూటిగా చెప్పలేని ఇరకాటం, కేంద్రం ఒత్తిడి వంటి రాజకీయ కారణాలు వుండొచ్చునని చాలామంది భావించడానికి కారణమదే. బీజేపీపై వున్న పెద్ద ఫిర్యాదే అది.

సముచిత విధానంతో ముందుకు...

కనుక ఏ ఒక్కరోజు వామపక్షాలు తమ జాతీయ విధానాన్ని దాచిపెట్టుకోవు. బీజేపీకి వ్యతిరేకంగా మరిన్ని లౌకిక పార్టీలను కలుపుకుని పోరాడలనేది వామపక్షాల నికరమైన వైఖరి. ఆ మాటకొస్తే ఏపీలో వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీకి అనుకూలంగా లోబడి వుండటంపై సీపీఐ(ఎం) ఎప్పుడూ విమర్శ ఆపింది లేదు. 'ఆంధ్రప్రదేశ్‌లో అధికారపార్టీ తన దుష్పరిపాలనతో ప్రజాందోళనలకూ అవకాశం కల్పిస్తున్నది. అయినా వారి తీరు అక్కడ నిస్పృహనే కలిగిస్తున్నది' అని పై సంపాదకుడు రాస్తున్నారు. నిజంగా ఆ మూడు ప్రాంతీయ పార్టీలు అసహన రాజకీయాలతో పరస్పర దూషణలలో మునిగితేలుతూ నిజమైన సమస్యలను విస్మరిస్తుంటే వాటిపై పోరాడుతున్నది ప్రజల ఎజెం డాను ముందుకు తెస్తున్నది వామపక్షాలు, ప్రజాసం ఘాలు మాత్రమే. మరి ఈయన చెబుతున్న నిస్ప్రుహకు కారణమేమిటో అర్థం కాదు. బహుశా బీజేపీ అండకోసం నిరీక్షిస్తున్న పార్టీలతో కలసి పోతామని ప్రకటిం చాలని కోరుతున్నారేమో. ఏపీ సీపీఐ విషయమై ఏవో వ్యూహాగానాలు కొందరు చేస్తే సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు తాము అలా భావించడం లేదని సమాధానమిచ్చారు. బీజేపీతో కలసి పనిచేసే పార్టీలతో వామపక్షాలు కలిసే ప్రసక్తి వుండదని కూడా అన్నారు.ఈ జాతీయ విధానానికి ఏ రాష్ట్రం మినహాయింపు కాదు, ఇంత స్పష్టమైన విధానం, పారదర్శక వైఖరి వుండకూడదనన్నట్టు కొందరు మాట్లా డడం మరీ విడ్డూరం. దాగుడుమూతలు ఆడాల్సిన అవసరం వామపక్షాలకేముంది?.వారేదో బీఆర్ఎస్ గురించి భ్రమపడిందీ ఆశపడి భంగపాటుకు గురైంది అంత కన్నా లేదు. కరివేపాకులా తీసేశారనీ, పాలక పార్టీల ముందు మోసపోయారని కొందరు సానుభూతి వొలకబోయడం కూడా వృథా ప్రయాసే. ఇన్ని దశాబ్దాల లోనూ పాలక పార్టీల తీరుతెన్నులు, తమ స్వంత వైఖరిని ఉద్యమాలనూ కాపాడుకోవలసిన అవసరం కమ్యూనిస్టులకు తెలియవనుకోవడం పొరబాటు. ఏదోలా పొత్తు పెట్టుకోవడమే పరమార్థమైతే ఇంతచర్చ వుండేదే కాదు. అలాగే ఇప్పుడు ఏం జరగాల నేది కూడా రాజ కీయ పరిణామాలను అవకాశాల నుబట్టి విధానపరంగా నిర్ణయించుకుంటాయి. ఈ క్రమంలో ఎవరు నేర్చు కోవలసింది వారే నేర్చుకోక తప్పదు. ప్రమాదకరమైన ప్రతీఘాతశక్తులతో పోరాడాల్సిన కర్తవ్యం, మతోన్మాదాన్ని నిరోధించాల్సిన సవాలు తీవ్రత తక్కువ చేస్తూ ప్రజాస్వామిక శక్తులను అవహేళన చేయడం తగని పని. ■


"తెలుగు రాష్ట్రాలలో కమ్యూనిస్టుల ధోరణి వారి జాతీయ ప్రాధాన్యాలకు భిన్నంగా కనిపిస్తున్నది" అని ఒక తెలుగు పత్రిక సంపాదకుడు రాయడం నిరాధార ఆరోపణ. ఆ విధానాన్ని నిలబెట్టడం కోసమే వారు ఇంత ఓపిగ్గా క్లిష్ట పరిస్థితుల మధ్య పోరాడవలసి వచ్చింది. కమ్యూనిస్టులతో అవగాహన అంటూ ప్రతినిధులను పంపించి, తామే ఏకపక్షంగా ముగించి తమ అభ్యర్థుల జాబితా ప్రకటించిన బీఆర్ఎస్ నేతలు లేదా వారి మీడియా ఇప్పుడు ఇండియా కూటమిలో వామపక్షాల చేరిక వల్ల ఇలా జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదం.

ఇన్ని దశాబ్దాలలోనూ పాలక పార్టీల తీరు తెన్నులు, తమ స్వంత వైఖరిని ఉద్యమాలనూ కాపాడు కోవలసిన అవసరం కమ్యూనిస్టులకు తెలియవనుకోవడం పొరబాటు. ఏదోలా పొత్తు పెట్టు కోవడమే పరమార్థమైతే ఇంతచర్చ వుండేదే కాదు. అలాగే ఇప్పుడు ఏం జరగాలనేది కూడా రాజకీయ పరిణా మాలను అవకాశాలనుబట్టి విధాన పరంగా నిర్ణయించుకుంటాయి. ఈ క్రమంలో ఎవరు నేర్చుకోవలసింది వారే నేర్చుకోక తప్పదు. ప్రమాదకరమైన ప్రతీఘాతశక్తులతో పోరాడవలసిన కర్తవ్యం, మతోన్మాదాన్ని నిరోధించాల్సిన సవాలు తీవ్రత తక్కువ చేస్తూ ప్రజాస్వామిక శక్తులను అవహేళన చేయడం తగని పని.

నెత్తుటి గాయానికి 23ఏండ్లు

విద్యుత్ ఆధునిక మానవుడి జీవితంలో భాగమైంది. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండీ దేశ ప్రజలకు అవసరమైన విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఏ ఒక్క ప్రైవేటు కంపెనీ కూడా ముందుకు రాలేదని మనందరికీ తెలుసు. ప్రభుత్వరంగ సంస్థలే విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ప్రజలకు, ముఖ్యంగా వ్యవసాయంలాంటి కీలక రంగాలకు, సేవా రంగాలకే కాకుండా ప్రైవేటు పరిశ్రమలకు కూడా సరఫరా చేస్తున్నాయి.

కానీ ప్రపంచబ్యాంకు సంస్కరణలలో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి తొలుత ఏపీఎస్ఈబీని మూడు ముక్కలుగా చేసారు. నాలుగేండ్ల పాటు ప్రతి సంవత్సరం 15శాతం విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు జరిగాయి. అందులో భాగంగా మొదటి దఫా ఛార్జీల వడ్డన 2000 సంవత్సరంలో జరిగింది. మిలీనియం ప్రారంభ సంవత్సరంలో వీటికి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం ప్రారంభమైంది. వినూత్నమైన పోరాటానికి రూపకల్పన జరిగింది. బిజిలీ బంద్ రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణంగా గంటపాటు రాత్రిపూట నిర్వహించారు. ప్రజా బ్యాలెట్‌లో లక్షలాదిమంది పాల్గొన్నారు. 99శాతం మంది విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకించారు. మంత్రుల ఘెరావ్‌లు జరిగాయి. వీటికి పరాకాష్టగా 2000 ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మరో జలియన్‌వాలాబాగ్ చేయాలని ప్రభుత్వం చూసింది. బషీర్‌బాగ్ వద్ద ప్రదర్శనను అడ్డుకుని బుల్లెట్ల వర్షం కురిపించింది. పదుల సంఖ్యలో తూటాలు దూసు కెళ్ళాయి. వందల సంఖ్యలో తీవ్రంగా గాయాల పాలయ్యారు. రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి అమరులయ్యారు. వారి త్యాగం వృథా కాలేదు. విద్యుత్తు ప్రైవేటీకరణ ఆగిపోయిందంటే అది వారి త్యాగ ఫలితమే. నేటికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందుతున్న దంటే అది ఆ ఉద్యమ ఫలమే. గృహ యూనిట్ ధర రు.15కి మించి పెరిగిపోయేది. బలహీన వర్గాలకు, పేదల కాలనీలకు విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరాలకు, స్థానిక సంస్థలకు ఇస్తున్న రాయితీలకు కారణం ఆనాటి నుండి



నేటివరకు విద్యుత్ బోర్డు మూడుముక్కలైనా ప్రభుత్వరంగంలో ఉండటమే కారణం. లేదంటే ఈ వెసులు బాట్లు ఉండేవా? వ్యవసాయ రంగం, రైతాంగం వెనుకబడిన ప్రాంతాలలో పూర్తిగా దివాళా తీసేది. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులన్నీ విద్యుత్ పథకాలే. ఈ పరిస్థితిలో తెలంగాణ వ్యవసాయరంగ భవిష్యత్తు ఊహించగలమా? విద్యుత్ ధరలు పెరిగితే దేశంలో అన్ని వస్తువు ధరలు పెరుగుతూనే ఉంటాయి.


బండారు రవికుమార్
9121080160

ప్రజల పెట్టుబడి, కార్మికుల శ్రమతో నిర్మించుకున్న ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలను కారుచౌకగా కొనుగోలు చేయడానికి, ప్రభుత్వాలను దళారులుగా వాడుకో వడానికి పెట్టుబడిదారులు తెగబడుతున్నారు. ఈ కీలకమైన రంగాన్ని అదానీ, అంబానీలకు అప్పగించ డానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెగబడింది.ఆనాడు విద్యుత్తు రాష్ట్రాల జాబితాలో ఉండేది కాబట్టి ఎక్కడికక్కడ ప్రజలు ప్రతిఘటించి పోరాడారు. ఆనాటి విద్యుత్తు ఉద్యమం దేశానికే ఆదర్శంగా నిలిచింది. కానీ నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యుత్తును కేంద్ర జాబితాలోకి తీసుకుంటూ చట్టాలు చేసింది.

చమురు క్షేత్రాలను (సముద్రాన్ని), బొగ్గు క్షేత్రాలను, గ్యాస్ వనరులను బడా కార్పొరేట్లకు దోచిపెట్టడానికి చట్టాలలో అనేక మార్పులు చేసింది. సింగరేణి లాంటి ప్రభుత్వరంగ సంస్థలకు క్రమక్రమంగా బొగ్గు క్షేత్రాలు లేకుండా చేసే ప్రక్రియ ప్రారంభమైంది. వ్యవసాయరంగంలో విద్యుత్ వినియోగానికి, మోటర్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలకు సర్క్యులర్ జారీ చేసింది. కేంద్ర సూచించిన విద్యుత్ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే రుణాలు పొందే విధానం రూపొందించింది. ఏపీ ప్రభుత్వం మీటర్లు పెట్టడానికి హామీ ఇచ్చిన మేరకే ఆ రాష్ట్రానికి అదనంగా రుణాలు పొందడానికి, ఇతర ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించింది. బీజేపీయేతర ప్రభుత్వాలు తమ ఆదేశాలను పాటించకపోతే వారికి ప్రోత్సహకాలు ఉండవనే సంకేతాలు పంపింది కేంద్రం. విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్రాలపై బెదిరింపులు, ఆంక్షలు పెంచింది.

విద్యుత్ రంగాన్ని సంపూర్ణంగా ప్రైవేటీకరిం చడానికి నిర్ణయించిన నాటి టీడీపీ ప్రభుత్వం నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ-ఎన్‌డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నది. ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రైవేటీకరణ కోసం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి 'పెట్టుబడుల ఉపసంహరణ శాఖ' అని పేరు కూడా పెట్టింది. 1991లో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలను వేగవంతం చేసే చర్య ఇది.

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగినట్లుగా విద్యుత్ ఛార్జీలు కూడా నిరంతరం పెరుగుతూనే ఉండే ప్రమాదాన్ని కేంద్రంలోని బీజేపీ-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. 2020 విద్యుత్ సవరణ చట్టం ప్రకారం విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు అన్నీ ప్రైవేటువారికి కారుచౌకగా అప్పగించడానికి, ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తిదారులైన రిలయన్స్, అదానీ వంటి కంపెనీలకు లాభాలు వచ్చేవిధంగా విద్యుత్ ఛార్జీలను నిర్ణయించేలా విధానం రూపొందించింది. 20శాతానికి మించి సబ్సిడీ ఇవ్వరాదని నిర్ణయించింది. వ్యవసా యానికి వినియోగించే మోటార్లు అన్నిటికీ స్మార్ట్ మీటర్లు బిగించాలనీ, రీడింగ్ ప్రకారం ఏ నెలకానెల ముందుగానే బిల్లులు చెల్లించే పద్ధతి పెట్టాలనీ, ఉచిత విద్యుత్ స్థానంలో నగదు బదిలీ పథకం పెట్టుకోవాలనీ బీజేపీ-ఆర్ఎస్ఎస్ కేంద్రప్రభుత్వం సూచించింది. 11 రాష్ట్ర ప్రభుత్వాలు, దేశంలోని 500 రైతుసంఘాలు వ్యతిరేకించాయి. దేశం ఆహార సంక్షోభ కోరల్లో చిక్కుకుంటాయని హెచ్చరించాయి.

అత్యంత కీలకమైన విద్యుత్‌రంగం దేశమంతటా ప్రైవేటు వ్యక్తుల స్వంత ఆస్తిగా మారిపోతే మొత్తం దేశ ప్రజల భవిష్యత్తే అంధకారంగా మారిపోతుంది. చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయ రంగం, సామాజిక న్యాయం, త్రాగునీటి పథకాలు అన్నీ సంక్షోభంలోకి నెట్టబడతాయి. అయితే అదానీ, అంబానీలు మాత్రం ప్రపంచస్థాయి కుబేరులుగా మరింతగా వెలిగిపోతారు. ఇద్దరు భారతీయులు ప్రపంచంలో మొదటి, రెండవ స్థానంలోకి ఎదిగారని దేశం గర్వపడవచ్చని ఆర్ఎస్ఎస్- బీజేపీలు దేశానికి చెప్పడానికి, ఇదే పెద్ద దేశభక్తి అని ఇప్పటికే సిలబస్ రూపొందించి ప్రచారంలో పెట్టింది. దేశంలోని 140కోట్ల మంది జనాభాలో సుమారు 120కోట్ల మంది ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు. వారికి మతం, కులం, భాష, ప్రాంతం భావోద్వేగాలు ఎక్కించి వారిని మత్తులో ఉంచి విద్యుత్ సంస్కరణలు అమలు చేయించుకునే ప్రయత్నంలో బడా కార్పొరేట్లు, బీజేపీ, ఆర్ఎస్ఎస్ బిజీగా ఉన్నాయి.

2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈసారి బీజేపీ కేంద్రంలో గనుక తిరిగి అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులు, సంపదలు ఏమీ మిగలకుండా కేవలం కొద్ది కుటుంబాల వ్యక్తిగత ఆస్తిగా మారిపోతాయి. ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయబట్టే, ఆస్తులు కాపాడబడ్డాయి. ధరలు పెరగకుండా ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా ఆపగలిగాము.ఆందుకే ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం నేడున్నది.

(ఆగస్టు 28 బషీర్‌బాగ్ డే)

2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈసారి బీజేపీ కేంద్రంలో గనుక తిరిగి అధికారంలోకి వస్తే ప్రజల ఆస్థులు, సంపదలు ఏమీ మిగలకుండా కేవలం కొద్ది కుటుంబాల వ్యక్తిగత ఆస్తిగా మారిపోతాయి. ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయబట్టే, ఆస్తులు కాపాడబడ్డాయి. ధరలు పెరగకుండా ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా ఆపగలిగాము.ఆందుకే ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం నేడున్నది.

మానవి 5
www.navatelangana.com
హైదరాబాద్
ఆదివారం 27 ఆగస్టు 2023

బిడ్డకు గోరుముద్దలు తినిపించేందుకు 'చందమామ రావే... జాబిల్లి రావే... కొండెక్కి రావే... గోగుపూలు తేవే' అని పాటపాడని అమ్మలు ఉండరు. వీరూ అలాంటి సాధారణ అమ్మలే. అయితే దేశం గర్వంచదగ్గ గొప్ప విజయంలో భాగస్వాములయ్యారు. అందుకే ఇప్పుడు వారికి అంతటి ప్రాధాన్యం. వారే మహిళా శాస్త్రవేత్తలు. భారతదేశాన్ని అంతరిక్ష పరిశోధనా రంగంలోకి ప్రవేశపెట్టిన వారు వీరే. ఇస్రోలోని 16,000 మంది ఉద్యోగులలో దాదాపు 20 నుండి 25శాతం మంది మహిళలున్నారు. వారిలో కొందరు వివిధ మిషన్లలో కీలక పాత్రలు పోషించారు. ఇటీవల జరుపుకున్న చంద్రయాన్ 3 మిషన్ విజయోత్సవంలో బయటకు ఎక్కువమంది పురుషులు కనబడి ఉండవచ్చు. కానీ దాదాపు 54 మంది మహిళా శాస్త్రవేత్తలు ఈ విజయంలో వివిధ స్థాయిలలో భాగమయ్యారు. వీరిలో మన తెలుగు మహిళ కల్పన కూడా ఉండడం మనకు గర్వకారణం. చంద్రయాన్ 3 విజయంలో కీలకపాత్ర పోషించిన కొందరు మహిళా శాస్త్రవేత్తల గురించి క్లుప్తంగా ఈ రోజు మానవిలో...

జాబిలమ్మను అందించిన అమ్మలు



ఇప్పుడు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) విశేషమైన విజయాలను ప్రదర్శిస్తూ దేశానికి గర్వ కారణంగా నిలిచింది. విజయవంతమైన మిషన్‌ను బయటకు తీసుకు రావడానికి పగలూ, రాత్రి అంకిత భావంతో శ్రమించిన శాస్త్రవేత్తలకే ఈ క్రెడిట్ దక్కుతుంది. అయితే ఆ సంస్థ అనేక విజయవంతమైన మిషన్లను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన మహిళా శాస్త్రవేత్తల సహకారం మరింత స్ఫూర్తిదాయకం.

అంతరిక్షం, సాంకేతికతలో అగ్రగామి...



డాక్టర్ వి.ఆర్ లలితాంబిక... గత ఏడాది భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో పని చేసిన గగన్‌యాన్ మిషన్‌కు ఈమె డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఇస్రో నిర్వహించిన 100కి పైగా మిషన్లలో ఆమె అంతర్భాగంగా ఉన్నారు. ఇస్రోలో చేరక ముందు ఆమె విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)లో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. అక్కడ ఆమె నియంత్రణ, అనుకరణ, మార్గదర్శక విధులను పర్యవేక్షించారు.

ఇస్రో మొదటి మహిళా శాటిలైట్ ప్రాజెక్ట్ డైరెక్టర్



అనురాధ టికె... తన కెరీర్‌లో దాదాపు 34 ఏండ్లు పదవీ విరమణ చేయడానికి ముందు ఇస్రోకు అంకితమై పని చేశారు. ఆమె ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో ఆమె అనేక పదవులను నిర్వహించారు. GSAT-9, GSAT-17, GSAT-18 అనే మూడు కమ్యూనికేషన్ ఉపగ్రహాల ప్రయోగాలను పర్యవేక్షించే బాధ్యత కూడా ఈమె చూస్తున్నారు..

చంద్రయాన్-2 ప్రాజెక్ట్ డైరెక్టర్



వనితా ముత్తయ్య... నిష్ణాతులైన ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ ఇంజనీర్ అయిన ఈమె చంద్రయాన్ - 2 ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఉన్నారు. అక్కడ ఆమె పని ప్రారంభమైంది. అలాగే ఉపగ్రహ ప్రాజెక్టులను పర్యవేక్షించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఈమె పని భారతదేశ అంతరిక్ష యాత్రలకు గణనీయంగా దోహదపడింది.

భారత రాకెట్ మహిళలు



రీతూ కరిధాల్... భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో)లో ఈమె సీనియర్ శాస్త్రవేత్త. చంద్రయాన్-2 కోసం మిషన్ డైరెక్టర్‌గా, భారతదేశ మార్స్ ఆర్బిటర్ మిషన్ (ఎంఓఎం) మంగళయాన్‌కు డిప్యూటీ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా పనిచేశారు.

ఆప్టికల్, ఐఆర్ సెన్సార్‌లను అభివృద్ధి చేయడం, పరీక్షించడం



మౌమితా దత్తా... ఆప్టికల్, ఐఆర్ సాధనాలు, సెన్సార్లు, పేలోడ్‌ల అభివృద్ధి, పరీక్షలో ప్రత్యేకత కలిగిన భౌతిక శాస్త్రవేత్త ఈమె. మార్స్ ఆర్బిటర్ మిషన్ (ఎంఓఎం), చంద్రయాన్-3 మిషన్ రెండింటిలో ఈమె గణనీయమైన కృషి చేశారు. ప్రస్తుతం ఆమె 'మేక్ ఇన్ ఇండియా'కు సంబంధించిన పరిశోధనలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అలాగే గ్యాస్ సెన్సార్‌లను సూక్ష్మీకరించడంపై దృష్టి సారించింది.

మంగళయాన్ డిప్యూటీ ఆపరేషన్ డైరెక్టర్

నందిని హరినాథ్... రెండు దశాబ్దాలుగా ఇస్రోకు అంకితమై పని చేస్తున్నారు. 20 ఏండ్ల పాటు సాగిన ఆమె అద్భుతమైన కెరీర్‌లో 14 మిషన్లలో పాలుపంచుకున్నారు. అలాగే మంగళయాన్‌కు డిప్యూటీ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ప్రాజెక్ట్ మేనేజర్, మిషన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.

ఊరికి పేరు తెచ్చింది

కల్పన.కె.... చంద్రయాన్ 3 సక్సెస్‌లో కీలక పాత్ర పోషించిన వాళ్లలో కల్పన ఒకరు. ఈమె మన తెలుగు మహిళ కావడం మనకు గర్వకారణం. ఈమె చంద్రయాన్3 కు అసోసియేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. చిత్తూరు జిల్లాలోని నగరి మండలం తడుకు పేటకు చెందిన కల్పన చంద్రయాన్ 3 ఉపగ్రహం జాబిల్లికి సేఫ్‌గా చేరడంతో సొంతూరి కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగాయి. కల్పన తండ్రి మునిరత్నం చెన్నై హైకోర్టులో అధికారి కావడంతో ఆమె విద్యాభ్యాసం చెన్నైలోనే పూర్తి చేసుకున్నారు. మద్రాస్ యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్లో ఇంజనీరింగ్ చేసిన కల్పన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో ఉద్యోగాన్ని సంపాదించారు. 2000లో ఇస్రో నోటిఫికేషన్‌తో రాడార్ ఇంజనీర్‌గా ఉద్యోగంలో చేరారు. 2005లో బెంగళూరులోని సాటిలైట్ సెంటర్‌కు బదిలీ అయింది. శాటిలైట్ భవన్‌లో సాటిలైట్ సిస్టమ్స్ ఇంజనీర్‌గా విధుల్లో చేరి అసోసియేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా చేరి ఇలా తన ఉద్యోగ ప్రస్థానంలో చంద్రయాన్ 3 ప్రయోగం సక్సెస్‌లో భాగస్వామ్యమయ్యారు.



ఉపగ్రహం డిజైన్, హార్డ్ వేర్ తయారీ తర్వాత పలు పరీక్షలు పూర్తిచేసి షార్‌కు చేరుకున్న చంద్రయాన్ 3 రాకెట్ సాయంతో నింగిలోకి పంపిన టీంలో కల్పన కీలక పాత్ర పోషించారు. రోజుకో సవాల్‌ను అంకిత భావంతో ఎదుర్కొన్న ఆమె తన పని సామర్థ్యంతో ప్రశంసలు అందుకున్నారు. నగరి గడ్డలో పుట్టి దేశ కీర్తి ప్రతిష్టలు చాటిచెప్పే ప్రయోగంలో లక్ష్యాన్ని చేరిన కల్పనను గ్రామ ప్రజలు ఎంతగానో అభినందించారు. తడుకు పేటలోని పాఠశాలలో విద్యార్థులు జాతీయ జెండాతో చంద్రయాన్ సక్సెస్ సంబరాలు జరుపుకోగా కల్పన కుటుంబం, గ్రామం ఆమె గొప్పతనాన్ని కీర్తించారు.



ఇలా చెప్పుకుంటూ పోతే ఇస్రోతో కలిసి సైన్స్ రంగంలో దేశానికి వన్నె తెస్తున్న మహిళా జాబితా అంతులేనిది. అనేక మంది మహిళా శాస్త్రవేత్తలు ఇస్రోలోని వివిధ మిషన్లలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అంతరిక్షంలో ప్రయోగాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

- సలీమ

పగుళ్ళు తగ్గాలంటే?



సీజన్ మారింది. అడపాదడపా పడుతున్న చినుకులతో కొందరికి కాలి పగుళ్ళు రావడం ప్రారంభమవుతాయి. ఈ ప్రభావం చలికాలం పోయే వరకు కొనసాగుతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు కొన్ని చిట్కాలు పాటిస్తే సరి..

- నిమ్మరసంలో కాస్త గ్లిజరిన్, రోజ్ వాటర్ కలిపి పగుళ్లకు అప్లై చేస్తే సమస్య కొంతవరకు తీరుతుంది. ఇందుకు... ఒక బేసిన్‌లో నీళ్లు నింపి.. అందులో ఉప్పు, నిమ్మ రసం, గ్లిజరిన్, చెంచా రోజ్ వాటర్‌ను కలిపి అందులో కాళ్లను నాన బెట్టాలి. ఆ తర్వాత ఫుట్ స్క్రబ్బర్ సాయంతో పాదాలను స్క్రబ్ చేసుకోవాలి. తర్వాత చెంచా గ్లిజరిన్, చెంచా రోజ్ వాటర్, చెంచా నిమ్మ రసం కలుపుకొని పగిలిన పాదాలకు అప్లై చేసుకోవాలి. కావాలంటే దీన్ని అప్లై చేసుకొని రాత్రంతా అలాగే ఉంచుకోవచ్చు. ఉదయాన్నే గోరు వెచ్చని నీటితో కాళ్లను రుద్ది కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే పగుళ్లు మాయమవుతాయి.
- తేనె చర్మానికి పోషకాలు అందించడంతో పాటు తేమను పెంచడంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. దీన్ని పగుళ్లను తగ్గించేందుకు ఉపయోగించవచ్చు. ముందుగా ఒక సగం కప్పు తేనెను సగం బకెట్ గోరువెచ్చని నీళ్లలో తీసుకుని బాగా కలిపి, అందులో కాళ్లు ముంచి పావుగంట పాటు ఉంచాలి. కాళ్లు బాగా నానిన తర్వాత స్క్రబ్ చేయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తుంటే పగుళ్లు త్వరగా తగ్గిపోతాయి.
- బేకింగ్ సోడాను ప్యాక్‌లా ఉపయోగిస్తే చర్మంపై ఉన్న మృతకణాలు తొలగిపోతాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్న ఈ ప్యాక్‌ని వారానికి రెండుసార్లు చేస్తే కాళ్ళ పగుళ్లు తగ్గుతాయి. ఇందుకు ఒక బకెట్‌లో సగం నీళ్లు తీసుకొని మూడు చెంచాల బేకింగ్ సోడా వేయాలి. అందులో పావుగంట పాటు కాళ్లు ముంచి తీసి స్క్రబ్బర్‌తో రుద్దాలి. తర్వాత కాళ్లు కడుక్కుంటే సరి పోతుంది.

తెల్లజుట్టు నివారణకు



బ్లాక్ టీ : ఒక కప్పు నీళ్ళు మరగబెట్టి అందులో రెండు టీ స్పూన్ల బ్లాక్ టీ ఆకులు వేసి రెండు నిమిషాలు మరిగించాలి. ఈ మిశ్రమం చల్లారాక జుట్టుకి పట్టించి ఒక గంట ఆరిన తర్వాత చన్నీటితో షాంపూ లేకుండా కడిగేయాలి. రెండు వారాలకి ఒకసారి ఇలా చేస్తుంటే జుట్టుకు నల్ల రంగు వస్తుంది. జుట్టు మెరుస్తుంది.

నిమ్మకాయ, కొబ్బరి నూనె : రెండు చెంచాల కొబ్బరి నూనెలో ఒక చెంచా నిమ్మరసం కలపాలి. దీన్ని కుదుళ్ళ నుంచి జుట్టు చివరల వరకు నెమ్మదిగా పట్టించి, ముప్పై నిమిషాలు వదిలేయాలి. షాంపూతో స్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేయవచ్చు. దీని వల్ల అప్పటికే తెల్లబడిన జుట్టు నల్లగా మారదు కానీ, కొత్తగా తెల్ల జుట్టు రావడం తగ్గుతుంది.

కరివేపాకు : ఒక పాన్‌లో మూడు చెంచాల కొబ్బరినూనెలో ఒక గుప్పెడు కరివేపాకు వేసి సన్న మంట మీద స్టవ్ మీద ఉడికించాలి. పాన్ అడుగున నల్లగా ఏర్పడేవరకూ ఇలా చేసి, దించి, చల్లారనివ్వాలి. ఈ నూనెను మొదళ్ళ నుంచి జుట్టు చివర వరకు నెమ్మదిగా పట్టించి, గంట తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి రెండు మూడు సార్లు ఇలా చేస్తే జుట్టు కుదుళ్ళకు బలంతో పాటు బాగా పెరుగుతుంది.

దళిత సమస్యలే జాతీయ ఎజెండా

(మొదటిపేజీ తరువాయి)

సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్‌పర్సన్ మల్లేపల్లి లక్ష్మయ్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, డీఎస్ఎంఎం నాయకురాలు సుభాషిణి అలీ, జాతీయ నాయకులు నిర్మల్, ధీరేంద్ర ఝా, గుల్జార్‌సింగ్ గోరియా అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 300 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు. అంతకుముందు వేదికపైకి అతిథులను కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ ఆహ్వానించారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం : రాజశేఖర్ ఉండ్రు



'దళితుల ఎజెండాపై ముసాయిదా పత్రం' అంశంపై హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉండ్రు కీలకోపన్యాసం చేశారు. సామాజిక న్యాయం, అంటరానితనం నిర్మూలన, దళితులు, గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో హక్కులు పొందుపర్చారని అన్నారు. 1976 హరిజన మహాసభ, 2002లో భోపాల్ డిక్లరేషన్, 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. భారత రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల కారణంగా దళితులు, గిరిజనులకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులయ్యే అవకాశం వచ్చిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లను వివరించారు. ఆర్టికల్ 46 ప్రకారం... దళితులు, గిరిజనులకు జీవనోపాధి, ఉపాధి, విద్య, భూమి, ఆరోగ్య సంరక్షణ, రిజర్వేషన్లు తప్పనిసరిగా కల్పించాల్సి ఉందని వివరించారు. దళితులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన తర్వాత తొలిసారిగా రిజర్వుడ్ నియోజకవర్గం నుంచి అంబేద్కర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన సమానత్వం, స్వావలంభన, లౌకికత్వం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన వివరించారు.

బిలియనీర్లలో అతిపెద్ద దేశం భారత్ : కాకి మాధవరావు



దేశంలో బ్రిటీషు ప్రభుత్వం పోయి బిలియనీర్ల ప్రభుత్వం వచ్చిందని, అందుకు సిగ్గుపడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు అన్నారు. బిలియనీర్లలో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా పేరుగాంచిందన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వంలో ఆదాయం పన్ను 75 శాతం వసూలైతే ప్రస్తుతం 30 శాతానికి పడిపోయిందని గుర్తుచేశారు. అంబేద్కర్ భావజాలం ప్రకారం సమానత్వం ఎక్కడుందని, అందుకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. దళితులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగంలో అసమానతలు, వివక్ష ఎదుర్కొంటున్నారని తెలిపారు. నేటి పరిస్థితుల్లో 'లాల్-నీల్' ఐక్యత అవసరమని అన్నారు. మార్క్స్, అంబేద్కర్ భావజాలాలను అర్థం చేసుకోవడంలో లోపం ఉందన్నారు.

విద్యా, ఉపాధితోనే దళితుల్లో సాధికారత : లింబాద్రి



తెలంగాణలో 2014కు ముందు ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో రిజర్వేషన్లు అమలుకాలేదని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి చెప్పారు. 2014 తర్వాత 'దోస్త్' ద్వారా 1,040 ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. దళితుల సాధికారతకు ఎన్నో చట్టాలు, జీఓలు వచ్చినా ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. కానీ విద్యా, ఉపాధి ద్వారానే దళితుల్లో సాధికారత సాధ్యమని అన్నారు. 1950లో 25 యూనివర్సిటీలు, 700 కాలేజీలు ఉన్నాయని, నేడు 1113 యూనివర్సిటీలు ఉన్నాయని, ఐఐటీ, ఐఐఎంలలో దళితుల సంఖ్య తక్కువగా ఉందని గుర్తుచేశారు. ఆర్థిక, సామాజిక కారణాల వల్ల డ్రాపౌట్‌లో దళితులే ఎక్కువగా ఉన్నారని వివరించారు. గణితం, సైన్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిటిక్స్, డేటా సైన్స్, ఆస్ట్రానమీ రంగాల్లో దళితుల పాత్ర నామమాత్రంగానే ఉందన్నారు. దేశవ్యాప్తంగా విద్యలో దళిత బాలికలు 23శాతం కంటే తెలంగాణలో 39.3శాతం ఉందన్నారు.

ఎన్ఈపీతో దేశానికే ప్రమాదం : నరేంద్రకుమార్




ప్రయివేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ కారణంగా దేశంలో ఉద్యోగాల సంఖ్య పడిపోయిందని జేఎన్‌యూ ప్రొఫెసర్ నరేంద్రకుమార్ అన్నారు. గతంలో కార్మికుల పిల్లలు, గ్రామ సర్పంచ్ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదివేవారని, కాలక్రమేణా పరిస్థితి మారిందన్నారు. కానీ నూతన విద్యావిధానం (ఎన్ఈపీ)-2020 అమలైతే ప్రయివేటు స్కూళ్లలో దళితులు, ఆదివాసీల పిల్లలకు ప్రవేశం ఉండదన్నారు. ఎన్ఈపీ అమలైతే దేశానికే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు, విదేశీ యూనివర్సిటీలతో ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. రాజ్యాంగ సంస్థలు స్వతంత్రను కోల్పోయాయని విమర్శించారు.

సామాజిక సమస్యలు పరిష్కారం కాలేదు : మల్లేపల్లి లక్ష్మయ్య



దళితులపై వివక్ష, ఆర్థిక అసమానతలు, సామాజిక వెలివేతలు వంటి ఎన్నో సామాజిక సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలిపోవడం ఆందోళనకరమని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్ పర్సన్ మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. భవిష్యత్‌లో జరగబోయే పరిణామాలు, అభివృద్ధిపై చర్చించి ప్రజల ముందు పెట్టడానికి, రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీల ఎజెండాల్లో దళితుల అంశాన్ని పెట్టడానికి ఈ సదస్సు ఉపయోగపడనుందని చెప్పారు. అంబేద్కర్ కంటే ముందుగానే హైదరాబాద్‌లో భాగ్యరెడ్డివర్మ దళితుల సమస్యలపై పోరాడారని గుర్తుచేశారు.

దేశవ్యాప్త ఉద్యమానికి కార్యాచరణ : బి.వెంకట్



జాతీయ దళిత సదస్సు ప్రత్యేక సందర్భంగా జరుగుతుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. దళితుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాబోయే కాలంలో దళితుల సమస్యలే జాతీయ ఎజెండా కావాలని, ఆ దిశగా ఈ సదస్సు దోహద పడుతుందని తెలిపారు.

ఉత్తుత్తి రోజ్‌గార్ మేళా...

- ఏవీ కొత్త నియామకాలు కావు
- పదోన్నతులనూ కలిపేస్తున్నారు
- మోడీ సర్కార్ ప్రచారార్భాటం



ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామంటూ మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చాక..నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతోంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో లక్షలాది పోస్టులు ఖాళీలున్నా..భర్తీ చేయటంలేదు. నిన్న అగ్నివీర్ పేరుతో ఆర్మీలో నియామకాలంటూ..ఇపుడు రోజ్‌గార్ మేళా అంటూ నిరుద్యోగుల్ని మభ్యపెడుతోంది. ఉద్యోగ నియామక సర్టిఫికెట్లు అందజేస్తున్నట్టు ప్రచారార్భాటం చేస్తోంది. వాస్తవానికి ఏవీ కొత్త నియామకాలు కావు. పదోన్నతులని కలిపేస్తూ బీజేపీ ప్రభుత్వం మాయచేస్తోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

న్యూఢిల్లీ : నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న రోజ్‌గార్ మేళాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న సమాచారంలో డొల్లతనం బయటపడింది. ఈ మేళాలలో ఇస్తున్న ఉద్యోగాలన్నీ నూతన నియామకాలు కావు. ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న వారికి కల్పిస్తున్న పదోన్నతులను కూడా కొత్త ఉద్యోగాలుగా చూపిస్తున్నారని టెలిగ్రాఫ్ పత్రిక వెల్లడించింది. 2022 అక్టోబర్ నుంచి నెలకు ఒకసారి చొప్పున జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. షరా మామూలుగానే వీటిని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రసంగిస్తున్నారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేస్తున్నారు. ఈ నెలవారీ కార్యక్రమాలను 45 నగరాలలో ఒకే సమయంలో నిర్వహిస్తున్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో మోడీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో వాటిని తిప్పికొట్టేందుకు ఈ కార్యక్రమాలకు మీడియాలో విస్తృత స్థాయిలో ప్రాచుర్యం కల్పిస్తున్నారు. సమాచార హక్కు చట్టం కింద టెలిగ్రాఫ్ పత్రిక అడిగిన వివరాలకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానాన్ని విశ్లేషిస్తే పదోన్నతులను సైతం కొత్త ఉద్యోగాలలో చేర్చి గొప్పలు చెప్పుకుంటున్నారని అర్థమవుతోంది.



అసలు బండారం ఇదే...

ఉదాహరణకు మొహాలీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) ఈ సంవత్సరం ఏప్రిల్‌లో 15 మందికి కొత్తగా ఉద్యోగాలు ఇచ్చింది. అదే సమయంలో 21 మందికి పదోన్నతులు కల్పించింది. కొత్తగా ఉద్యోగాలు పొందిన వారితో పాటు పదోన్నతులు పొందిన ఉద్యోగులకు కూడా రోజ్‌గార్ మేళాలో పత్రాలు అందజేశారు. అదే విధంగా ఏప్రిల్‌లో మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ 38 మందికి నియామక పత్రాలు అందజేసింది. అయితే వీరిలో 18 మంది పదోన్నతులు పొందిన వారే. పదోన్నతులను కూడా కొత్త ఉద్యోగాలలో చూపడం వెనుక హేతుబద్ధతపై కేంద్ర ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి సంజయ్ మూర్తిని వివరణ కోరేందుకు టెలిగ్రాఫ్ ప్రయత్నించగా ఆయన ఇంకా స్పందించలే దు. 'పదోన్నతులు పొందిన వారు ఇప్పటికే సర్వీసులో కొనసాగుతున్నారు. వారి హోదా మారిం ది. అంతే. వారిని కొత్త ఉద్యోగులుగా చూపడంలో అర్థం లేదు. పదోన్నతులు పొందిన వారి సంఖ్యను నూతన ఉద్యోగాలలో కలపడం రికార్డుల పరంగా ప్రభుత్వానికి ఉపయోగపడవచ్చు. కానీ ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమే అవుతుంది' అని ఐఐటీ బోధనా సిబ్బంది ఒకరు తెలిపారు.

ప్రచార ఆర్భాటమే...

వాస్తవానికి రోజ్‌గార్ మేళాలు ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న లక్ష్యాలకు అనుగుణంగా లేవు. ప్రతి నెలలో రోజ్‌గార్ మేళా ప్రారంభానికి ముందు, ఆ తర్వాత ఓ పథకం ప్రకారం ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో నడిచే దూరదర్శన్, ఆకాశవాణితో పాటు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కూడా గరిష్ట స్థాయిలో ఈ మేళాలకు ప్రచారం కల్పిస్తున్నాయి. ఈ మేళాలలో ప్రొటోకాల్ ప్రకారం ప్రధాని మోడీ ప్రసంగాన్ని భారీ తెరలపై ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. రోజ్‌గార్ మేళాలకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ కొత్తగా నియమితులైన అభ్యర్థుల వాయిస్ బైట్లను వినిపిస్తున్నాయి. ఈ వీడియోలలో వారు తమ పేర్లు, ఉద్యోగాల వివరాలు చెబుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని ఆశిస్తున్న నరేంద్ర మోడీకి ఉద్యోగాల కల్పన చాలా కీలకమైనది. గత కొన్ని దశాబ్దాలలో ఎన్నడూ లేనంతగా మోడీ హయాంలో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిందని విమర్శలు వస్తున్నాయి. ఉద్యోగాలు లేకపోవడంతో యువతలో అసంతృప్తి తీవ్ర స్థాయిలో పెల్లుబుకుతోంది. ప్రస్తుతం దేశంలో నిరుద్యోగ రేటు 7.95 శాతంగా ఉన్నదని భారత ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తున్న కేంద్రం (సీఎంఐఈ) విడుదల చేసిన నివేదిక చెబుతోంది.

55,781 మందికి కేరళ ఓనం కానుక

తిరువనంతపురం : కేరళ ప్రజానీకం అత్యంత ప్రతిష్టగా జరుపుకునే ఓనమ్ పండుగ సందర్భంగా వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వం షెడ్యూల్ తరగతుల (ఎస్సీ) కుటుంబాలకు ఆర్థిక చేయూతనందించింది. ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతిని అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా 60 సంవత్సరాలు పైబడిన 55,781 మంది ఎస్సీ లబ్దిదారులకు ఈ కానుకను అందజేశారు. ముఖ్యమంత్రి చాంబర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంపిక చేసిన కొందరు లబ్దిదారులకు ముఖ్యమంత్రి విజయన్ రూ.వెయ్యి చొప్పున చెక్‌లు అందజేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమం, దేవాదాయ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖల మంత్రి కె రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 22వేలకు పైగా ఖాళీలు



(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. వాస్తవంగా 22 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులకు ఖాళీలుంటే, అందులో నాల్గవ వంతు కూడా భర్తీ చేసేందుకు డీఎస్సీ వేయకపోవటం శోచనీయమ ని తెలిపారు. పాఠశాల విద్యలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఐదు లక్షల మందికి చదువు చెప్పే గురుకులాలను చూపించి, మిగిలిన ప్రభుత్వ పాఠశాలల్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ, మండల పరిషత్, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు ఒక్కరు, ఇద్దరు ఉపాధ్యాయులతో మనుగడ కోల్పోతున్నాయని తెలిపారు. రెండేండ్ల నుంచి ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో తంతు నిర్వహిస్తూ, విద్యార్థులున్న పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయలేకపోతున్నారని తెలిపారు. దీంతో చేరిన విద్యార్థులు కూడా తిరిగి ప్రయివేటు పాఠశాలలకు వెళ్ళిపోతున్నారని పేర్కొన్నారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలను ఆగస్టు 23న సందర్శించాననీ, అక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఐదు తరగతులకు ఇద్దరే ఉపాధ్యాయులున్నారనీ, 70పైగా ఉన్న విద్యార్థుల్లో 10 మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలకు వెళ్ళారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో 60 లోపు విద్యార్థులుంటే ఇద్దరే ఉపాధ్యాయులను కొనసాగిస్తే రాబోవు మూడు, నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వ, మండల పరిషత్, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో నమోదు తగ్గి, మూతపడే అవకాశముంటుందని తెలిపారు. నల్లగొండ జిల్లా, చిట్యాల మండలంలోని వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలలో 150 పైగా విద్యార్థులున్నారని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడితో పాటు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండాల్సిన అవసముండగా, ముగ్గురు మాత్రమే ఉన్నారని తెలిపారు. నాలుగేండ్ల నుంచి గ్రామస్తులే చందాలు వేసుకొని ముగ్గురు టీచర్లను నియమించుకుంటున్నారని తెలిపారు. పిల్లలున్న పాఠశాలలకు ఉపాధ్యాయులనిచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఏడుగురు సబ్జెక్ట్ టీచర్లుండాలని తెలిపారు. హిందీ, బయాలజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్ట్ టీచర్ల కొరత చాలా ఎక్కువగా ఉన్నదని గుర్తుచేశారు. విద్యార్థులు తక్కువగా ఉన్న హైస్కూల్లో ఒక సబ్జెక్ట్ టీచర్ లేకున్నా ఏమీ కాదని అధికారులు చెప్పటం సరికాదన్నారు. ఆ సబ్జెక్ట్ ఎవరు బోధన చేస్తారని ప్రశ్నించారు. హన్మకొండ జిల్లాలోని గంగదేవిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామస్తులు అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నారని తెలిపారు. ఒక్కొక్క తరగతిలో రెండు సెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు. కానీ ఆరేండ్లయినా ఆ పాఠశాలకు సబ్జెక్ట్ టీచర్లను ఇవ్వలేదని గుర్తు చేశారు. మేడ్చెల్ జిల్లాలో నూటికి ఎనభై రెండు మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల్లో చదువుచున్నారని తెలిపారు. వరంగల్ నగరంలో కూడా నూటికి ఎనభై మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 22 వేల ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నిర్వహించి, ప్రభుత్వ, జిల్లా , మండల పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలల్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు..

చంద్రముఖి 2
ఘన విజయం ఖాయం

రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'చంద్రముఖి 2'. బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో అలరించున్నారు. పి.వాసు దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా ఈ సినిమాను సెప్టెంబర్ 15న విడుదల చేస్తున్నారు.
ఈ సందర్భంగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, 'పెద్ద పెద్ద స్టార్ హీరోలతో సినిమాలు చేసే సుభాస్కరన్ నాతో సినిమా చేస్తారా? అని అనుకున్నాను. కానీ ఇలాంటి ఓ గొప్ప



- ఆస్కార్ అవార్డుతో భారతీయ సినిమా పరిశ్రమను ఖ్యాతిని పెంచిన మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణికి, నాలుగు దశాబ్దాల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న దర్శకుడు పి.వాసుకి లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ సన్మానం చేశారు.
- అలాగే లారెన్స్‌కి సంబంధించిన వికలాంగుల ఛారిటీకి నిర్మాత సుభాస్కరన్ కోటి రూపాయల విరాళాన్ని అందజేశారు.

సినిమాను లార్జర్ దేన్ లైఫ్ మూవీలా నిర్మించారు. ఆయన బ్యానర్‌లో సినిమా చేయటం ఎంతో గర్వంగా ఉంది. ఈ సినిమా సాధించే విజయం మా దర్శకుడు వాసుకే దక్కుతుంది. కంగనా రనౌత్ ఈ సినిమాలో నటిస్తారని తెలియగానే ఆశ్చర్య పోయాను. అద్భుతంగా ఆమె తన పాత్రలో ఒదిగి పోయారు. కీరవాణి, సినిమాటో గ్రాఫర్ రాజశేఖర్, ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి, ఎడిటర్ ఆంటోని సహా అద్భుతమైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో 'చంద్రముఖి 2' వంటి గొప్ప సినిమా చేశాం' అని తెలిపారు.
'నేను నటిగా కెరీర్ స్టార్ట్ చేసిన ఇన్నేళ్లలో 'చంద్రముఖి 2' వంటి సినిమా చేయలేదు. తొలిసారి ఇలాంటి పాత్ర కోసం దర్శకుడు వాసు నన్ను సంప్రదించడం ఆనందంగా ఉంది. ఆయన నా పాత్రతో పాటు ప్రతీ పాత్రకు ఇంపార్టెన్స్ ఇస్తూ ఈ చిత్రాన్ని ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. లారెన్స్ చాలా మందికి పెద్ద ఇన్స్పిరేషన్. నిర్మాత సుభాస్కరన్ చాలా ప్యాషన్‌తో గొప్ప సినిమాలను నిర్మిస్తున్నారు' అని నాయిక కంగనా రనౌత్ అన్నారు.
డైరెక్టర్ పి.వాసు మాట్లాడుతూ, 'డైరెక్టర్‌గా ఇప్పటి దర్శకులతో పోటీ పడాలనే ఆలోచిస్తుంటాను. ఆ కోణంలో ఆలోచించే ఈ చిత్రాన్ని రూపొందించాను. లైకా ప్రొడక్షన్స్ అంటేనే అద్భుతం. బ్రహ్మాండమైన సినిమాలను నిర్మించారు. నిర్మిస్తున్నారు. సుభాస్కరన్ తమిళ చిత్ర సీమకు దొరికిన గొప్ప నిధి. ఆయన నిర్మించిన ఈ చిత్రం సైతం గొప్ప ఘన విజయం సాధించడం ఖాయం' అని తెలిపారు. 'నేను ఈ మధ్య కాలం సినిమా రంగానికి దూరంగా ఉన్నాను. ఇప్పుడు మళ్లీ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాను. మామన్నన్ సినిమా తర్వాత ఈ సినిమాతో అలరించబోతున్నాను' అని హాస్య నటుడు వడివేలు చెప్పారు.

నవచిత్రం

ఓటు విలువ చెప్పే చిత్రం

హృతిక్ శౌర్య హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'ఓటు'. 'చాలా విలువైనది' అనేది ట్యాగ్ లైన్. ఫ్లిక్ నైన్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు రవి. తాజాగా సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ఈ చిత్రటీజర్‌ని విడుదల చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ సినిమా ద్వారా సమాజానికి ఇచ్చే సందేశం ఏమిటో టైటిల్‌లోనే తెలుస్తుంది. ఓటుకు డబ్బులు అడుక్కునే స్థాయికి దిగజారిపోయే పరిస్థితి ఉన్న సమాజానికి వెన్నుతట్టి లేపాల్సిన అవసరం ఉంది. అందుకు ఇలాంటి సినిమాలు రావాలి. ఇలాంటి సినిమాని నిర్మించిన చిత్ర బృందానికి అభినందనలు. పాటలు చక్కగా ఉన్నాయి. 'సిరిమల్లె పువ్వు' పాటతో శ్రీదేవికి ఎంతపేరు వచ్చిందో ఈ సినిమాలో అలాంటి పాటలో నటించిన తన్వికి కూడా అలాంటి పేరు రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా మీ అందరికీ నచ్చాలని, సినిమాని సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.
'టీజర్‌ని లాంచ్ చేసిన ఆర్పీ పట్నాయక్‌కి కృతజ్ఞతలు. దర్శకుడు రవి నాపై ఎంతో నమ్మకం పెట్టారు. ఇది ప్రస్తుత సమాజానికి చాలా ముఖ్యమైన కథ. గోపరాజు రమణ ఈ సినిమాలో కీలక పాత్ర చేయడం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది' అని హీరో హృతిక్ శౌర్య చెప్పారు. నాయిక తన్వి మాట్లాడుతూ,' ఇంత మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. సినిమా చక్కగా వచ్చింది. ప్రేక్షకులంతా ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.
నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ,'ఓటు ప్రాముఖ్యత జోడిస్తూ కుటుంబకథా చిత్రంగా ఈ సినిమాని మలిచిన దర్శక, నిర్మాతలకు అభినందనలు. ఇందులో నేను కీలక పాత్రలో నటించాను. హృతిక్ శౌర్య, హీరోయిన్ తన్వి కొత్తవారైనప్పటికీ చాలా అనుభవం ఉన్న నటుల్లా బాగా నటించారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి' అని చెప్పారు.


తన్వి, హృతిక్ శౌర్య

తెలుగు సినిమాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు

'69వ జాతీయ చలన చిత్ర అవార్డ్స్‌లో జాతీయ ఉత్తమ నటుడు అవార్డ్ పొందిన అల్లు అర్జున్‌కి అభినందనలు. ఫస్ట్ టైమ్ ఒక తెలుగు హీరోకి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావడం అల్లు అర్జున్‌కి, తెలుగు చిత్ర పరిశ్రమకు గ్రేట్ మూమెంట్' అని నిర్మాత దిల్‌రాజు అన్నారు.


దిల్‌రాజు

ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, 'ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు పొందిన 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ అందరికీ పేరుపేరునా అభినందనలు. రాజమౌళి ప్రతి సినిమాతో తెలుగు సినిమాని మరోస్థాయికి తీసుకెళుతున్నారు. అందుకు ఆయనకి ప్రత్యేక అభినందనలు. దేవీశ్రీ ప్రసాద్‌కి స్పెషల్ కంగ్రాజులేషన్స్. దేవిశ్రీతో మాది గ్రేట్ జర్నీ. ఎన్నో విజయవంతమైన చిత్రాలు చేశాం. 'పుష్ప' సినిమాకి దేవిశ్రీకి నేషనల్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉంది. 'ఉప్పెన' చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు బుచ్చిబాబు, టీం అందరికీ అభినందనలు. మొదటి సినిమాతోనే బుచ్చిబాబుకు, అలాగే ఫస్ట్ టైం మైత్రీ మూవీ మేకర్స్‌కి నేషనల్ అవార్డ్ రావడం సంతోషం. 'కొండపొలం' సినిమాలోని పాటకు అవార్డ్ పొందిన చంద్రబోస్‌కి అభినందనలు. ఇటీవల ఆయన ఆస్కార్ అవార్డ్ తీసుకొచ్చారు. ఇప్పుడు నేషనల్ అవార్డ్ తీసుకోబోతున్నారు. తెలుగు సినిమాకి ఇన్ని అవార్డులు రావడం, ఇవాళ ఇండియన్ సినిమాలో తెలుగు సినిమాకి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేసిన అవార్డు విజేతలందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

ఎంతో ఘనత సాధించాం


క్రిష్, సాయి మాధవ్ బుర్రా

తెలుగు టీవీ రైటర్స్ అసోసియేషన్ సభ్యులకు ఐడెంటిటీ కార్డుల పంపిణీ ఫిల్మ్‌ఛాంబర్‌లో ఇటీవల ఘనంగా జరిగింది. దర్శకుడు క్రిష్ ముఖ్య అతిథిగా హాజరై కార్డులను పంపిణీ చేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ 'నాకు రచయితలు అంటే ఎంతో గౌరవం. టీవీ రచయితలకు ఓపిక ఎక్కువ ఉంటుంది. నవల, సినిమా కథలు రాయ డానికి చాలా సౌలభ్యం ఉంటుంది. కానీ టెలివిజన్‌కి రాయా లంటే చాలా సవాళ్లు ఉంటాయి' అని అన్నారు.
రైటర్స్ కోసం రైటర్స్ అనే నినాదంతో ఈ అసోసియేషన్ మొదలుపెట్టా. అంతా ఐక్యమత్యంగా ముందుకు వెళ్లాలని కోరుతున్నా' అని ఫౌండర్ ప్రెసిడెంట్ ఉషారాణి అన్నారు.
రచయిత సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ, 'జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపిక కావడం, నేను మాటలు రాసిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రానికి ఆరు అవార్డులు రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ రైటర్స్ అసోసియేషన్ అతి తక్కువ సమయంలోనే ఎంతో ఘనత సాధించాం' అని తెలిపారు

హలో బేబీ మొదలైంది


అరోరా శ్రీ

ఎస్‌కెఎమ్‌ఎల్ మోషన్ పిక్చర్స్ పతాకంపై కాండ్రేగుల ఆదినారాయణ ప్రొడక్షన్ నెం.7గా నిర్మిస్తున్న చిత్రం 'హలో బేబీ'. ఈ చిత్ర ప్రారంభోత్సవం దర్శకుడు యాదకుమార్ క్లాప్‌తో శనివారం ఘనంగా ప్రారంభమైంది. రాంగోపాల్ రత్నం దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో ఆరోరాశ్రీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు ఆరు చిత్రాలు నిర్మించాను. డిస్ట్రిబ్యూటర్‌గా అనేక చిత్రాలను రిలీజ్ చేశాను. నా బ్యానర్‌లో ఏడవ సినిమా ఇది. ఈ చిత్ర కథ ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో రాలేదు. ఇలాంటి ఒక కథ చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. కెమెరామెన్‌గా రమణ, మ్యూజిక్ డైరెక్టర్‌గా నితిన్, ఎడిటర్‌గా సాయిరాం తాటిపల్లి తదితర టాలెంటెడ్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు' అని అన్నారు. 'ఇదొక హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రం. నాయిక ఆరోరాశ్రీకి మంచి పేరు వస్తుంది' అని దర్శకుడు తెలిపారు. 'ఇంత మంచి సినిమాలో భాగమయ్యే ఛాన్స్ రావడం ఆనందం' అని హీరోయిన్ ఆరోరాశ్రీ చెప్పారు.

4 భాషల్లో సికాడా

తెలుగులో ప్రస్తుతం పాన్ ఇండియన్ ప్రాజెక్టులు రూపొందుతున్నాయి. ఈ క్రమంలోనే అందరినీ ఓ కొత్త కాన్సెప్ట్‌తో పలకరించేందుకు 'సికాడా' అనే చిత్రం రాబోతోంది. ఒకే టైటిల్, ఒకే కథ, 4 విభిన్న భాషలు, 24 విభిన్న ట్యూన్స్‌తో ఈ మూవీ విడుదలకు ముందే సంచలనాలు సృష్టించేలా కనిపిస్తోందనే ధీమాని చిత్ర బృందం వ్యక్తం చేస్తోంది.
తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను దర్శకుడు చందూ మొండేటి, యువ కథానాయకుడు సోహెల్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్, నటీనటుల లుక్స్, గెటప్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. 'సికాడా' యూనిట్‌లో అంతా కూడా కొత్త వారే. శ్రీజిత్ ఎడవనా దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు.
తీర్నా ఫిల్మ్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వందనా మీనన్, గోపకుమార్ పి నిర్మిస్తున్న ఈ చిత్రంలో రజిత్ సిఆర్, గాయత్రి మయూర, జైస్ జోస్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా షూటింగ్ బెంగుళూరు, అట్టపాడి, వాగమోన్, కొచ్చి తదితర ప్రాంతాల్లో జరిగింది. తెలుగు భాషలోనే కాకుండా కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో కూడా ఈ చిత్రాన్ని రూపొందించారు. శ్రీజిత్ ఎడవనా మ్యూజిక్ డైరెక్టర్‌గా 'కాదల్ ఎన్ కవియే', 'నెంజోడు చేరు' వంటి తమిళ, మలయాళ సినిమాలకు పని చేశారు. ఇప్పుడు సికాడాతో దర్శకుడిగా పరిచయం కానుండటం విశేషం. ఈ చిత్ర పాటలకు రవితేజ అమరనారాయణ అద్భుతమైన సాహిత్యం అందించారు.




ష్...గప్‌చుప్!
అంతా రహస్యమే





- ఆ 'ఇద్దరు' చెప్పిందే వేదం
- ఆ మూడు నేర చట్టాల గురించి సంప్రదింపుల ఊసే లేదు
- పారదర్శకతకు చోటే లేదు
- అంత తొందర ఎందుకంటున్న ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ : బ్రిటీష్ కాలం నాటి ఐపీసీ, సీఆర్‌పీసీ సెక్షన్లతో పాటు ఎవిడెన్స్ చట్టం స్థానంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మూడు బిల్లులను సమీక్షించేందుకు హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ గురువారం నుంచి సమావేశమైంది. అయితే ఈ కమిటీ 2020లో ఏర్పడినప్పటి నుంచీ అంతా రహస్యమే. ఏ విషయంపై చర్చించినా బయటికి పొక్కదు. సిఫారసులు చేయడంలోనూ, బిల్లుల రూపకల్పనలోనూ సభ్యులు కాని ఇద్దరు వ్యక్తులు... సొలిసిటర్ జనరల్ (ఎస్‌జీ) తుషార్ మెహతా, అడిషనల్ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) సూర్యప్రకాష్ వి రాజు తెర వెనుక కీలక పాత్ర పోషిస్తుంటారని విశ్వసనీయ వర్గాలు వైర్‌కు తెలిపాయి. వీరిలో రాజు గుజరాత్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి, 2020 జూలైలో సుప్రీంకోర్టు ఏఎస్‌జీగా నియమితులయ్యారు. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో అమిత్ షా పక్షాన వాదించారు. సభ్యులు కాని వ్యక్తులను బిల్లుల రూపకల్పనకు ఎందుకు అనుమతిస్తున్నారన్న ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పరు. దీనికి జవాబు చెప్పాల్సింది హోం మంత్రిత్వ శాఖ మాత్రమేనని కమిటీ సభ్యుడొకరు వ్యాఖ్యానించారు. ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయమేమంటే... బిల్లుల్ని ప్రవేశపెట్టిన సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ వీటిని ఖరారు చేయడానికి ముందు విస్తృత సంప్రదింపులు జరిపామని చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, లా యూనివర్సిటీలు, న్యాయ సంస్థలు, ముఖ్యమంత్రులు, సీనియర్ అధికారులు, గవర్నర్లు, ఎంపీలు...ఇలా అందరి అభిప్రాయాలు తీసుకున్నామని తెలిపారు. దీనిపై మరింత వివరణ ఇస్తూ 18 రాష్ట్రాలు, ఆరు కేంద్ర పాలిత ప్రాంతాలు, సుప్రీంకోర్టు, 16 హైకోర్టులు, ఐదు న్యాయ సంస్థలు, 22 లా యూనివర్సిటీలు, 142 మంది ఎంపీలు, 270 మంది ఎమ్మెల్యేలతో పాటు ప్రజల నుండి కూడా అభిప్రాయాలు తెలుసుకున్నామని వివరించారు. అయితే ఆయా వ్యక్తులు, సంస్థల అభిప్రాయాలను మాత్రం ప్రజలకు బహిర్గతం చేయలేదు. పబ్లిక్ డొమైన్‌లో ఉంచలేదు.అంతేకాదు...క్రిమినల్ చట్టాలలో సంస్కరణలపై హోం మంత్రిత్వ శాఖ కమిటీ ఇచ్చిన తుది నివేదికలోని అంశాలను ఈ బిల్లుల్లో చేర్చారు. అయితే ఆ నివేదికను కూడా బయటపెట్టలేదు. ఈ కమిటీ కూడా రహస్యంగానే తమ విధులు నిర్వర్తిస్తోంది. దీంతో దాని పనితీరులోనూ, అది చేపట్టే ప్రక్రియలోనూ పారదర్శకత లోపిస్తోంది. ఈ గోప్యత కారణంగా నివేదికలో ఏముందో ప్రజలకు తెలియడం లేదు. అందులోని అంశాలపై కూలంకషంగా చర్చించి, స్టాండింగ్ కమిటీకి అభిప్రాయాలు తెలియజేసే అవకాశం వారికి లేకుండా పోతోంది. ఏతావాతా తేలిందేమంటే ఈ ప్రక్రియ మొత్తం అత్యంత రహస్యంగా జరిగిపోతోంది.



ఎందుకీ హడావిడి? : ప్రతిపక్షం

మూడు బిల్లులను హడావిడిగా, ఎటువంటి సంప్రదింపులు జరపకుండా, పారదర్శకత లేకుండా పార్లమెంటులో ప్రవేశపెట్టడంపై ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. పైగా విస్తృత సంప్రదింపుల కోసం స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని సెప్టెంబర్‌కు వాయిదా వేయాలని కోరినా పట్టించుకోలేదని విమర్శించాయి. పైగా స్టాండింగ్ కమిటీ సమావేశం గురించి తమకు కేవలం కొద్ది రోజుల ముందు మాత్రమే సమాచారం ఇచ్చారని కొందరు సభ్యులు ఆరోపించారు. ఈ బిల్లులపై తమ అభ్యంతరాలు తెలియజేస్తామని, సంప్రదింపులకు మరింత సమయం కోరతామని సమావేశానికి ముందు ఓ సభ్యుడు తెలిపారు. బిల్లుల్ని పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ముందు ఎవరితోనూ చర్చించలేదని ఆయన విమర్శించారు. ఈ చట్టాలు వంద సంవత్సరాల క్రితం నాటివని, సంప్రదింపులు జరపకుండా వాటిలో భారీ మార్పులు చేయడం సబబు కాదని చెప్పారు. బిల్లులపై విస్తృత సంప్రదింపులు అవసరమని ప్రతిపక్ష పార్టీలన్నీ చెబుతుండగా నూతన చట్టాలకు హిందీ పేర్లను తగిలించడంపై డీఎంకే తీవ్ర అభ్యంతరం తెలిపింది.

బిల్లుల్లో ఏముంది?

కేంద్ర హోం శాఖ ప్రవేశపెట్టిన మూడు బిల్లుల్లోని నిబంధనలు రాష్ట్రాలకు విశేషాధికారాలు కట్టబెడుతున్నాయి. క్రిమినల్ నేరాలకు సంబంధించి రాష్ట్రాలు తమ తమ చట్టసభలలో ప్రత్యేక చట్టాలు ప్రవేశపెట్టవచ్చు. భావ ప్రకటనా స్వేచ్ఛకు కళ్లెం వేసే నిబంధనలను ఈ బిల్లుల్లో చేర్చారు. పోలీసుల అధికారాలను పెంచారు. పోలీస్ కస్టడీ సమయాన్ని 15 రోజుల నుండి 40 రోజులకు లేదా 60 రోజుల వరకూ పెంచుకునే వీలు కల్పించారు.

ఏమిటీ కమిటీ ?

ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత, సీఆర్‌పీసీ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, ఎవిడెన్స్ చట్టం స్థానంలో భారతీయ సాక్ష్య బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ నెల 11న పార్లమెంట్ సమావేశాల చివరి రోజున హడావిడిగా ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. వీటిపై సంప్రదింపులు జరిపి, నివేదిక అందజేసేందుకు స్టాండింగ్ కమిటీకి పంపాలని ఆయన స్పీకర్‌ను కోరారు. వారం రోజుల తర్వాత ఆగస్టు 18న స్పీకర్‌ను సంప్రదించిన అనంతరం రాజ్యసభ ఛైర్మెన్ బిల్లులను స్టాండింగ్ కమిటీకి పంపారు. నివేదిక అందజేసేందుకు బీజేపీ ఎంపీ బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీకి మూడు నెలల సమయం ఇచ్చారు. ఈ కమిటీలో ఉభయ సభలకూ చెందిన 27 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు.

ప్రణయ్ పోరాడినా..!
సెమీస్‌లో ఓడిన షట్లర్ ప్రపంచ చాంపియన్‌షిప్స్



కోపెన్‌హాగన్ : ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో హెచ్.ఎస్ ప్రణయ్ కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో 21-18, 13-21, 14-21తో థాయ్‌లాండ్ షట్లర్ కునాల్‌విట్ చేతిలో ప్రణయ్ పోరాడి ఓడాడు. మూడు గేముల పాటు సాగిన సెమీస్ పోరులో ప్రణయ్ 75 నిమిషాలు చెమటోడ్చినా.. ఫైనల్స్‌కు చేరలేకపోయాడు. తొలి గేమ్‌ను 21-18తో నెగ్గిన ప్రణయ్.. రెండో గేమ్‌ను సులువుగా చేజార్చుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో సైతం ప్రణయ్ ఆకట్టుకోలేదు. 7-11తో వెనుకంజ వేసి.. విరామం అనంతరం పుంజుకోలేదు. సెమీస్‌లో ఓడిన ప్రణయ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో తొలి మెడల్ సొంతం చేసుకున్నాడు.

చాంపియన్ భారత్
ఐబిఎస్‌ఏ వరల్డ్ గేమ్స్



బర్మింగ్‌హామ్ : ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐబిఎస్‌ఏ) వరల్డ్ గేమ్స్‌లో భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. శనివారం జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి చాంపియన్‌గా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 20 ఓవర్లలో 114/8 పరుగులే చేసింది. వర్షం అంతరాయంతో భారత్ లక్ష్యాన్ని 9 ఓవర్లలో 42 పరుగులుగా నిర్ణయించారు. 3.3 ఓవర్లలోనే 43/1 పరుగులు చేసిన భారత అమ్మాయిలు విజేతలుగా నిలిచారు.

పారా అథ్లెట్ల విజయాలు ఆదర్శం
శాట్స్ ఛైర్మెన్ ఆంజనేయ గౌడ్



హైదరాబాద్ : పారా ఒలింపియన్లు అద్భుత విజయాలు సాధిస్తున్నారు. పారా అథ్లెట్ల ప్రదర్శన ప్రతి క్రీడాకారుడికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) ఛైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం (ఆగస్టు 29) సందర్భంగా రవీంద్ర భారతిలో అంధ క్రికెటర్ల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'అంధత్వాన్ని లెక్క చేయకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించటం సాధారణ విషయం కాదు. పారా అథ్లెట్లకు సేవలు అందించడానికి క్రీడా శాఖలో ప్రత్యేక విభాగ కార్యాలయం ఉండాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తాను' అని ఆంజనేయ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, పారా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఇక, శనివారం ఉదయం జరిగిన ఓ కార్యక్రమంలో జాతీయ దినోత్సవం నాడు చేపట్టిన చలో మైదాన్ కార్యక్రమం పోస్టర్‌ను మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శాట్స్ ఛైర్మెన్ ఆంజనేయ గౌడ్ ఆవిష్కరించారు.

పాక్‌కు బీసీసీఐ బాస్!
పీసీబీ విందుకు హాజరు కానున్న బిన్ని



ముంబయి : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్షుడు, మాజీ క్రికెటర్ రోజర్ బిన్ని పాకిస్థాన్‌లో రెండు రోజుల పర్యటనకు వెళ్లనున్నాడు. ఆగస్టు 30 నుంచి ఆసియా కప్ ఆరంభం కానుండగా.. ఆతిథ్య బోర్డుగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) సభ్య దేశాలకు లాహోర్‌లో విందు ఇస్తోంది. ఆసియా కప్‌లో ప్రాతినిథ్యం వహిస్తున్న ఆరు దేశాల క్రికెట్ బోర్డు ఉన్నతాధికారులు ఈ విందుకు రానున్నారు. ఈ మేరకు పీసీబీ మేనేజింగ్ కమిటీ చీఫ్ జకా అష్రాఫ్ ఆగస్టు 15న బీసీసీఐ అధ్యక్షుడికి ఆహ్వానం పంపారు. బోర్డు సీనియర్ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాతో కలిసి రోజర్ బిన్ని పాక్ పర్యటనకు వెళ్లనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 2న పల్లెకల్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ను వీక్షించనున్న రోజర్ బిన్ని, రాజీవ్ శుక్లా ఆ తర్వాతి రోజే పాకిస్థాన్‌కు చేరుకోనున్నారు. ఆసియా కప్ అధికారిక విందు అనంతరం కుదిరితే అక్కడ ఓ మ్యాచ్‌కు హాజరయ్యే అవకాశాలు సైతం కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలు క్షీణ దశకు చేరుకున్న తరుణంలో భారత క్రికెట్ బోర్డు అధ్యక్షుడు పాకిస్థాన్‌లో అడుగుపెట్టడం క్రికెట్ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఛైర్మెన్ హోదాలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తనయుడు, బీసీసీఐ కార్యదర్శి జై షా ఈ విందుకు హాజరవుతారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

ముద్దు తెచ్చిన ముప్పు!
- లూయిస్ రూబియేల్స్‌పై సస్పెన్షన్ వేటు
- ఫిఫా క్రమశిక్షణ కమిటీ కొరడా



పారిస్ : మెడల్ పోడియంపై అథ్లెట్‌కు ఇచ్చిన ముద్దు.. స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడికి ముప్పు తెచ్చింది. రాయల్ స్పానిష్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఆర్‌ఎఫ్‌ఈఎఫ్) అధ్యక్షుడు, యుఈఎఫ్‌ఏ ఉపాధ్యక్షుడు లూయిస్ రూబియేల్స్‌పై ఫిఫా క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఇటీవల జరిగిన మహిళల ఫిఫా ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లాండ్‌పై గెలుపొందిన స్పెయిన్.. తొలిసారి ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది. బహుమతుల ప్రదానం సందర్భంగా స్పెయిన్ క్రీడాకారిణి జెన్నీ హర్మోసోను దగ్గరకు లాక్కోని పెదవులపై ముద్దు పెట్టాడు. ఈ సన్నివేశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారటంతో ఫుట్‌బాల్ అభిమానులు లూయిస్ రూబియేల్స్‌పై విమర్శలు గుప్పించారు. జెన్నీ హర్మోసో సైతం తన అంగీకారం లేకుండానే రూబియేల్స్ ముద్దు పెట్టుకున్నాడని పేర్కొంది. ఈ ముద్దు వ్యవహారం ముదరటంతో రూబియేల్స్ రాజీనామా చేయాలనే డిమాండ్లు పెరిగాయి. పదవి నుంచి తప్పుకునేందుకు నిరాకరించిన రూబియేల్స్.. జెన్నీపై న్యాయపరంగా చర్యలు తీసుకునేందుకు అడుగులు వేశారు. దీంతో అప్రమత్తమైన ఫిఫా యంత్రాంగం.. రూబియేల్స్‌పై 90 రోజుల పాటు ప్రొవిషనల్ సస్పెన్షన్ విధించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఫుట్‌బాల్ కార్యక్రమాల్లో పాల్గొనకుండా రూబియేల్స్‌పై మూడు నెలల పాటు క్రమశిక్షణ కమిటీ నిషేధం విధించింది. ఇదే సమయంలో మహిళా అథ్లెట్ జెన్నీ, ఆమె కుటుంబ సభ్యులను కలిసేందుకు స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య, రూబియేల్స్ సన్నిహితులు ఎటువంటి ప్రయత్నం చేయకూడదని హెచ్చరించింది. స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య ప్రెసిడెంట్ పదవితో పాటు యూరోపియన్ ఫుట్‌బాల్ సమాఖ్య వైస్ ప్రెసిడెంట్ పదవికి సైతం రూబియేల్స్ దూరం కావాల్సి వచ్చింది.

లాల్-నీల్ మైత్రికి ఆనాడే బీజం

- అంబేద్కర్, దళిత కమ్యూనిస్టు ఆర్‌బీ మోరే మంచి మిత్రులు
- మార్క్సిజాన్ని వ్యతిరేకించని బాబాసాహెబ్
- వివక్ష, అంటరానితనం, సమానత్వం కోసం పోరాటం : నవతెలంగాణతో సుబోధ్ మేరే



ములాఖాత్

లాల్-నీల్ మైత్రికి ఆనాడే బీజం పడిందని ఆర్‌బీ మోరే మనవడు సుబోధ్ మోరే అన్నారు. స్వాతంత్ర్య రాకముందు నుంచే అంబేద్కరిస్టులు, కమ్యూనిస్టుల మధ్య స్నేహం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దళిత కమ్యూనిస్టు ఆర్‌బీ మోరే మంచి మిత్రులుగా ఉన్నారని గుర్తు చేశారు. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఆధ్వర్యంలో రెండురోజులపాటు జరగనున్న జాతీయ దళిత్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన సుబోధ్ మోరే నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌తో ముచ్చటించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

మా తాత మోరే, అంబేద్కర్ మంచి స్నేహితులు. మోరే ప్రేరణతోనే రాజకీయాల్లోకి వచ్చానని అంబేద్కర్ చెప్పారు. అయితే అంబేద్కర్ 1891, ఏప్రిల్ 14న జన్మించారు. కానీ ఆయన జన్మదిన వేడుకలను ఎప్పుడూ చేసుకోలేదు. ఆయన స్నేహితులు శంకర్, చంగ్‌దేల్, ఆర్‌బి మోరే కలిసి 1932, ఏప్రిల్ 14న మొదటిసారి అంబేద్కర్ జన్మదినాన్ని నిర్వహించారు. ప్రజలు ఆయన్ను డాక్టర్ సాహెబ్ అనేవారు. కానీ ఆయన స్నేహితులు బాబాసాహెబ్‌గా విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్‌గా మారారు. కుల వివక్ష, సామాజిక అణచివేత, అంటరానితనానికి వ్యతిరేకంగా 1927లో అంబేద్కర్ సత్యాగ్రహ ఉద్యమాన్ని చేపట్టారు. అదే ఏడాది డిసెంబర్ 25న మనుస్మృతిని దహనం చేశారు. ఆ తర్వాత అంబేద్కర్ గొప్ప నాయకుడయ్యారు. అయితే అంబేద్కర్ భావాలతో ఏకీభావం ఉన్నా కార్మికుల హక్కులు, సమానత్వం కోసం 1930లో ఆర్‌బీ మోరే కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ముంబయిలో టెక్స్‌టైల్ పరిశ్రమలో దళితులకు వేరుగా మంచినీళ్ల తాగేందుకు ట్యాబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి వ్యతిరేకంగా మోరే పోరాటం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటూ రెండుసార్లు మోరేను అంబేద్కర్ కోరారు. కమ్యూనిస్టు పార్టీలో ఉన్నందున ఆయన విజ్ఞప్తిని మోరే అంగీకరించలేదు. న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ ఉన్నపుడు పారిస్‌లో నిర్వహించిన ఐఎల్‌వో సమావేశానికి మోరేను ఎంపిక చేసి పంపించారు. ఆ తర్వాత దళితుల్లో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా చట్టాలను రూపొందించారు. వారి మధ్య కమ్యూనిస్టు పార్టీ గురించి చర్చ వచ్చింది. మార్క్సిజాన్ని అంబేద్కర్ వ్యతిరేకించలేదు. కుల సమస్యను ప్రధానంగా పరిగణించలేదంటూ భారత కమ్యూనిస్టుపైనే కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అయినప్పటికీ బుద్ధుడు, ఫూలేతోపాటు మార్క్స్ మన వెంట ఉండాలని అంబేద్కర్ చెప్పారు. చివరి దశలో బ్రహ్మణిజం, పెట్టుబడిదారీ విధానం రెండు కార్మిక వర్గానికి శత్రువులేనని అన్నారు. అయితే పెట్టుబడిదారీ విధానం సమస్యలను పరిష్కరించకపోతే కమ్యూనిజమే మార్గమని అంబేద్కర్ బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. 1956లో ప్రబుద్ధ భారత్ పేరుతో సామూహికంగా బుద్ధిజాన్ని స్వీకరించే కార్యక్రమాన్ని అంబేద్కర్ చేపట్టారు. అదే ఏడాది డిసెంబర్ 6న మరణించారు. అంబేద్కర్ అంత్యక్రియల్లో మోరే కీలకపాత్ర పోషించారు. 1965 ఏప్రిల్ 14న జీవన్‌మార్గ్ పత్రికను మోరే స్థాపించారు. అది ఇప్పుడు మహారాష్ట్రలో వారపత్రికగా నడుస్తున్నది. 1972, మే 11న ఆయన చనిపోయారు. అయితే భయ్యాసాహెబ్ (అంబేద్కర్ కుమారుడు) మోరే సంస్మరణ సభకు అధ్యక్షత వహించారు. అలా అంబేద్కర్, మోరే లాల్ నీల్ మైత్రికి ఆనాడే బీజం వేశారు. అయితే ఆ మైత్రి ఇప్పుడు మరింత బలపడాల్సిన ఆవశ్యకత ఉన్నది. అంబేద్కరిస్టులు, కమ్యూనిస్టులు కలిసి పనిచేస్తేనే దళితుల సమస్యలు పరిష్కారమవుతాయి.

రాబోయే ఎన్నికల్లో 'ఇండియా' వర్సెస్ కార్పొరేట్

భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉంటుందా? లేదా?

- తేల్చనున్న 2024 ఎలక్షన్లు
- రిస్క్ తీసుకుంటాం.... దేశాన్ని కాపాడుకుంటాం
- రక్తం పీల్చడం అలవాటుగా మారిన డబుల్ ఇంజిన్ సర్కార్ : ఏఐఎఫ్ యుసీటీఓ రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రొఫెసర్ అరుణ్ కుమార్



మాట్లాడుతున్న అందె సత్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'రాబోయే సార్వత్రిక ఎన్నికలు భారతదేశం ఉంటుందా? ఈ దేశంలో ప్రజాస్వామ్యం మిగులుతుందా? అనే విషయాలను తేల్చనున్నది. రిస్క్ ఎంతైనా తీసుకుంటాం. ఈ దేశాన్ని కాపాడుకుంటాం. దేశంలో ప్రజాస్వామ్యాన్ని బతికించుకుంటాం. 2024 ఎన్నికలు ఇండియాకు, కార్పొరేట్లకు మధ్య జరిగే యుద్ధమే. ఇండియాలో ఎక్కువ మంది ఉన్నారు. కార్పొరేట్లు కొద్ది మందే. వారికి ఓటమి తప్పదు. ఇండియా గెలుపు తథ్యం. భారతదేశం కోసం, భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేధావుల చర్చ హైదరాబాద్ నుంచి ప్రారంభమైంది. ఈ పోరాటంలోకి అన్ని వర్గాల మేధావులు కదిలి రావాలి...' అని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ, కాలేజ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (ఏఐఎఫ్‌యుసీటీఓ) ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు.

ఏఐఎఫ్‌యుసీటీఓ ఉపాధ్యక్షులు డాక్టర్ రత్న ప్రభాకర్ అధ్యక్షతన శనివారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'మణిపూర్‌లో జాతుల మధ్య హింస-మేధావుల సమీక్ష' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్‌లో 600 మంది చంపబడి, ఆరు వేల ఇండ్లు ధ్వంసమై, 80 వేల మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. వంద రోజుల వరకు నోరు విప్పని పీఎం మోడికి, అవిశ్వాస తీర్మానంతో సమాధానం చెప్పక తప్పలేదని వివరించారు. అప్పటికీ మోడీ భారతదేశ చరిత్రలో మణిపూర్ మహిళలు, బాలికల పట్ల ఎన్నడూ లేని విధంగా దుర్ఘటనలు జరిగితే దాన్ని మిగిలిన రాష్ట్రాల్లో ఘటనలను కలుపుతూ సమస్యను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. మణిపూర్ లో అడవిని అమ్మేందుకే ఆట మొదలెట్టారనీ, ఇప్పటికే 1,100 ఎకరాల కుకీల భూమిని ఆదానికి అప్పగించారని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకున్న బీజేపీ సర్కార్ యూనివర్సిటీల అమ్మకానికి రంగం సిద్ధం చేసిందని తెలిపారు. నూతన జాతీయ విద్యావిధానంతో 2035 తర్వాత ప్రభుత్వ నిధులతో నడిచే యూనివర్సిటీలు మిగలవని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికే గ్రాంట్లకు బదులుగా రుణాలిస్తున్నారని గుర్తు చేశారు. మేధావులు సమాజానికి నిజాలు చెప్పాల్సిన సమయమిదేనని సూచించారు. ఢిల్లీలో వచ్చే నెల 13న జరిగే నిరసన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

తప్పుడు ప్రచారం ...తిప్పికొడదాం : ప్రొఫెసర్ అందె సత్యం

సమస్యను సృష్టిస్తున్న వారికి ఆ సమస్యను సామాన్యులు సమర్థించుకునే యంత్రాంగం నడపడంలో కేంద్రం, మణిపూర్ ప్రభుత్వాలు విజయవంతమైయ్యాయని జన విజ్ఞాన వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ అందె సత్యం తెలిపారు. మణిపూర్ ఘటనల తర్వాత మెహతీలపై సానుభూతి పెరిగేలా 53 శాతమున్న మెహతీల చేతిలో 10 శాతం మాత్రమే భూమి ఉందని ప్రచారం చేశారని గుర్తుచేశారు. అదే మెహతీల చేతిలో ఉన్న భూమి అమ్ముకోవడానికి వీలైనదనీ, కుకీలు అమ్ముకోవడానికి వీలులేని భూమిలో ఉన్నారనే విషయాన్ని దాచిపెట్టారని తెలిపారు. కుకీలు బర్మా నుంచి, నాగాలు నాగాలాండ్ నుంచి మణిపూర్‌కు వచ్చారనే తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు.

ఇలాంటి తప్పుడు ప్రచారాలను అంతే వేగంగా తిప్పికొట్టాలని సూచించారు. ప్రజల గొంతు ఎకె 47 కన్నా బలవంతమైందనీ, ప్రజా చైతన్యానికి ముందు యూరోప్‌లో చర్చి రాజకీయాలను శాసించేదని తెలిపారు. ఇస్లామిక్ దేశాల్లో షియా-సున్నీల మధ్య గొడవలను ఎక్కుపెడుతూ అమెరికా సామ్రాజ్యవాదం ఏలుతున్నదని చెప్పారు.

ఈ సమావేశంలో ప్రొఫెసర్ వెంకటరమణ కీలకోపన్యాసం ఇవ్వగా, కవి, ముంతాజ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ యాకూబ్, ఒయు, యుజీసీ డీన్ ప్రొఫెసర జి.మల్లేశం, వరల్డ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎ.కె.మహంతి, డాక్టర్ శంకర్ నాయక్, ఏఐఎఫ్ యుసీటీఓ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.రవి, ప్రొఫెసర్ అమంచి నాగేశ్వర్ (ఒయు), డాక్టర్ కోయి కోటేశ్వరరావు (సిటీ కాలేజ్), టీఆర్‌ఏసీటీఏ చైర్మెన్ డాక్టర్ జగన్ మోహన్, టీడీఎల్‌ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ కిషోర్ కుమార్, ఫోరం ఫర్ డెమోక్రటిక్ థింకర్స్ కన్వీనర్ డాక్టర్ పట్టా వెంకటేశ్వర్లు, డాక్టర్ నీరజ (టీజీసీజీటీఏ), డాక్టర్ అనిల్ కుమార్ (టీజీసీటీఏ), డాక్టర్ రాజేశ్వరరావు (బీజేఆర్ కాలేజ్), డాక్టర్ వాసుదేవ రెడ్డి (టీజీసీజీటీఏ), డాక్టర్ రమేష్ (సిటీ కాలేజ్), డాక్టర్ ప్రభాకర్ (జీడీసీ, ఖైరతాబాద్) తదితరులు మాట్లాడారు.



మంచిరేవులలో ఫారెస్టు ట్రెక్ పార్క్ ప్రారంభం

- ప్రారంభించిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సబితా, మహేందర్‌రెడ్డి
- కోటి వృక్షాచరణలో భాగంగా మొక్కలు నాటిన మంత్రులు

నవతెలంగాణ-మొయినాబాద్

రంగారెడ్డి జిల్లా చిల్కూర్ ఫారెస్ట్ బ్లాక్ పరిధిలోని మంచిరేవులలో రూ. 7.38 కోట్ల వ్యయంతో 256 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఫారెస్ట్ ట్రెక్ పార్క్‌ను అటవీ పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, భూగర్భ గనుల, సమాచార శాఖ మంత్రి మహేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం కోటి వృక్షార్చనలో భాగంగా మంత్రులు మొక్కలు నాటారు. సఫారీ వాహనంలో పార్కు అంతా కలియ తిరిగారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. 109 అర్బన్ ఫారెస్ట్ పార్కులకు గాను ఇప్పటివరకు 73 పార్కులు అందుబాటులోకి వచ్చాయని, ఈ రోజు 74వ పార్కును ప్రారంభించుకున్నామని తెలిపారు. 256 ఎకరాల విస్తీర్ణంలో 5.6 కి.మీ ఉన్న ఈ పార్కులో సుమారు 50 వేల రకాల మొక్కలు ఉన్నాయన్నారు. ట్రెక్కింగ్ ట్రాక్ 2 కి.మీ, వాకింగ్ ట్రాక్ 4 కి.మీ ఉందని వివరించారు. ఈ ప్రాంత భౌగోళిక స్వరూపం ట్రెక్కింగ్‌కు అనుకూలంగా ఉండటంతో అర్బన్ లంగ్ స్పేస్‌లో భాగంగా ఈ ప్రాంతాన్ని ట్రెక్కింగ్‌తో పాటు మానసిక ఉల్లాసం, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు సరికొత్త థీమ్‌తో ఈ పార్కును అభివృద్ధి చేశామన్నారు. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గండిపేట, కోకాపేట, మంచిరేవుల పరిసర ప్రాంత ప్రజలకు ఈ పార్క్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హైదరాబాద్ మహానగర ఆకాశ హర్మ్యాలను వీక్షించేలా ఏర్పాటు చేసిన వాచ్ టవర్ ఈ పార్క్‌లో అదనపు ఆకర్షణగా నిలువనుందని తెలిపారు. పార్కులో గజీబో, వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్, రాక్ పెయింటింగ్, ఓపెన్ జిమ్, అంఫీ థియేటర్, వాటర్ ఫాల్, తదితర సదుపాయాలు కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, సీఎస్ శాంతికుమారి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి భూపాల్‌రెడ్డి, ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రి యల్, అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ మాజీ వీసీ కన్నుమూత

- జూబ్లీహిల్స్‌లో అంత్యక్రియలు పూర్తి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఖ్యాతిని పతాకస్థాయికి చేర్చిన మాజీ వీసీ ప్రొఫెసర్ టి.నవనీతరావు(95) శుక్రవారం రాత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ తన నివాసంలో కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలు శనివారం జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో చిన్న కుమారుడు పూర్తి చేశారు. అంతకుముందు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.లింబాద్రి, ఓయూ వీసీ ప్రొ. రవిందర్, రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మినారాయణ, స్టాన్లీ విద్యాసంస్థల అధినేత కృష్ణారావు, విద్యా సంస్థల చైర్మెన్‌లు, పలువురు మాజీ వీసీలు, రిజిస్ట్రార్‌లు, విద్యావేత్తలు, అధ్యాపకులు, ఉద్యోగులు ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జూబ్లీహిల్‌లోని ఆయన నివాసంలో మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఓయూకు ప్రొఫెసర్ నవనీతరావు అందించిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని 1988, ఆ తర్వాత విద్యాసంవత్సరాన్ని కాపాడారని గుర్తు చేసుకున్నారు. నవనీతరావు ఓయూ వీసీగా రెండు సార్లు పనిచేశారు. అంతకుముందు ఓయూలో డైరెక్టర్‌గా, పీజీ సెంటర్స్ డైరెక్టర్‌గా పని చేశారు. ఓయూ ల్యాండ్స్ సంరక్షణ కోసం ప్రహరీ ఏర్పాటు చేసి, పరీక్షల నిర్వహణలో అనేక ఉత్తమ సంస్కరణలు తీసుకొచ్చారు. ఓయూలో బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేసి పలువురు ఓయూ విద్యార్థులకు, విద్యార్థి సంఘాల ప్రతినిధులకు అవకాశాలు కల్పించారు. అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకొని అమలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని పలువురు అభిప్రాయపడ్డారు.

పేపర్ ప్లేట్ల తయారీ పరిశ్రమలో అగ్నిప్రమాదం

సుమారు రూ.5లక్షల నష్టం

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లిలో పేపర్ ప్లేట్ల తయారు చేసే కంపెనీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు రూ.ఐదు లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబుల్‌రెడ్డి నగర్ ప్రాంతంలో విశాల్ అనే వ్యక్తి నెల రోజుల క్రితం ప్లాస్టిక్ పేపర్ తయారు చేసే కంపెనీని నెలకొల్పాడు. అయితే శనివారం మధ్యాహ్నం కార్మికులందరూ భోజనం చేయడానికి ఇంటికి వెళ్లగా.. పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పేపర్లు కావడంతో క్షణాల్లో మంటలు కంపెనీ మొత్తం వ్యాపించడంతో అగ్నికీలలు భారీగా ఎగిసిపడ్డాయి. దాంతో దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు.. మూడు గంటల శ్రమించి మంటలను పూర్తిగా అదుపు చేశారు. ఈ ఘటనకు షార్ట్ సర్క్యూటే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, కంపెనీలో ఉన్న కొంతమంది కార్మికులు మంటలు గమనించి బయటకు పరుగులు తీయడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

మతతత్వ బీజేపీని ఓడించండి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డిజి.నర్సింహారావు



నవతెలంగాణ-దుండిగల్

మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డిజి.నర్సింహారావు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్‌లో రెండ్రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల వాగ్దానాలను పక్కదోవ పట్టించడానికి మతం, ప్రాంతాలను వాడుకుంటూ రెండోసారి తన అధికారాన్ని నిలబెట్టుకుందన్నారు. మళ్లీ ఎన్నికల్లో గెలవడానికి అనేక వాగ్దానాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా ఎన్నికల ఎత్తుగడలో భాగంగా అయోధ్యలో నిర్మిస్తున్న రామాలయానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 'నా దేశం నా మట్టి' అనే నినాదం చేస్తోందన్నారు. మణిపూర్‌లో కొద్ది నెలల నుంచి రెండు తెగల మధ్య అల్లర్లు జరుగుతుంటే ప్రధాని కనీసం ఒక్క స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. మణిపూర్ రావణకాష్టం లాగా తగలబడుతుంటే మోడీ విదేశీ పర్యటనలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. మణిపూర్‌లో ఆదివాసులు నివసించే ప్రాంతంలో ఉన్న అపారమైన గనులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పటానికి వంద మంది గిరిజనుల ప్రాణాలను పనంగా పెట్టిందన్నారు.

డిజి నర్సింహారావు మాట్లాడుతూ.. లాభాల్లో నడుస్తున్న అనేక పబ్లిక్ సెక్టార్స్ ఓడ రేవులు, విమానయాన సంస్థలను కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తనకు అనుకూలంగా ఉన్న వారికి కారు చౌకగా కట్టబెట్టినట్టు చెప్పారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మోడీ ప్రభుత్వ హయాంలో మూడింతలు పెరగ్గా.. కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను రోడ్డున పడేసే పరిస్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే సామాన్యులు, మధ్యతరగతి వారు బతకలేని పరిస్థితి దాపురిస్తుందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటేసి బీజేపీని గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



'ఆశా'ల ధర్నా అధికారులకు వినతులు

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



నవతెలంగాణ- విలేకరులు

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాని కోరుతూ కార్యకర్తలు శనివారం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ఖమ్మం జిల్లా వైరా పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నాయబ్ తహసీల్దారుకు అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, ఇల్లందు, జూలూరుపాడు మండల కేంద్రాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా ర్యాలీ తీశారు. మణుగూరులో కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి సంఘీభావం తెలిపారు. నల్లగొండ జిల్లాలో నల్లగొండలో ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం డీటీకి వినతిపత్రం అందజేశారు. ఆశావర్కర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు.

కాళేశ్వరంలో నీళ్లు ఫుల్లు

- రాంపూర్ చిన్నది.. మనస్సు పెద్దది
- బీజేపీ, కాంగ్రెస్ తిట్టడంలో పోటీ
- కేసీఆర్ పుట్ల వడ్లు పండించడంలో పోటీ
- బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతంటూ గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం : పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

రాంపూర్ గ్రామం చిన్నదైన మనసు పెద్దదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా రూరల్ మండలంలోని రాంపూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం, రెడ్డి కుల సంఘ భవన నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. డంప్ యార్డు, శ్మశాన వాటికను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామానికి వచ్చేదాకా నాకు ఏకగ్రీవ తీర్మానం చేస్తారని తెలియదని, తీర్మానం చేసినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలని తెలిపారు. తొలి బోణీ మీదేనని, సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ ఇచ్చాక వచ్చిన మొదటి గ్రామం ఇదేనన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చిన తర్వాత చిన్న గ్రామమైన రాంపూర్‌లోనే యాసంగిలో 18 లారీల ధాన్యం పండించారని చెప్పారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటే సరిపోతదని కాంగ్రెస్, బీజేపీ నాయకులు అంటున్నారని, తెలివితోనే మాట్లాడుతున్నారా లేదా మీరే ఆలోచించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తిట్టడంలో పోటీ పడితే.. సీఎం కేసీఆర్ పుట్ల వడ్లు పండించడంలో పోటీ పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషివల్లే ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి చేసే స్థాయిలో తెలంగాణ ఉందన్నారు. ఆసరా, కల్యాణ లక్ష్మి, రైతుబంధు వంటి పథకాలు అమలు పరిచి అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నది సీఎం కేసీఆరేనని తెలిపారు. రైతు అర్థాంతరంగా చనిపోతే రూ.5 లక్షల ఆర్థిక సాయం చేసి ఆ రైతు కుటుంబానికి పెద్దన్నలా కేసీఆర్ నిలుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సుడా చైర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్, సర్పంచ్ ఏర్పుల బిక్షపతి, వైస్ ఎంపీపీ యాదయ్య, ఆత్మ కమిటీ చైర్మెన్ లక్కర్స్ ప్రభాకర్ వర్మ, ఉప సర్పంచ్ విట్టల్ రెడ్డి, వార్డు సభ్యులు, వివిధ గ్రామ సర్పంచులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి కోకాకోలా మరిన్ని పెట్టుబడులు

- మంత్రి కేటీఆర్‌తో ఆ సంస్థ ఉపాధ్యక్షులు జేమ్స్ మేక్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాలని కోకాకోలా సంస్థ నిర్ణయించింది. తాజాగా తన అదనపు పెట్టుబడుల ప్రణాళికలను మంత్రి కేటీఆర్‌కు వివరించింది. అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్‌తో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు జేమ్స్ మేక్ గ్రివి ఈమేరకు శనివారం సమావేశమయ్యారు. సంగారెడ్డి జిల్లాలోని అమీన్‌పూర్ వద్ద సంస్థకు ఉన్న భారీ బాటిలింగ్ ప్లాంట్ విస్తరణకు గతంలోనే రూ.100 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టామని తెలిపారు. దీనికి అదనంగా సిద్దిపేట జిల్లాలో రూ.1,000 కోట్లతో నూతన బాటిలింగ్ ప్లాంట్ నిర్మాణానికి.. ఏప్రిల్ నెల 22న రాష్ట్ర ప్రభుత్వంతో ఒక ఎంవోయూ కుదుర్చుకున్నట్టు పేర్కొన్నారు. వ్యాపార వృద్ధిని దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో రూ.647 కోట్లను ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిద్దిపేట జిల్లా ప్లాంట్‌లో పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ ప్లాంట్ డిసెంబర్ 24లోగా పూర్తి అవుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. వరంగల్ లేదా కరీంనగర్‌లో రెండో నూతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని సంస్థ ప్రకటించింది. నూతన తయారీ ప్లాంట్ పెట్టుబడితో కలిపి దాదాపుగా రూ.2,500 కోట్లకుపైగా పెట్టుబడులను పెట్టినట్టు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కోకాకోలా తన పెట్టుబడులను రెట్టింపు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి కేటీఆర్ ఆ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

హరితహారం ఓ మహోన్నత కార్యం : చైర్మెన్ గుత్తా

కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావుతో కలిసి తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హరితహారం అనే మహెూన్నత కార్యక్రమని చెప్పారు. తెలంగాణలో అటవీ విస్తీర్ణం, పచ్చదనం బాగా పెరిగిందన్నారు. రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దక్కిందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలోఅసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహా చార్యులు, బీఆర్‌ఎస్ ఎల్పీ కార్యదర్శి రమేష్‌రెడ్డి, నల్లగొండ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు

మంత్రి గంగుల కమలాకర్

- బీడీ టేకేదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ - కరీంనగర్

పేదలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బీడీ టేకేదారులకు నూతన పింఛన్లు, వికలాంగులకు పెంచిన ఆసరా పింఛన్ల పంపిణీని శనివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని అవయవాలు పని చేసినా వక్రబుద్ధితో ఉన్నవారే అసలైన వికలాంగులని, ఎలాంటి కల్మషం లేకపోయినా విధి వశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారు దైవసమానులని చెప్పారు. వారు సమాజంలో చులకన భావానికి గురికాకుండా, సగౌరవంతో బతకాలని వికలాంగులను అక్కున చేర్చుకుని రూ.4016, బీడీ టేకేదారులకు రూ.2016 పింఛన్ అందిస్తున్నామని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని 15 మండలాలు, 5 మున్సిపాలిటీలలో 1,38,135 మందికి పింఛన్లు అందించగా, అందులో 23641మంది వికలాంగులు, 40మంది బీడీ టేకేదారులు ఉన్నారన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే 6433 మంది వికలాంగులకు రూ.4016 చొప్పున రూ.2,58,34,928, 10మంది బీడీ టేకేదారులకు రూ.2016 చొప్పున రూ.20,160 పింఛన్ల రూపంలో అందిస్తున్నామన్నారు.

కరీంనగర్ నియోజకవర్గంలోని బీడీ టేకేదారులకు ప్రొసీడింగ్స్, వికలాంగులకు రూ.2,58,34,928 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, కలెక్టర్ డాక్టర్ బి.గోపి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డీఓ శ్రీలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కరెంట్ స్తంభంపై కార్మికుడు మృతి

నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యుద్ఘాతంతో కరెంట్ స్తంభంపైనే కార్మికుడు ప్రాణం వదిలాడు. ఈ విషాదకర ఘటన హైదరాబాద్ బంజారాహిల్స్‌లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తెనాలి లంక గ్రామానికి చెందిన పెదబాబు(36) భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి హైదరాబాద్ జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. పెదబాబు విద్యుత్ శాఖలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శనివారం విధుల్లో భాగంగా బంజారాహిల్స్ శ్రీనగర్ కాలనీలోని ప్రధాన రహదారిలో ఉన్న వెంకటేశ్వర నివాసంలో కరెంటు పోల్ ఎక్కాడు. ఆ సమయంలో కరెంట్ షాక్ తగలడంతో వెంటనే అతన్ని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అయితే, అతను అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరంలో కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్‌లోని శారదా నగర్ కమిటీహాల్లో శారదానగర్ సీనియర్ సిటిజన్ ఫోరం వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో శనివారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో రూ.వేలకు వేలు తీసుకొని వైద్య టెస్టులు చేస్తున్న ఈ రోజుల్లో.. సీనియర్ సిటిజన్ ఫోరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కాలనీ వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శారదా నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

28న స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయా సంస్థ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నిర్వహిస్తున్న జూనియర్ కాలేజీల్లో ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం పొందడానికి ఖాళీ లకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్టు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ ఎస్.రజిని, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కో- ఆర్డినేటర్ పి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పూర్తయి ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల 28వ తేదీన ఉదయం 11 గంటలకు స్పాట్ అడ్మిషన్స్‌కు హాజరు కావాలని వారు సూచించారు. ధృవీకరణ పత్రాలతో అభ్య ర్థులు ఘట్‌కేసర్ మండలం, ఏదులాబాద్ గ్రామంలో ఉన్న కైట్ ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించనున్న స్పాట్ ఆడ్మిషన్‌కు హాజరు కావాలని కోరారు.

ఆశాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

- ప్రమాద బీమా పథకం కల్పించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశాలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని, ప్రమాద బీమా పథకం కల్పించాలని కోరుతూ శనివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మల్కాజిగిరి మండల ఆఫీస్ వద్ద యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.వాసంతి అధ్యక్షతన ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్మికులకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, ప్రమాదవశాత్తు, సాధారణంగా మరణించిన ఆశా కార్మి కుల కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షలు ఇచ్చి ఆదు కోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పనిభారం తగ్గిం చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆశా కార్మి కులను కొంతమంది అధికారులు వేధిస్తున్నారని, సం బంధం లేని పనులు కూడా చేపిస్తున్నారని ఆరోపించారు. ఆశాలను సమాజం గౌర విస్తున్నప్పుడు అధికారులు మాత్రం గౌరవించడం లేదన్నారు. ఈ పద్ధతి మానుకోక పోతే పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చ రించారు. ఇప్పటికే టెలిఫోన్, బిల్లులు, జిరాక్సులు, చాక్ పీస్ ఖర్చులు, ఆశా కార్మికులే భరిస్తున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాధా సంతోషి, హేమలత, స్వప్న, మాధవి పాల్గొన్నారు.

ఆయా మండల ఆఫీసుల వద్ద ధర్నాలు

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని కీసర, ఉప్పల్, అల్వాల్ మండల ఆఫీసుల వద్ద ధర్నా నిర్వహించారు.

మన బస్తీ - మన బడి పనులు సత్వరమే పూర్తి చేయాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





నవతెలంగాణ- సిటీ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన మన బస్తీ - మన బడిలో భాగంగా జరుగుతున్న పనులను సత్వరమే పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మనబస్తీ మనబడిలో భాగంగా పనుల పురోగతిని తెలుసుకునేందుకు ముస్తాయిద్ పుర బాలుర ఉన్నత పాఠశాలను, నాంపల్లి, బజార్ ఘాట్‌లోని ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలను అందంగా తీర్చిదిద్దాలని, మొక్కలను పెంచాలని ..ఆలా చేస్తే పాఠశాలలు మోడల్ పాఠశాలలుగా తయారవుతాయని అన్నారు. దీంతో ఇప్పుడున్న విద్యార్థుల కంటే ఎక్కువగా పాఠశాలలో చేరుతారనన్నారు. అక్కడ జరుగుతున్న పనులపై ఇంజినీరింగ్ సిబ్బందికి, విద్యాశాఖ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. పాఠశాలల ముందు భాగం (ఎలివేషన్) మంచిగా ఉండాలని, రంగులు వేసేటప్పుడు కలర్ కాంబినేషన్ మంచిగా ఉండేటట్లు చూడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జియాగూడ ఉప్పర్ బస్తీలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి..వాళ్ళు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. అంగన్ వాడీలోని పిల్లలతో, సిబ్బందితో ముచ్చటించి..అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. అంగన్ వాడీలో వారు ఎలాంటి ఆహారాన్ని అందిస్తున్నారని తెలుసుకొని, ఇంకా భాగా నిర్వహించాలన్నారు. అంగన్ వాడీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణి, ఇంజనీరింగ్ అధికారులు, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

- ఎంపీటీసీ సీక సాయికుమార్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రగతి నివేదన యాత్రలో భాగంగా ఇచ్చిన అభివృద్ధి పనుల హామీలను నెరవేర్చుతున్న ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి, యువ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డిలకు..లష్కర్‌గూడ గ్రామ ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్, సర్పంచ్ ఏసురి పారిజాత శేఖర్ లు కృతజ్ఞతలు తెలిపారు. లష్కర్‌గూడ గ్రామంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ.5లక్షలు, సురమైగూడ గ్రామం ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, ఇనాంగూడ గ్రామం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, యూత్ బిల్డింగ్‌కు రూ.3 లక్షలు, సీసీ రోడ్డుకు రూ.2 లక్షల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను శనివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు పూజారి చక్రవర్తి గౌడ్, నాయకులు లింగం, సుర్వి శ్రీకాంత్, నాతి మహేందర్, పాలకూర్ల సాయి తదితరులు పాల్గొన్నారు..

'నిరుపేద రజకులకు సాయం చేస్తా'



నవతెలంగాణ- చైతన్యపురి

నిరుపేదలైన రజకులకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మహేశ్వరం నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం తెలంగాణ గాడ్గి రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పూర బ్రహ్మయ్య..రజకులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను కొత్త మనోహర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. నిరుపేద రజకులను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లాల మడేల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పున్నం రాములు, ఉప్పునూతల సుగుణ, ముసలి గారి పద్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-వనస్థలిపురం

తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్‌వీ క్రిష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో బీఎన్‌రెడ్డి డివిజన్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా విజయ్ నేత, ప్రధాన కార్యదర్శిగా కష్యాప్, వైస్ ప్రెసిడెంట్‌గా హరి, ప్రసాద్ హాజ్రాట్ నాయుడు, యువత ప్రెసిడెంట్‌గా కే. శ్రీను, పీఎన్ఎస్ఎఫ్ ప్రెసిడెంట్‌గా శసంక్, మహిళా ప్రెసిడెంట్‌గా భాగ్య రాణి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా దుర్గా ప్రసాద్‌లను నియమించారు. ఈ సందర్భంగా ఎస్‌వీ క్రిష్ణ ప్రసాద్ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. రాబోయే శాసన సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

'మొక్కలతోనే కాలుష్య నియంత్రణ'



నవతెలంగాణ - బడంగ్ పేట్

నేటి సమాజంలో ఉన్న కాలుష్య నియంత్రణ కోసం మొక్కలను పెంచడం ఎంతో అవసరమని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహాడి షరీఫ్ గ్రామంలోని అర్బన్ పారెస్టులో మున్సిపల్ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్, డిఈఈ వెంకన్న, పారెస్టు అధికారులతో కలిసి శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ వసంత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు హరిత హారంలో భాగంగా మొక్కలను నాటినట్లు తెలిపారు. వాతావరణంలో ఏర్పడిన కాలుష్య నియంత్రణకు చెట్లు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దస్తగిర్, మున్సిపల్ అధికారులు, ఫారెస్టు అధికారులు, పలు కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నది బీఆర్ఎస్సే

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొనియాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని దివ్యాంగులకు అదనంగా 1000 రూపాయలు మంజూరు అయిన ఆసరా పెన్షన్ పత్రాలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగుల సంక్షేమానికి మరింత కృషి చేస్తానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ఇటీవల రూ.3016 ఉన్న దివ్యాంగుల పింఛన్ రూ.4016 కు సీఎం కేసీఆర్ పెంచడం హర్షణీయమని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్‌లో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కోట కేటాయించినట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దళితుల్లో దివ్యాంగులైన వారు గతంలో దళిత బంధు దరఖాస్తు చేసుకోవడం జరిగింది అని తెలిపారు. వారికి తప్పకుండా దళిత బంధు ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. 2016 చట్టం ప్రకారం దివ్యాంగులకు రావాల్సిన న్యాయమైన కోటాను తన నియోజకవర్గ పరిధిలో అమలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు నామినేటెడ్ పోస్టుల్లో సైతం దివ్యాంగులకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.దివ్యాంగుల చట్టంపై కూడా అందరికీ అవగాహన కల్పించేందుకు త్వరలో దివ్యాంగులు, సంబంధిత అధికారులతో కలిసి ఒకరోజు వర్క్ షాపు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరాపు దయానంద్ గుప్తా, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, పలు డివిజన్ల అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, సత్యంచారి, చిరంజీవి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహాగుప్తా, నరేష్, అధికారులు విక్రాంత్ రెడ్డి, బలరాం, అశ్విని ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కార్యకలాపాలను మరింత విస్తరించిన రాయల్ ఓక్

- మలక్ పేటలో 159వ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ రాయల్ ఓక్ ఫర్నిచర్, హైదరాబాద్‌లోని మలక్ పేటలో తమ స్టోర్‌ను ప్రారంభించి, భారతదేశంలో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. అభిమానుల సమక్షంలో రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమణియం, మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణియం, రిటైల్ హెడ్. హెచ్.ఎస్ సురేష్, తెలంగాణ స్టేట్ హెడ్ ప్రద్యుమ్న కరణం, సేల్స్ అండ్ మర్చండైజింగ్ హెడ్ ప్రశాంత్ కోటియాన్ ప్రారంభించారు. దాదాపు 18000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ విస్తత శ్రేణిలో లివింగ్ రూమ్స్, బెడ్‌రూమ్స్, డైనింగ్ రూమ్స్ మరెన్నో వాటికి తగిన ఫర్నిచర్ అందిస్తుంది. వినియోగదారులు సోఫాలు, రిక్లైనర్స్, డైనింగ్ టేబుల్స్, మ్యాట్రెసస్, బెడ్స్, ఇంటీరియర్ డెకార్, సమగ్ర శ్రేణి ఆఫీస్, ఔట్ డోర్ ఫర్నిచర్‌తో సహా అనేక రకాల వస్తువులను కస్టమర్‌లు కొనుగోలు చేయవచ్చన్నారు. మలక్‌పేట్‌లో స్టోర్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. అత్యంత ఆకర్షణీయమైన ఫర్నిచర్‌ను తక్కువ ధరకే వినియోగదారులు ఇక్కడ ఎంచుకోవచ్చన్నారు. దేశవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ స్టోర్‌లతో రాయల్ ఓక్ ప్రముఖ స్థానాన్ని సంపాదించిందన్నారు. బెంగళూరు, హైదరాబాద్, ముంబై, కోల్‌కతా, చెన్నై, న్యూఢిల్లీ, అహ్మదాబాద్ వంటి 116 కంటే ఎక్కువ ప్రదేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. మలక్‌పేట్‌లో నూతనంగా ప్రారంభించిన స్టోర్‌తో హైదరాబాద్‌లో రాయల్ ఓక్ స్టోర్స్ సంఖ్య 19కు చేరుకుందని తెలిపారు.

ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలి





నవతెలంగాణ- బడంగ్ పేట్

ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత అందరీపై ఉందని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ లోని శ్రీ వంశీధర్ హైస్కూల్లో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థులలో ఉంటుందన్నారు. యువతీయువకులు సామాజిక స్పృహను అలవర్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, దీంతో మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారు తాయన్నారు. కాలుష్యాన్ని తరి మికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాలలో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ వంశీ, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నివాస్, పీఆర్‌వో మధు, గిరి సార్, టీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి అనిల్ యాదవ్, రాష్ట్ర నాయకులు అంజన్ యాదవ్, రఘు ముదిరాజు, కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షెడ్ నిర్మాణం



నవతెలంగాణ-తుర్కయాంజల్

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీవో కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం కోసం షెడ్ నిర్మిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం రవాణా శాఖ అధికారి మాచర్ల రఘునందన్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం రఘునందన్ గౌడ్ భూమి పూజ చేసి మాట్లాడారు. ఇబ్రహీంపట్నం రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం..సుమారు 400 మంది కూర్చునే విధంగా అభయ ఫౌండేషన్ సహకారంతో షెడ్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అభయ ఫౌండేషన్ సేవలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లతో పాటు కర్ణాటకలో కొనసాగుతున్నట్లు తెలిపారు. అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు, నిరుద్యోగులకు డ్రైవింగ్, కుట్టు మిషన్లు, బ్యూటీషన్ తదితర సేవలను కల్పిస్తున్నందుకు అభినందనీయమని కొనియాడారు. భూమి పూజలో అభయ ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీరామచంద్ర మూర్తి, ఏవో కృష్ణారావు, ఎంవీఐలు గోవర్ధన్ రెడ్డి, వాసుదేవరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

కౌన్సిలర్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కౌన్సిలర్ లక్ష్మీనారాయణ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలోని 18వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కౌన్సిలర్ ప్రారంభించి మాట్లాడారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషితో వార్డులో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. కానీ ప్రతిపక్షాలు వాట్సాప్ యూనివర్సిటీనే లక్ష్యంగా చేసుకొని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఉనికినిని కాపాడుకోవటానికి, ముట్టడి అని, ధర్నాలు అని అసత్య ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మే స్థితిలో లేరని, ఎన్నో వేల కోట్ల ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెంటే ప్రజలు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కోటి మొక్కల వృక్షార్చనలో భాగస్వాములవ్వాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మర్రి లక్ష్మమ్మ వెంచర్‌లో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా ఒక రోజు - ఒక కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని మొక్కలు నాట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాయు కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటి, వాటిని పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుమన్ రావు, ఫ్లోర్ లీడర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, సుర్జగంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, మేనేజర్ నగేష్ బాబు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలు

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

స్వాతంత్ర్య అనంతర కాలం నుండి కాంగ్రెస్ పార్టీ పాలనలోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మేయర్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన సభకు భారీగా తరలి వెళ్లారు. మల్లాపూర్ క్యాంపు కార్యాలయం నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా ..చేవెళ్లలోని కేవీ గ్రౌండ్‌లో జరగనున్న భారీ బహిరంగ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి సుమారు 1000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు.

మహాసభకు బయలుదేరిన దళితులు



ఎల్బీనగర్ :

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన శనివారం చేవెళ్ల లో జరుగుతున్న దళిత గిరిజన మహాసభకు..మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్తున్న దళిత నాయకులు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్

నవతెలంగాణ - హస్తినాపురం

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ బయో డైవర్సిటీ వారి ఆధ్వర్యంలో చేపట్టనున్న ఉద్యానవన అభివృద్ధి పనులను శనివారం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వన సంపద ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని పరిరక్షించడం వలన పర్యావరణ పరి రక్షణతో పాటు రాబోయే భావి తరాలకు వృక్ష సంపదను అందించాలని కోరారు. ఇదే మనం రాబోయే తరాలకు అందించే గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవర్సిటీ ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ, మేనేజర్ సత్యనారాయణ, కృష్ణానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి, కాలనీ నాయకులు జగన్ రెడ్డి, సుధీర్ బాబు, కృష్ణ, బద్యానాయక్, శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి, అశోక్ కుమార్, రమాదేవి, వీణ, విజయ, రమ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం : అరవింద్ శర్మ



నవతెలంగాణ- చైతన్యపురి

ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధమని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆర్కేపురం డివిజన్ హరిపురి కాలనీ పార్కులో డివిజన్ బీఆర్ఎస్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యామ్ గుప్తా ఆధ్వర్యంలో శనివారం ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అరవింద శర్మ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ కార్డ్‌లో తప్పు ఒప్పులు, చిరునామా మార్చుకోవాలన్న ఇదే మంచి అవకాశం అన్నారు. 40 రోజులుగా డివిజన్‌లో నిరంతరాయంగా ఓటర్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. దాదాపుగా ఇప్పటి వరకు 1500 కొత్త అప్లికేషన్స్ వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిపురి కాలనీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, వెంకటేశం గుప్తా, గొడుగు శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, వెంకటేష్ గౌడ్, కంచర్ల శేఖర్, లింగస్వామి గౌడ్, రామాచారి, కొండ్ర శ్రీనివాస్, ముచ్చింతల జగన్, మురళీధర్ రెడ్డి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, మారం సుజాత రెడ్డి, అల్లావుద్దీన్ పటేల్, ఎస్కే మహమ్మద్, సోమేశ్వరరావు, జగన్మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, సంతోష్, వల్లూరి రమేష్, పగడాల దీపక్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఆఫీసర్, మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య వివిధ పోలింగ్ కేంద్రాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. వారి వెంట ఉప కమిషనర్ ముకుంద్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, సహాయ మున్సిపల్ కమిషనర్ షానవాజ్, సూపరింటెండెంట్ నాగార్జున, సిబ్బంది ఉన్నారు.
నవతెలంగాణ-కాప్రా

ఓటు నమోదులో పొరపాట్లు జరగొద్దు : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-కీసర
ఓటరు నమోదులో పొరపాట్లు లేకుండా చూడాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కీసర, చీర్యాల గ్రామాల్లోని ఓటరు నమోదు కేంద్రాన్ని తహశీల్దార్ అశోక్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఓటరు నమోదులో పూర్తి సమాచారంతో వివరాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేపించాలన్నారు. ఓటరు లిస్టులో తప్పులు ఉంటే సరిచేసేలా పత్రాలు నమోదు చేయాలన్నారు.

కుల వృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్
కుల వృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ పట్టణంలోని పెద్ద చెరువులో మంత్రి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మేడ్చల్ పెద్ద చెరువులో సుమారు 2లక్షల 83వేల 500 చేప పిల్లలను వదిలామని తెలిపారు. కట్ల 99వేల225, రవ్వ 99వేల 225, బంగారు తీగ 85వేల చేపలను వదిలామని చెప్పారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువులన్నీ నిండుకుండలా నిండడంతో కేసీఆర్ ప్రభుత్వం బెస్త, మత్స్యశాఖ సంఘాల అభివృద్ధికి చేపలను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో బెస్త, మత్స్య శాఖ సంఘం నాయకులకు ఉపాధి కల్పించారని వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శైలజావిజయ నందారెడ్డి, ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధికారిని పూర్ణిమ, మేడ్చల్ మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు బాలనర్సింహా, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు శేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ ఉన్నారు.





బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

కీసరలో..
బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి పనులు సాధ్యమని కార్మిక మంత్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి మార్గంలో నడుస్తుందన్నా రు. మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలిచి మరో మారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభా వం వ్యక్తం చేశారు. దమ్మాయిగూడ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు అధికారం ఇవ్వా లని కోరారు. అనంతరం 4వ వార్డులో మసీద్ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్‌చైర్మెన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు నానూ, నాగయ్య, సుజాత, శ్రీని వాస్, హేమలత, వెంక టేష్, పావని, శ్రీలత, వెంకటరమణ, స్వప్న, అనురాధాయాదగిరిగౌడ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపన్న హరిగౌడ్ ఉన్నారు.

"రాజ్యాంగ విశిష్టతపై" సదస్సు



నవతెలంగాణ-కాప్రా
"రాజ్యాంగ విశిష్టత"అంశంపై తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కే.కే.ప్రసాద్ బాబు, పి.బి చారీలు మాట్లాడుతూ.. బ్రిటిష్ వారు రాకముందు భారతదేశం ఒక దేశంగా లేదని చెప్పారు. 300పైగా రాజ్యాలుగా ఉన్నాయని తెలిపారు. 1600 సంవత్సరంలో వచ్చిన బ్రిటిష వారి చేతిల్లోకి 1857 తర్వాత దేశం పూర్తిగా వెళ్లిందన్నారు. స్వాతంత్రం వచ్చాక అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని పేర్కొన్నారు. నేడు సామ్యవాదం, లౌకిక తత్వం మనువాద పాలకుల చేతుల్లోదెబ్బతింటుందన్నారు. కుల వ్యవస్థను బలోపేతం చేసి మనువాద రాజ్యాంగాన్ని తేవాలని ప్రయత్నం చేస్తున్నారు. నేడు న్యాయ వ్యవస్థ, ఎలక్షన్ కమిషన్, సీబీఐ లాంటి సంస్థలకు స్వేచ్ఛ లేదన్నారు. కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు రాజమల్లు అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో సిద్ధార్థ, శ్రీమన్నారాయణ, యాదగి రిరావు, శివరామకృష్ణ, శారద, వెంకటసుబ్బయ్య, ఆర్ఎస్ఎస్ ప్రసాద్, ప్రభు, జయరాజ్, సోమయ్య, రుక్కయ్య నారాయణ శర్మ, పోతురాజు, జయప్రకాష్, మురారి పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మేడ్చల్
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ఆసక్తి గలవారు నేరుగా సంప్రదించాలని ప్రిన్సిపాల్ అవధాన శైలజ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6కుపైగాజీపీఏ సాధించిన విద్యార్థినులు సోమవారం ఉదయం 11గంటలకు నేరుగా అడ్మిషన్ల కోసం సాంఘిక గురుకుల సంక్షేమ కళాశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు. ఎంఈసీ విభాగంలో 8 ఖాళీ సీట్లకుగాను 5 ఎస్సీ, ఎస్టీ, ఓసీ, ఈబీసీలకు కేటాయించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా సీఈసీ విభాగంలో 4ఖాళీ సీట్లకుగాను 2ఎస్సీ, ఒక ఎస్టీ, ఒక సీటు మైనార్టీలకు కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తి గలవారు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో సంప్రదించాలన్నారు.

'బడి నిర్మాణానికి స్థలం ఇవ్వండి'



నవతెలంగాణ-జవహర్ నగర్
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాల్‌పేట్ తదితర బస్తీ వాసులు బడికి స్థలం కేటాయించాలని మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాలపేట, నందమూరినగర్, వైఎస్ఆర్ నగర్, కేసీఆర్ నగర్, గిరిప్రసాద్ నగర్, శాంతినగర్, న్యూదే వెందర్ నగర్, ప్రొ, జయశంకర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, చర్చి మాల్కారం, సేవాలాల్ తండా, భాగ్యనగర్ కాలనీల్లో 30 వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆయా కాలనీల్లోని పిల్లల చదువుకు స్థలం కేటాయించాలని కాలనీవాసులు కోరారు. సర్వే నెం 185, 186లోని ప్రభుత్వ భూమిని కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు ప్లాట్లు చేసి విక్రయించాలని ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపా రు. పైన పేర్కొన్న సర్వే నెంబర్‌లోని 2ఎకరాలను స్కూల్‌కు కేటాయించాలని కోరారు.



'విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయాలి'



నవతెలంగాణ-ఉప్పల్
విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి ప్రపంచానికి చాటాలని రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి అన్నారు శనివారం రామంతాపూర్‌లోని చైతన్య భారతి స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను సందర్శించారు. విద్యార్థులతో కలిసి పలు నమూనాలను వీక్షించారు. అందులో చంద్రయాన్-3, ఏటీఎం, మహిళా సాధికారత, పలు నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సైన్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, కరస్పాండెంట్ రాంనర్సయ్య, ప్రిన్సిపల్ లలిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : రామకృష్ణ



నవతెలంగాణ- మేడ్చల్
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు కోరుపత్తి రామకృష్ణ అన్నారు. మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన లక్ష్మికి రూ.60వేలు, ప్రియాంకారెడ్డికి రూ.22,500, సుధాకర్ చారికిరూ.45వేలు, రాజమ్మకు రూ.42,500 మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు దయానంద యాదవ్, ఎల్లంపేట గ్రామాధ్యక్షుడు రాజశేఖర్ ముదిరాజ్ ఉన్నారు.

బడుగుల జీవితాల్లో బీఆర్ఎస్ వెలుగులు



నవతెలంగాణ-కాప్రా
బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. చర్లపల్లి వార్డ్ కార్యాలయంలో బీసీబంధు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు యజమాని కావాలనే ఉద్దేశంతో కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీబంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. పథకం ద్వారా బీసీలకు ఆర్థిక సహాయం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఎవరూ నిరాశకు గురికావద్దని సూచించారు.

'సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యం'



నవతెలంగాణ-ఉప్పల్
సబ్బండ వర్గాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో బీసీల కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం మంజూరు చేసిన లక్ష రూపాయల చెక్కులను 300మందికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను బలోపేతం చేస్తూ కులవృత్తులకు ఆర్థిక సాయం చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పావనీ మణిపాల్ రెడ్డి, ధనపాల్ రెడ్డి, అధికారులు కేశురాం, దేవేందర్, రవీందర్, నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, రఘుపతి రెడ్డి,సతీష్ తదితరులున్నారు.

మియావాకీ పద్ధతిలో వనాలను పెంచేందుకు కృషి



నవతెలంగాణ-సిటీబ్యూరో
అంతరిస్తున్న అటవీ జాతి మొక్కలను రక్షించడం కోసం మియావాకీ పద్ధతిలో వనాలను పెంచేందుకు జలమండలి కృషి చేస్తుందని జలమండలి ఎండీ దానకిశోర్ తెలిపారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జలమండలి ఎండీ దానకిశోర్ శనివారం హిమాయత్ సాగర్‌లోని జలమండలి గార్డెన్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. మొక్కల పెంపకంతో మంచి వాతావరణం, ఆరోగ్యం లభిస్తుందన్నారు. జలమండలి బోర్డు పరిధిలో పలు ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటుతున్నామన్నారు. జపాన్‌కు చెందిన పర్యావరణ శాస్త్రవేత్త అకిరా మియావకీ 1990లోనే శాస్త్రీయ పరిశోధనలో తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ మొక్కలు నాటి మినీ అడవిని అభివృద్ధి చేసి ప్రపంచం దృష్టిని ఆకర్షించారని గుర్తు చేశారు. ఎక్కువ మొక్కలను నాటి దట్టమైన అడవి మాదిరిగా పెంచడమే మియావాకీ ప్రాధాన్యత అన్నారు మొక్కల పెంపకం వల్ల స్వచ్ఛమైన గాలితోపాటు వర్షపాతమూ పెరుగుతుందన్నారు. అంతేకాకుండా పచ్చదనం పెరిగి ఉష్ణోగ్రతలు సైతం తగ్గుతాయని వివరించా రు. ఈ కార్యక్రమంలో ఈడీ. డా. ఎం. సత్యనారాయణ, ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్ - 1 అజ్మీరా కృష్ణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌బాబు, ఫైనాన్స్ డైరెక్టర్ వాసుదేవ నాయుడు, ఆపరేషన్స్ డైరెక్టర్ - 2 స్వామి, సీజీఎంలు వినోద్ భార్గవ, విజయరావు, డీఎఫ్ వో మోహన్, జలమండలి ఫారెస్టు ప్లాంటేషన్ సెల్ అధికారులు ముత్యం రెడ్డి, రవి, జీఎంలు అధికారులు పాల్గొన్నారు.

'మానవ మనుగడకు చెట్లు అవసరం'

● "కోటి వృక్షార్చన", కార్యక్రమంలో భాగంగా పలు మున్సిపాల్టీల్లో మొక్కలను నాటిన ప్రజాప్రతినిధులు



జవహర్‌నగర్‌లో..



శామీర్‌పేటలో..

నవతెలంగాణ-శామీర్‌పేట
మానవ మనుగడకు చెట్లు దోహదం చేస్తాయని మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "కోటి వృక్షార్చన", కార్యక్రమంలో భాగంగా తూంకుంట మున్సిపల్ పరిధిలో శనివారం మున్సిపల్ చైర్మెన్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు వెయ్యి నుంచి పదిహేను వందల మొక్కలను హాకింపేట స్పోర్ట్స్ స్కూల్‌లో నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ వాణి వీణా రెడ్డి, కమీషనర్ జైత్ రాం నాయక్, కౌన్సిలర్స్ కో ఆప్షన్ మెంబర్స్ , మేనేజర్ శ్రావణ్ కుమార్ ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్‌లో..

మేడ్చల్‌లో..
స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "కోటి వృక్షార్చన", "ఒక రోజు ఒక కోటి మొక్కలు" కార్యక్రమంలో భాగంగా శనివారం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డు కిష్టాపూర్‌లోని ఫెబుల్ కౌంటీ వెంచర్‌లో చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి, కమిషనర్ టీఎస్‌వీఎస్ త్రిల్లేశ్వర్‌రావు ఆధ్వర్యంలో 1100 మొక్కలను నాటారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులకు పునరుజ్జీవం పోసి ఫల, ఔషధ మొక్కలు పెంచి ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. నేడు ఎటు చూసినా పచ్చదనం పరిడవిల్లుతున్నదని కొనియాడారు. పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు, బృహత్ పట్టణ ప్రకృతి వనాలు, రహదారి వనాలు, నర్సరీలు, అర్బన్ పార్కుల ఏర్పాటుతో రాష్ట్రంలో సరికొత్త అందాలు ఆవిష్కృతం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ టీఎస్‌వీఎస్ త్రిల్లేశ్వర్ రావు,వైస్ చైర్మెన్ చీర్ల రమేశ్, కౌన్సిలర్లు, పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ రెడ్డి, డీఈ విజయలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కీసరలో..
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఆరు మొక్కలు నాటాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని 5 ,17 వార్డుల్లో 9వ విడత హరితహారం మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ భావితరాలకు మంచి వాతావరణం అందించేందుకు బాధ్యతతో మొక్కలు నాటి వాటి రక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం 1100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, వైస్‌చైర్మెన్ బండారి మల్లేశ్ యాదవ్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..
వృక్షాలు మానవునికి సంజీవనిలాంటిదని, చెట్లతోనే విస్తరంగా వర్షాలు పడుతున్నాయని మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. 9వవిడత హరితహారంలో భాగంగా శనివారం కార్పొరేషన్‌లో మొక్కలు నాటారు. హరితహారంలో నాటిన మొక్కలతోనే జవహర్ నగర్ హరితవనంగా మారిందని మేయర్ కావ్య అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆర్వో ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.



కీసరలో..

లక్ష్మారెడ్డిని కలిసిన ఫోకస్ అసోసియేషన్



నవతెలంగాణ-కాప్రా
బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని ఫోకస్ అసోసియేషన్ సభ్యులు సైనిక్‌పూరిలోని పార్టీ కార్యాలయంలో శనివారం కలిశారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫోకస్ అసోసియేషన్ కాప్రా ప్రెసిడెంట్ సాయి కుమార్, రమణ, రాజు, యాకయ్య, ఎండీ గౌస్ ఉద్దీన్, ఎంపీ దాస్, ఆంజనేయులు, భాను, సోము రెడ్డి, ప్రకాష్, తేజస్వి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బీఎల్ఆర్



చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ శివాంజనేయ దేవస్థానంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఏఎస్‌రావునగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహపురి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బండారు లక్ష్మా రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్ హేమంత్ ఆర్యాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారు దంత పరీక్షలు చేశారు. వివిఎస్ఎన్ రాజు ఎముకలు, హరగోపాల్ కంటి, డా.జ్యోత్స్న జనరల్ పరీక్షలు చేశారు. 150 మందికి పరీక్షలు చేసి పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ సేవలను లక్ష్మారెడ్డి అభినందించారు. కో-ఆర్డినేటర్స్‌గా శ్రీదేవి, సీహెచ్ వరప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో మహేశ్ గౌడ్, రీజియన్ చైర్‌పర్సన్ శ్రీనివాసరెడ్డి, దేవస్థానం చైర్మెన్ సుబ్బారావు, డా.ఉదయ్, డా.జాగృతి ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. మల్లాపూర్ డివిజన్‌కి చెందిన సంధ్యకు రూ. 60వేలు, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీకి చెందిన వెంకటేశ్‌కు రూ.60వేల చెక్కులను సైనిక్ పూరిలోని ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తున్నారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో కాటర్ల భాస్కర్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నరేశ్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

'ఆశా'లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి'



నవతెలంగాణ-కీసర
ప్రభుత్వం ఆశా కార్మికులకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని ఆశా వర్కర్ల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం. రేవతికల్యాణి అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కీసర మండల ఆఫీస్ వద్ద నిర్వహించిన ధర్నాకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆశా కార్మికులకు ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. సాధారణ, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించి పనిభారం తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంబంధం లేని పనులు చేపిస్తున్నారని చెప్పారు. ఆశా వర్కర్లను సమాజం గౌరవించినా అధికారులు గౌరవించడం లేదన్నారు. ఈ పద్ధతి మానుకో పోతే ఉద్యమం చేస్తామన్నారు. టెలిఫోన్ బిల్లులు, జిరాక్సులు, చాక్పీస్ ఖర్చులు, ఆశాలు భరిస్తున్నారని తెలిపారు. అనంతరం కీసర తహశీల్దార్ అశోక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాధ, సునీత, జయప్రద, శంకరమ్మ పాల్గొన్నారు.

'జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి'



నవతెలంగాణ-జవహర్‌నగర్
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రజల హక్కులను తెలియజేస్తూ వారిలో చైతన్యం కల్పించేందుకు జర్నలిస్టు చేస్తున్న సేవ మరువలేనిదన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, లేదా ఇండ్ల స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టులతో కలిసి ఉద్యమిస్తామన్నారు.

మదర్ థెరీసా 113 వ జయంతి

నవతెలంగాణ-మల్కాజిగిరి/నేరెడ్‌మేట్



అనాథలు మానసిక రోగులు వికలాంగులను హక్కున చేర్చి వారి జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప మానవతావాది మదర్ థెరీసా 113వ జయంతి సందర్భంగా అల్వాల్ జీ.ఎచ్.ఎం.సి కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎస్.వినయ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మదర్ థెరీసా చేసిన సేవలు ప్రపంచమంతా గర్వించదగ్గ సేవలు అందించారన్నారు. అనాథలు అంటే తల్లి తండ్రి లేని వాళ్ళు దేవుని పిల్లలు అని ఒక గొప్ప సందేశం ఇచ్చారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుకలు జరుపుకోవడం నేను అదృష్టంగా భావిస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.కృష్ణ నాయక్ జి.సురేష్ కుమార్ షేక్ షబానా టీ.నాగలింగం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో కార్పొరేటర్ రోజాదేవి సమావేశం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల వివేకానంద నగర్ డివిజన్‌లోని బాగ్ అమీర్ వార్డ్ ఆఫీసులో, జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ అధికారులతో కలిసి, స్థానిక సమస్యలపై కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వార్డ్ కార్యాలయానికి స్థానిక సమస్యల పై అందిన ఫిర్యాదుల పై, కాలనీలోని ఇతర సమస్యల పై, అధికారులతో చర్చించారు. అలాగే సోమవారం నుండి చేపట్టబోయే పాదయాత్ర పై అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్, వహీదా, అలీ, ఆశ, ప్రియాంక, సుజాత, మృదుల, ఉషారాణి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత

- జీహెచ్ఎంసీ బడ్జెట్‌లో రూ. 326 కోట్ల కేటాయింపు
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పర్యావరణ పరిరక్షణతో పాటుగా సమతుల్యతను దష్టిలో పెట్టుకొని నగర వాసులకు చక్కటి వాతావరణ కల్పించేందుకు వివిధ వినూత్న ఆలోచనలకు అనుగుణంగా విరివిరిగా మొక్కలు పెంచడం జరుగుతుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం సందర్భంగా శనివారం బంజారాహిల్స్ గఫార్ ఖాన్ పార్క్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... తెలంగాణకు హరిత కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో 2014 నుంచి 2022-23 వరకు 741 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం కాగా 698.78 లక్షల మొక్కలు నాటినట్లు మేయర్ వివరించారు. అవెన్యూ ప్లాంటేషన్, కాలనీ ఇనిస్టిట్యూషన్, ఓపెన్ స్పేస్, స్మశాన వాటికల్లో, మొదలైన వినూత్న పద్ధతిలో జీహెచ్ఎంసీ పరిధిలో పచ్చదనం పెంచేందుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఈ సంవత్సరంలో రూ. 326 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 50 లక్షల మొక్కల పెంపకం లక్ష్యం కాగా లక్ష్యాన్ని మించి 77.29 లక్షల మొక్కలు పెంచడం జరిగిందని



అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీకి 50 లక్షల మొక్కలు నాటే లక్ష్యం కాగా ఇప్పటి వరకు సుమారు 42 లక్షల మొక్కలు నాటడం జరిగిందని, అందుకోసం నగరంలో 600 నర్సరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకే రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో 1 లక్ష 50 వేల మొక్కలు నాటారని తెలిపారు.

నగరవాసులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు కృషి : కమిషనర్ రోనాల్డ్ రోస్

నగరాన్ని ఆకు పచ్చని నగరంతో పాటు ప్రజలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ రోనాల్డ్ రోస్ అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్దేశించిన విధంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్‌తో కలిసి శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ వి.ఎస్.టి వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కోటి మొక్కలు నాటేందుకు లక్ష్యంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలో నిర్దేశించిన 1 లక్ష 30 వేల లక్ష్యాన్ని అధిగమించినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఎంపీలు, కార్పొరేటర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, జీహెచ్ఎంసీ పరిధిలో నిర్దేశించిన 1 లక్ష 30 వేలకు గాను 1 లక్ష 50 వేల మొక్కలు 292 లోకేషన్లలో నాటినట్లు కమిషనర్ వివరించారు. పర్యావరణాన్ని మెరుగుపరచడం, వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి చేపట్టిన తెలంగాణకు హరిత హారం కార్యక్రమం ద్వారా సాధ్యమయ్యిందని కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూ.బీ.డీ. అడిషనల్ కమిషనర్ వీ.కృష్ణ, డైరెక్టర్ శ్రీనివాస్ రావు, డీ.డీ. రాజ్ కుమార్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల్లో సబ్బండ వర్గాలకు సమ ప్రాధాన్యం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

అన్ని డివిజన్‌లో పరిధిలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు పథకాలను అందజేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ప్రజాభీష్టం మేరకు అభివృద్ధి పనులు, సంక్షేమ వసతుల కల్పనతో అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. శనివారం ఫతేనగర్ డివిజన్ రూ. 2.30 కోట్లతో పలు సీసీ రోడ్డు నిర్మాణ కార్యక్రమాలకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులను శివ శంకర్ నగర్‌లో, నేతాజీ కాలనీ, భగత్ సింగ్ పార్క్, పోచమ్మ టెంపుల్ రోడ్డు, దీన్ దయాల్ నగర్ కల్వర్టు ప్రాంతంలో నూతన రోడ్డు భరత్ నగర్ వెంకటేశ్వర టెంపుల్ రోడ్డు హెచ్ఐజీ 149 అయ్యప్ప టెంపుల్ రోడ్డులో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అని అన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే ప్రతిపక్ష నాయకులకు అవి కనిపించడం లేదాని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూతాడి రాములు, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, బాలకృష్ణ, విజయ్, శ్రీను, అఫ్జల్, శంకర్ గౌడ్, గట్ల శేఖర్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాచరికపు పాలనను ప్రజలకు వివరిస్తాం



- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకవచ్చేందుకు కృషి చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం చేవెళ్లలో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభకు మల్కాజిగిరి చౌరస్తానుంది పెద్ద ఎత్తున జనసామికరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు విసుగు చెంది, కాంగ్రెస్ పట్ల విశ్వాసం చూపుతున్నారని, కాంగ్రెసును ఆదరిస్తున్నారని, కార్యకర్తలు సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావాలని అన్నారు. ఈ క్యాక్రమంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, జీడి శ్రీనివాస్ గౌడ్, వి.శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మెన్ సానాది శంకర్ గుత్తి రామచందర్, పోతుల వినోద్ యాదవ్, జి.డి సత్యనారాయణ గౌడ్, సుధా శోభ పాల్గొన్నారు.

బస్తీ భరోసా యాత్ర : సత్యం శ్రీరంగం



నవతెలంగాణ-బాలానగర్

బోయిన్‌పల్లి డివిజన్‌లోని కోరమండల్ కాలనీ నుండి 4 వ రోజు బస్తీ భరోసా యాత్ర కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం వైశ్యా బ్యాంకు కాలనీ, శ్రీ కృష్ణ కాలనీ, విఠల్ ఎంక్లేవ్, ఎస్‌బీఐ కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లి వరకు కొనసాగింది. ఈ యాత్రలో పాల్గొన్న పీసీసీ సభ్యులు మాజీ కార్పొరేటర్ గొట్టి ముక్కల వెంగళ్ రావుతో కలసి, పీసీసీ సభ్యులు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కేసీఆర్ ఎన్ని హామీలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని కావున ప్రజలు మోసపోకుండా బస్తీ భరోసా యాత్రతో ఎమ్మెల్యే వైఫల్యాలను, అరాచకాలను, అవినీతిని ప్రజల దృష్టికి తీసుకెళతామన్నారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి, కంటెస్టెండ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, పీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఉద్యమ ధృవతార 'గద్దర్'



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

వెంకటాపురం పీజేఆర్ విగ్రహం వద్ద శనివారం గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్దర్ కుమార్తె వెన్నెల, స్థానిక నాయకుడు, కంటెస్టెడ్ కార్పొరేటర్ సంజీవ్ కుమార్‌లు హజరై గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల సమస్యలను తన పాటల రూపంలో గళమెత్తి వాటిని పరిష్కరించిన తెలంగాణ ఉద్యమ ధృవతార ప్రజాగాయకుడు గద్దర్ అని కొనియాడారు. పాట ఉన్నంత వరకూ గద్దర్ మన మధ్యనే ఉంటారని తెలుగు ప్రజలు ఆయనను ఎన్నటికి మరువ బోరన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గద్దర్ అభిమానులు పాల్గొన్నారు.

నాలా సమస్యను పరిష్కరించాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కూకట్‌పల్లి



బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరిష్కరించని రామారావు నగర్ నాలా సమస్యను మంత్రి కేటీఆర్ సహకారంతో, రూ. 32 కోట్ల నిధులతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్‌పల్లి ఫతేనగర్ డివిజన్‌లో రోడ్లు, డ్రయినేజీ, మంచినీటి పైప్ లైన్, పనులకు రెండు కోట్ల రూపాయలతో శంకుస్థాపనలు చేశారు. అనంతరం మూసాపేట డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలోఎమ్మెల్యే 21వ రోజు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓల్డ్ బోయిన్‌పల్లి, ఫతేనగర్ డివిజన్‌లో పాదయాత్రలో వచ్చిన సమస్యలను రెండు కోట్ల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా మూసాపేట డివిజన్ మోతి నగర్‌లో భారీ వర్షాలు వచ్చిన సమయంలో రామారావు నగర్ నాలా వల్ల ఇండ్లు మునిగిపోయేవని అలాంటి సమస్యను కేటీఆర్ సహకారంతో, 32 కోట్ల రూపాయలతో రిటర్నింగ్ వాల్‌తో పాటు నాలా గోడ నిర్మించి శాశ్వత పరిష్కారం చేశామని ఎమ్మెల్యే తెలిపారు. పాదయాత్ర చేస్తుంటే ప్రజలు సమస్యల బదులు పూలు, మంగళ హారతులతో బ్రహ్మరథం పడుతున్నారని అబద్ధాలతో పబ్బం గడుపుకునే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే అన్నారు.

వివేకానంద హై స్కూల్‌లో " గ్రీన్ డే " సెలబ్రేషన్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో " గ్రీన్ డే సెలబ్రేషన్ " ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థులకు పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ... విద్యార్థులు అందరూ ఆకుపచ్చ దుస్తులు ధరించి వివిధ కూరగాయలతో, ఆకుకూరలతో పాఠశాలకు రావడం జరిగింది. ఇందులో భాగంగా ప్రధాన ఉపాధ్యాయులు మండవ.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ఈ గ్రీనరీ వల్ల వాతావరణంలోని కాలుష్యాన్ని తగ్గించి, చెట్లను పెంచడం వల్ల కాలుష్య నియంత్రణ చేయవచ్చు న్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ముందు ఒక్క చెట్టు నాటాలని చెప్పారు. అలాగే కూరగాయలతో మన ఆరోగ్యం ఎలా కాపాడుకోవచ్చు, కాయగూరలు ఏ రంగులో ఉంటాయో వాటి గురించి విటమిన్లు ఎలా లభిస్తాయి వివరంగా చెప్పడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కరెస్పాండెంట్ మండవ సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోజుకు కోటి మొక్కలు నాటే హరిత హారం కార్యక్రమం భాగంగా ఈరోజు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ పార్క్ లో కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ మొక్కలు నాటడం జరిగింది,ఈ కార్యక్రమం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామూయాదవ్,ఆర్టికల్చర్ వెంకటేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్: ప్రభుత్వం పదేండ్ల క్రితం పర్యావరణం పెంపొందించేందుకు హరితహారం చేపట్టిన మొక్కలే నేడు పచ్చదనంతో వృక్షాలుగా మారి పర్యావరణానికి తోడ్పాటు అందిస్తున్నాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ తెలిపారు. దుండిగల్ మున్సిపాల్టీ పరిధి గండిమైసమ్మలోని హరితవనంలో తెలంగాణ రాష్ట్ర



అవతరణ దశాబ్ది ఉత్సవాల రాష్ట్రంలోనే ఒక రోజు కోటి మొక్కలు నాటే మహాయజ్ఞం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శంభీపూర్ కృష్ణ హజరయ్యారు. దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ , వైస్ చైర్మెన్ పద్మారావుతో కలిసి శనివారం మొక్కలను నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తితో గత పదేండ్లుగా తెలంగాణకు హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ కృషి ఫలితంగా రాష్ట్రంలో పచ్చదనం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి, శివనూరి మల్లేష్, సుధాకర్ రెడ్డి, రాము, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. సీసీ రోడ్డు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు జానకి రాం, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర రావు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మ గూడలోని నర్సింహరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల ప్రాంగణంలో ఓరియంటేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, డీసీపీ సీహెచ్ రూపేష్ -ఐపీఎస్, జేఎన్‌టీ యూహెచ్ రిజిస్టర్ డా.మజూర్ హుస్సేన్, మోటివేషన్ స్పీకర్ బ్రదర్ షఫీలు హజరయ్యారు. ఈ సందర్భంగ డీసీపీ రూపేష్ మాట్లాడుతూ నేటితరం విద్యార్థుల్లో క్రమశిక్షణ అంకిత భావం చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న విషయాల పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం డా.మంజూరు హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీతో సమానమైన మైనర్ గౌరవ డిగ్రీలను అభ్యసించవచ్చని సూచించారు. మోటివేషన్ స్పీకర్ షఫీ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో విజయం సాధించాలంటే, కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. జీవితంలో ఒక గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని గమ్య సాధన వైపు అడుగులు వేయాలన్నారు. పట్టుదలతో చదివితే ఫలితం మీ సొంతమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి విజ్ఞానం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలన్నారు. కళాశాల చైర్మెన్ జె.నర్సింహరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని శక్తి వంచన లేకుండా చదివి అద్భుత ఫలితాలు సాధించాలన్నారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. అనంతరం గౌరవ అతిథులను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కళాశాల కోశాధికారి జె. త్రిలోక్ రెడ్డి, చింతకాయల ఆశిష్, వ్యాల్యూ లాడెస్ సీఈవో లావణ్య, కళాశాల ప్రిన్సిపల్, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు , తల్లిదండ్రులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్‌లో గంగపుత్ర కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కలసి అమ్మవారి దర్శనం చేసుకుని ఫ్రెండ్స్ కాలనీలో శనివారం స్థానికులతో కలిసి డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పాదయాత్రలో తమ దృష్టికి వచ్చిన పెండింగ్ పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలో మిగిలిన పనులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, బల్వంత్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇజాజ్, జనరల్ సెక్రెటరీ హరినాథ్, మహిళా ప్రెసిడెంట్ లలిత సంతోషి కమల,సీనియర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



- యూత్ నాయకులు కొలుకుల జైహింద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సీసాల బస్తీలో మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (సూరారం) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిర నిర్వహించిన మల్లారెడ్డి హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే సుమారు 250 మందికి వివిధ విభాగాల్లో పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీసాల బస్తీ అధ్యక్షులు గూడ సత్యరాజ్, స్థానిక నాయకులు హాజీ, అజాం, సమీర్ మక్సుద్ ఖాన్, శేషారెడ్డి, విట్టల్ ముదిరాజ్, మైలారంపాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం అల్వాల్



నవకళా కేంద్రం వద్ద వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 55 సంవత్స రాలు పైబడిన వయవృద్ధు లకు అన్ని రకాల వైద్య సేవలను అందించారు. ఈ అవకాశాన్ని సీనియర్ సిటిజన్స్ ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ సౌందర్య వేషణ్ ,సెక్రటరీ సుదర్శన్ రావు పాపారావు లక్ష్మణ్, పద్మా చారి, గురునాధ రావు, రామ చంద్రా రెడ్డి ,శ్రీనివాస వర్మ , సురేందర్ రెడ్డి ,రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ కిషన్ బృందం పాల్గొన్నారు.

జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందజేత..

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సమాజానికి చేసేందుకు రాందేవ్ రావు ఆస్పత్రి ముందు వరుసలో ఉంది. జర్నలిస్టుల అందరికీ 50 శాతం రాయితీ కార్డులను అందజేసి ఆసుపత్రి యాజమాన్యం కొంత సహకారం అందించాలని నిర్ణయించి కార్యక్రమాన్ని తల పెట్టారు. కూకట్‌పల్లిలోని రాందేవ్ రావు ఆసుపత్రి 15 వ వార్షికోత్సవ సందర్భంగా నిరంతరం ప్రజల్లో సమస్యలను వెలికి తీసి తెలియజేసే జర్నలిస్టులకు ఆసుపత్రి యాజమాన్యం రాయితీ కార్డులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా.కమలాకర్ రావు, సీఈఓ యోబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి విక్రం దేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రావు, అపర్ణ రావులు ముఖ్య అతిథులుగా హాజరై కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ



కార్యక్రమాన్ని తల పెట్టినందుకు ఆనందంగా ఉందన్నారు. విక్రమ్ దేవ్ రావు సేవా రంగంలో ఉన్న వారికి సహకారం అందిస్తున్నందుకు ఆశ భావం వ్యక్తం చేశారు. తమ సేవను గుర్తించిన ఆసుపత్రి యాజమాన్యానికి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.



అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్‌లో ఫ్రీడమ్ ఆయిల్ వారిచే అభివృధి పరుస్తున్న ఫ్రీడమ్ పార్క్ పనులను, రాఘవేంద్ర కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను డి.ఈ. ఆనంద్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, ఖైలా, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జశ్వంత్, సుశీల్, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో మదర్ తెరిస్సా 113 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వరి టెంపుల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం టీపీసీసీ ప్రతినిధి కొలను హనుమంతురెడ్డి హాజరై, మదర్ తెరిసా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మదర్ తెరిసా చేసిన సేవలను కొనియాడారు.

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 129 సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ట్రూ మొబైల్ గ్యాలరీని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మక్సూద్ అలి, అమీర్ ఖాన్,మధు మోహన్, సాజిద్, ట్రూ మొబైల్ గ్యాలరీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ నల్లగొండ అభ్యర్థిగా..

వనమాల రమేష్ దరఖాస్తు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ నల్లగొండ అభ్యర్థిగా వనమాల రమేశ్ నేత దరఖాస్తు చేశారు. రమేశ్ నల్లగొండ జిల్లా మాజీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు, కాంగ్రెస్ జిల్లా ఓబీసీ మాజీ అధ్యక్షులు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శిగా పని చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వనమాల రమేష్ నేత తనకు నల్లగొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.

అశోక్ నగర్ చౌరస్తాలో యువతి హల్‌చల్

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్ చౌరస్తా వద్ద ఆకస్మాత్తుగా ఉన్నట్టుండి ఒక యువతి అర్ధ నగ్నంగా తిరుగుతూ కత్తితో హల్చల్ చేసింది.

అడ్డుకోవడానికి ప్రయత్నించిన యువకులపై దాడికి యత్నం చేయగా అటువైపుగా వెళ్తున్న మహిళ ట్రాఫిక్ కానిస్టేబుల్ యువతుని పట్టుకొని ఆటోలో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దోమలగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పోలీస్ స్టేషన్‌లో యువతి సమస్యలపై ఎంత ఆరా తీసినా తనకు అనేక సమస్యలు ఉన్నాయని తమకి తెలిపాల్సిన అవసరం లేదని నన్ను వదిలేస్తే వెళ్తానని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా గెలిపించండి : ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఘటకేసర్

సేవే ధ్యేయంగా రెడ్డి సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా పోటీలో నిలిచిన తనకు ప్రతి ఒక్కరూ ఓటువేసి ఆశీర్వదించాలని ఘటకేసర్ సహకారం సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి కోరారు. ఘటకేసర్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. ఆదివారం జరగనున్న రెడ్డి సంఘం ఎన్నికలలో నూతన పంథాలో, రెడ్డిల సంక్షేమమే ధ్యేయంగా అధ్యక్షుడిగా పోటీలో నిలిచానని తెలిపారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకుంటే రెడ్డి రైతు ఉత్పత్తిదారులు కంపెనీ ఏర్పాటు చేస్తానని, రెడ్డి మ్యూచివల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తెల్ల రేషన్ కార్డులు కలిగిన సభ్యులకు సొంత నిధులతో రూ.10లక్షల బీమా చేయిస్తానని తెలిపారు. రెడ్డి సంఘంలో మహిళలకు 33 శాతానికిపైగా సభ్యత్వం కల్పించి, మహిళలకు సముచిత గౌరవం కల్పిస్తానని పేర్కొన్నారు. బెటర్ రింగ్ రోడ్డు చౌరస్తాలోరాజా బహదూర్ వెంకట్ రామి రెడ్డి విగ్రహం ఏర్పాటు కృషి చేస్తానని చెప్పారు. ఘటకేసర్ ఉమ్మడి మండల పరిధిలో మహనీయులైన రెడ్ల చరిత్రను, సంస్కృతిని పుస్తకం రూపంలో రికార్డు చేయిస్తానని వెల్లడించారు. మహిళలకు స్వయం ఉపాధి కోసం శిక్షణ తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటానని వివరించారు. ఇలా రెడ్డి సంఘాన్ని అన్ని రంగాలలో అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా ఇచ్చిన హామీలు సంవత్సరంలో అమలు చేయని ఎడల రైట్ టూ రీకాల్ పద్దతిని అనుసరించి స్వచ్ఛందంగా పదవి నుండి తప్పుకుంటానని చెప్పారు. అభివృద్ధికి కట్టుబడి ఉన్నానడానికి ఇదే నిదర్శణమన్నారు.

ఎండుతున్న వరి పంటలు..పట్టింపు లేని అధికారులు



నవతెలంగాణ-మేడ్చల్

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో వరి పంటలు ఎండుతున్న సంఘటన మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామ పరిధిలోని రైతులు మిరిదొడ్డి సత్తయ్య, పోచయ్య, ఆంజనేయులు వ్యవసాయ పొలాల సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఫ్యూజ్ పోయి గత 15రోజులుగా మరమ్మ త్తులు చేపట్టకపోవడంతో వరి పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయి. స్థానిక విద్యుత్ అధికారులకు 15రోజుల నుండి చెబుతున్నా సమస్యను పరిష్కరించడం లేదని రైతులు వాపోతున్నారు. కాగా ఇదే ఈ విషయమై ఏఈ శశిధర్ రెడ్డిని వివరణ కోరగా తన దృష్టికి రైతులు ఎవ్వరూ ఈ విషయాన్ని తీసుకు రాలేదని సమాధానం ఇచ్చారు. స్థానిక విద్యుత్ సిబ్బంది రవీందర్ నాయక్‌కు రైతులు సమస్యను చెప్పారు. కదా అని అడిగితే ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తు న్న రవీందర్ నాయక్ జేఎల్ఎంగా ప్రమెషన్ వచ్చిందని నెల రోజులుగా సెలవులో ఉన్నాడ ని చెప్పారు. కాగా ఇదే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవీందర్ నాయక్ మధ్యాహ్నం ఫోన్ చేసి మరో సిబ్బంది అనిల్‌తో సమస్యను పరిష్కరి స్తానని చెప్పి చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కింది స్థాయి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో రైతుల పంట లు ఏండిపోవడంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంభందిత విద్యుత్ అధికారులు వెంటనే సంబంధించి సమస్యను పరిష్కరిం చాలని కోరుతున్నారు.

వృక్షార్చన కార్యక్రమంలో మొక్కలు నాటిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-కాప్రా

స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోటి వృక్షార్చన ఒకరోజు ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి డివిజన్ వార్డ్ కార్యాలయం పరిధిలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, వార్డు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చన ఒక్కరోజులో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా తిరుమలానగర్ మున్సిపల్ గ్రౌండ్ కాలనీ సంక్షేమ సంఘ నాయకులతో స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు, శ్రీనివాస్ రెడ్డి కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు కార్యవర్గం చంద్ర శేఖర్, శ్రీనివాస రావు, సీహెచ్ రాజు గౌడ్, మురళీ కృష్ణ, రఫిక్, కృష్ణ మోహన్ , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



'ఎంఎల్ఆర్ఐటీ'లో 15వ స్నాతకోత్సవం'



నవతెలంగాణ-సిటీబ్యూరో

మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 2005లో స్థాపించబడిన ఒక ప్రధాన సాంకేతిక విద్యా సంస్థ. 14 ఏండ్ల వ్యవధిలో దేశంలో సాంకేతిక విద్యలో అనేక కొత్త పోకడలను విజయవంతంగా ప్రారంభించింది. సాంకేతిక విద్యలో నంబర్ వన్ ప్లేస్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌గా అవతరించింది. కాలేజీ 2019-2023 బ్యాచ్ 15వ గ్రాడ్యుయేషన్ డేని శనివారం కళాశాల క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈపీఏఎం సిస్టమ్స్‌లో వర్క్‌ఫోర్స్ ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ శాంతికుమార్ చిలుముల ముఖ్య అతిథిగా, ఇండియా ఆపరేషన్స్ అర్కాడ స్-ఐబీఐ గ్రూప్ టాలెంట్ అక్విజిషన్ లీడ్ హార్దిక్ షా, నమస్తే తెలంగాణ దినపత్రిక ఎడిటర్ తీగుల్ల కృష్ణమూర్తి గౌరవ అతిథులుగా విచ్చేసి 1,123 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. బీటెక్ 2019-2023 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే విద్యార్థుల జీవితాల్లో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్న సంప్రదాయం. ఇది వారి జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. కాలేజీ క్యాంపస్‌లో జరిగిన ఈ గ్రాడ్యుయేషన్ వేడుకలో ప్రతి బ్రాంచ్‌లోని టాపర్లను సత్కరించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అధ్యాపకులు, ఇతర కార్పొరేట్ ప్రముఖుల సమక్షంలో సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు తమ సర్టిఫికేట్‌లను సేకరించ డానికి వేదికపైకి వెళ్లడంతో క్యాంపస్‌లో పడువ వాతావరణం సంతరించుకుంది ఉత్సాహ వాతావ రణం నెలకొంది. ఈ సందర్భంగా శాంతి కుమార్ చిలుముల విద్యార్థులను అభినందిస్తూ, వారి కెరీర్‌లో విజయం సాధించాలని, అందుకు వారు ఆసక్తిగా, సులభంగా పూర్తి అంకిత భావంతో జీవితాంతం నేర్చుకునేవారు కావాలన్నారు.

అకాడమిక్ ఎక్సలెన్స్ వైపు పయణం : మర్రి రాజశేఖర్‌రెడ్డి

కాలేజీ సెక్రెటరీ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇనిస్టిట్యూట్ ప్రారంభం నుంచి తాము అకాడమిక్ ఎక్సలెన్స్ వైపు పయనిస్తున్నా మని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో గొప్ప ఇనిస్టిట్యూట్‌లో ఒకటిగా అవతరించామని చెప్పారు. బహుళజాతి కంపెనీలతో ఎంవోయూలు చేసుకోవడం ద్వారా ఇనిస్టిట్యూట్‌లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికీ ప్లేస్‌మెంట్లు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. 15వేల మంది విద్యార్థులు ఎంఎన్‌సీలో చేరారని తెలిపారు. ఇది క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లను అందిం చడంలో మా నిబద్ధతను చూపుతుందన్నారు. గ్రాడ్యుయేట్‌లను నిరంతరం నేర్చుకోవాలని, ఫండమెంటల్స్‌పై బలంగా ఉండాలని సూచించా రు. తక్షణ ఫలితం కోసం ఎదురుచూడకూడదని, కొత్త నైపుణ్యాలను సంపాదించుకోవడంపై కూడా దృష్టి సారించాలని ఉద్బోధించారు. ఎప్పటికప్పుడు మారుతున్న ఉద్యోగ పరిస్థితులు మార్కెట్ ట్రెండ్, సాంకేతికతలు మొదలైన వాటిని ఎదుర్కొనేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాలు ఇప్పుడు ఇంటర్ డిసిప్లినరీగా మారా యని, అలాంటి పని వాతావరణానికి సిద్ధం కావాలని ఆయన ఉద్బోధించారు.

ప్రతి రోజూ ముఖ్యమే : కాలేజీ ప్రిన్సిపాల్

కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు గ్రాడ్యుయేట్‌లతో ప్రమాణ స్వీకారం చేయిస్తూ, వ్యక్తి పని జీవితంలో ప్రతి రోజూ ముఖ్యం అన్నా రు. సుదీర్ఘ వత్తిపరమైన ప్రయాణంలో ఉద్యోగాల మార్పిడి కంటే నిబద్ధత, కృషి, నిరంతర అభ్యాసం ముఖ్యమని ఉద్బోధించారు. నేర్చుకోవ డం ఒక నిరంతర ప్రక్రియ అని, ఒకరు వాడుకలో ఉండకూ డదన్నారు. టీమ్ స్పిరిట్, నెట్‌వర్కింగ్, ఒకరికొకరు సపోర్టు చేయడం, విజ్ఞానం, నైపుణ్యాల అన్వయం, అన్నింటికంటే ముఖ్యంగా జీవితంలో క్రమశిక్షణను కొనసాగించడం ముఖ్యమన్నారు. గ్రాడ్యుయేట్‌లు దేశం గర్వించదగ్గ పౌరుడిగా ఉండాలని కోరుతూ ముగించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, డైరెక్టర్ మర్రి అను శ్రేయారెడ్డి, కోశాధికారి మర్రి మమతారెడ్డి, కాలేజీ హెచ్ఓడీ లు, విద్యార్థులు ఉన్నారు.

పోటీతత్వంతో నైపుణ్యాలు వృద్ధి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోటీతత్వం మనలో నైపుణ్యా లు పెరుగుతాయని లయన్ 2వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి.మ హేంద్ర కుమార్ అన్నారు. పోటీలతో మేధాశక్తితో పాటు, ఆరోగ్య కరమైన పోటీతత్వం అలవర్చుకోవాలన్నారు. జీవితంలో విజయానికి పోటీ స్ఫూర్తి కీలకమని చెప్పారు. పోటీ అంటే సొంత పోరాటమన్నారు. యుద్ధం చేయకుండా ఎవరూ విజయం సాధించలేరని తెలిపారు. అందువ ల్ల, విద్యార్థులు జీవితంలో గొప్ప ఎత్తులను సాధించడానికి పోటీ పడాలన్నారు. డాక్టర్ హిప్నో కమలా కర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దేశ భక్తి గీతాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలిపారు. జోనల్ చైర్‌పర్సన్ లయన్ సీహెచ్. గోపాలకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రా న్ని సాధించి 77 ఏండ్లు గడిచిన శు భ సందర్భంగా పోటీల్లో గెలుపొం దిన విద్యార్థులకు శనివారం మాడ పాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాలలో కథలు, గొప్ప మానవతా వాదులు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సర్టిఫికెట్లు, బహుమతుల ను ప్రధానం చేశారు. ఈ సందర్భం గా హిప్నో పద్మా కమలాకర్ మాట్లా డుతూ 60 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నటం గొప్ప విషయ మన్నారు. పోటీల్లో గెలుపొందడం ముఖ్యం కాదని, పాల్గొనడం గొప్ప విషయంగా గుర్తించాలన్నారు. పోటీ ల ద్వారా సానుకూల దక్పథం పెంపొందుతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో కష్టనష్టాల కు ఓర్చి స్వాతంత్ర్య సాధనకు కృషి చేసి అసువులు బాసిన ప్రతి ఒక్కరినీ స్మరించుకోవాలనే ఉద్దేశంతోనే ఈ పోటీలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నవభారత్ అధ్యక్షులు లయన్ బెల్లంకొండ వినయ్, డా.పి. స్వరుపా రాణి, ప్రిన్సిపాల్ విజేత, టీచర్ అనిత, సీతాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE VI ADDL. DISTRICT JUDGE -CUM- VI MSJ COURT, RANGAREDDY DISTRICT AT KUKATPALLY
G.W.O.P No. 35 OF 2023

BETWEEN
1. Smt. Gandham Jaya Sree, in the matter of minor
2. Sri. Mylangam Paardhiv Abhijith Tej .... Petitioner
AND
1. Smt. S. V. S. Subhasree
2. To whomsoever it may concern .... Respondents

To whom so ever it may concern, It is hereby informed that Smt. Gandham Jaya Sree, the Petitioner No.1 herein filed the above G.W.O.P against the above Respondents for declaration of the Petitioner No.1 as guardian of the minor child i.e, Petitioner No.2 and permit to execute registered sale deed in favour of Respondent No. 1 in respect of the Petition scheduled property and the suit stands posted to 01.09.2023 for your appearance. If you fail to appear before the above said court on 01.09.2023 at 10.30 AM the case will be decided in your absence.

SCHEDULE OF PROPERTY

All that the residential flat bearing Flat no. 508 (in fifth floor) of SARAYU SPRING FIELD with built up area of 1380 Sq.ft (including the common area and the Car parking area), together with an undivided share of land admeasuring 24.58 Sq.yds (out of 1181 Square Yards, constructed on Plot No.97 Eastern Part and 98, in Block 1 in Southern Part of Land in Sy no. 78 (i.e, 78-B as per internal division), situated at Hafeezpet Village, Under GHMC Serilingampally Circle, Serilingampally Mandal,Rangareddy District, Telangana State.

BOUNDARIES OF THE ENTIRE LAND
NORTH:30ft wide Road, SOUTH : Prajay Urban Pvt. Ltd, EAST : Road, WEST : Plot No.97

BOUNDARIES OF FLAT NO. 508
(IN FIFTH FLOOR) NORTH: OPEN TO SKY, SOUTH: OPEN TO SKY,EAST : CORRIDOR, WEST : OPEN TO SKY

(BY THE ORDER OF THE HON'BLE COURT)
Sd/- Raghunadh Vedantam,
Advocate, Hyderabad.
Cell No. 9391062377

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S.No. 507 OF 2023

Between:
1. J. Shashikala Bai, W/o. Late J. Ramchander Rao aged about 53 years, Occ: House Wife,
2. J. Lavanya, D/o. Late J. Ramchander Rao,aged about 29 years, Occ: Home Maker,
3. J. Mahesh Kumar, S/o. Late J. Ramchander Rao,aged about 27 years, Occ: Student,All are R/o. 45,108 Bazar, Jyothi Colony, Kakaguda,Trimulgherry, Secunderabad
....Plaintiffs No. 1 to 3
AND
1. Tahsildhar Office, Tirumalgiri 2-23-50, Hasmathpet, Rd.2, Secunderabad
2. All Concerned .... Defendants
To,
All Concerned (D2)

Please take notice that the above named Plaintiffs has filed the above suit for declaration of legal heirs of the Late J. Ramchander Rao, against the defendants before this Hon'ble Court and the same is posted to 14.09.2023 for your appearance before the said Hon'ble Court at 10.30 a.m., any one of you have any objections come along with your objections, failing which the matter will be decided in your absence and decreed exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
Ch. VANDANA MALATKAR,
Advocate,
Plot No. 11, Samrat Colony, West Marredpally,Secunderabad.
Cell: 9848875075

IN THE COURT OF THE HON'BLE ADDL. DISTRICT JUDGE AT YADADRI BHONGIR DIST
I.A.NO. 183 OF 2021
IN
O.S NO. 219 OF 2018

BETWEEN:
Sama Prameela
....Petitioner/plaintiff
AND
R.Buchi reddy and others
....Respondents/defendants
To,
Sri. Om Prakesh Baheti S/o Hiralal Baheti, aged 52 years, Occ: Business, R/o H. no. 5-8-70, Gadwal Rani Compound, Nampally station road, Hyderabad, 500001.
...Respondent/defendant No.7

COURT NOTICE

Take notice that the above named petitioner/plaintiff filed the above said suit for partition and separate possession and declaring the reg. sale deeds are not binding on the plaintiff of the suit schedule property situated at Yellagiri village, Choutuppal Mandal, Yadadri Bhongir dist regarding the suit schedule property against you and upon hearing the plaintiff the Hon'ble court was pleased to order the service of summons/notice against you by way of this publication and the matter has been posted to 01-09-2023 at 10-30 AM for your appearance. Hence you are advised to appear before the Hon'ble court on the said date and time either personally or through your Advocate. Otherwise the matter will be decided against you.

// BY ORDER OF THE HON'BLE COURT//
AKKINEPALLY VASUDEVA RAO
G. NAGENDRAMMA
ADVOCATES,BHONGIR.
CELL NO. 9849559840

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

గంధమల సుబ్బలక్ష్మి D/o.(లేట్) జీ. యాదగిరి ఇంటినం.1-11-132, చిన్న తోకట్ట, న్యూ భోయిన్‌పల్లి, సికింద్రాబాద్ - 500011, నివాసి అయిన గంధమల సుబ్బలక్ష్మి గారి డాక్యుమెంట్ నం.BK-1, CS No. 1363/2018 & డాక్యుమెంట్ నం. 1317/2018 సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ జూలై 2వ వారం లో జిరాక్స్ షాపుకి వెళ్లి వస్తుండగా మిస్ అయినది. దొరికిన వారు దయచేసి ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేసి తెలియ చేయగలరు నం.8309189069 / 9298057328

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: CHEVELLA
O.S No. 317 OF 2021

BETWEEN:
Sri Satish KumarAgarwal
.... Plaintiff
AND
Sri Ibrahampally Ramulu and others
.... Defendants

PUBLIC NOTICE

It is hereby informed that Sri Satish Kumar Agarwal has filed a Suit with O.S No. 317 of 2021 on the file of the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Chevella, for Declaration to declare the Regd Sale Deeds executed by the Sri. Ibrahimpally Ramulu and others i.e the Defendants herein as Null and Void and not binding on the Plaintiff and also sought for Perpetual Injunction with regard to suit schedule property mentioned therein. It is submitted that the Hon'ble Court has directed 1.Baindla Sathaiah S/o Late Kishtaiah R/o H.No.5-32, Pothireddyguda Village, H/o Angadichittampalle Village, Pudur Mandal, Vikarabad District and 2. Ganta Gopal S/o Yellaiah R/o H.No. 9-4-62/20/5, Tolichowki, Hyderabad who are the Defendant Nos. 2 and 3 respectively to appear before the Hon'ble Junior Civil Judge, R.R.District at Chevella in person or through Advocate on 11.09.2023 at 10.30 AM failing which the matter will be decided on merits.

BY ORDER OF COURT
N.MADHURI
ADVOCATE
Address : 9-1-364/1B/8
ADVOCATE Opposite RamalayamTemple,
Bapughat, Langerhouse,
Hyderabad-500008
PH NO. 9848996027
9948664212

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM II ADDL. METROPOLITAN MAGISTRATE AT:: MALKAJGIRI
O.S. NO. 593 OF 2023

Bodla Gangadhar & another
.....Plaintiffs
And
The Tahsildar, Kapra Mandal, T.S. & another
.....Defendants
To,
All Concerned
Defendant No.2

Please take notice that, the Plaintiffs has filed the above Suit for Declaration of Title and Declare the Plaintiff No.1 & 2 are the Legal Heirs and Legal representatives of deceased Late B. Ganga Sagar and the above matter is posted to **12-09-2023 at 10.30 A.M** for appearance of any interested person/s. if, you or any body are interested in the above said Suit to attend the above court on the above said date, otherwise the matter will be heard and decided against you.

// BY ORDER OF THE COURT//
M/s. J. RAJESWAR, Advocate,
M.Com. L.L.M,
H.No. 20-112/A, ROAD NO.4,
SHARADA NAGAR,
RANGA REDDY DISTRICT
PIN: 500060
CELL NO. 9346468920

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM II ADDL. METROPOLITAN MAGISTRATE AT:: MALKAJGIRI
O.S. NO. 593 OF 2023

Bodla Gangadhar & another
.....Plaintiffs
And
The Tahsildar, Kapra Mandal, T.S. & another
.....Defendants
To,
All Concerned
Defendant No.2

Please take notice that, the Plaintiffs has filed the above Suit for Declaration of Title and Declare the Plaintiff No.1 & 2 are the Legal Heirs and Legal representatives of deceased Late B. Ganga Sagar and the above matter is posted to **12-09-2023 at 10.30 A.M** for appearance of any interested person/s. if, you or any body are interested in the above said Suit to attend the above court on the above said date, otherwise the matter will be heard and decided against you.

// BY ORDER OF THE COURT//
M/s. J. RAJESWAR, Advocate, M.Com. L.L.M,
H.No. 20-112/A, ROAD NO.4,
SHARADA NAGAR,
RANGA REDDY DISTRICT
PIN: 500060
CELL NO. 9346468920

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE R.R.DISTAT: L.B.NAGAR.
I.A.NO 1191 OF 2022
IN
O.S.NO 751 OF 2022

Between:
Guduru Vijaya Laxmi & others
.....Petitioners/Plaintiffs
And
Emmadi Sudhir Reddy and others
.....Respondents/Defendants
To,
1. Sripathi Prashanthi, W/o Sridhar Reddy, D/o Govardhan Reddy, Aged 28 Years, Occ. House Wife R/o 16-1-24/377, LCH Saidabad Colony, Hyderabad – 500059 (R6)
2. T. Rameshwar Reddy, S/o Narayan Reddy, Aged 63 Years, Occ. Business, R/o MIG 6, Uday Nagar Colony, Hyderabad – 500079 (R9)
3. B.Swamy, S/o Venkaiah, Age 50 Years, Occ. Agriculture R/o 9-1- 43/53/1/1, Langer House, Hyderabad (R13)

Please take notice that the above named petitioners/plaintiffs havefiledabove petition against you for grant of ad interim injunction and the Hon'bleCourt has posted the same for your appearance on 08.09.2023 as such your required to appear before the honourable court in person or by a pleader on **8th day of September 2023** at 10-30 am failing which the application wouldbedecided on merits by the honourable court.

(By order of the court)
M/s. K. RAGHAVAREDDY
ADVOCATES
Ghatkesar, R.R.Dist.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE SANGA REDDY, DISTRICT: SANGA REDDY AT: SANGA REDDY
I.A.No. 1445 of 2021
IN
O.S.No. 66 of 2016

Between:-
Nimmagadda Ranga Rao
...Petitioner/Plaintiff
Vs
Chamakura Sudhakar Reddy others
...Respondents/Defendants
To
Chamakura Sudhakar Reddy S/o.Narsimha Reddy, aged 47 years, Business R/o.H.no.37-124, Jagadgirigutta, Qutbullapur Mandal, Hyderabad-37
.......Respondent No.1
Sir

Take notice that the above named petitioner/plaintiff filed an application U/Section 5 of Limitation Act to condone the delay in filing the application under Ord.9 Rule 9 of CPC for restoration of above suit and as you have avoided to take notices in the above I.A., by way of substituted service of notices, the Court was pleased to order this notice and the above I.A.No.1445/2021 stands posted to 11-9-2023 for your notice and counter. Therefore make it to be convenient to present on 11-09-2023 at 10-30 A.M. before the Hon'ble Prl. Junior Civil Judge at Sanga Reddy either in person or through your Advocate to defend and answer the said application. Failing which please note that the matter will be decided in your absence as per records available. Hence this notice

(BY ORDER OF THE COURT)
G.NARASIMHA
Advocate
Address for service: MIG-6083, Phase III, BHEL MAC Society Ramachandrapuram, Sanga Reddy district
(Counsel for petitioner/Plaintiff)

IN THE COURT COURT OF THE HON'BLE ADDL. DISTRICT JUDGE AT YADADRI BHONGIR DIST
I.A.No.139 OF 2020
IN
O.S.No.219 OF 2018

Between:
Sama Prameela
.....Petitioner/Plaintiff
AND
R.Buchi Reddy and others
.....Respondents/Defendants
To,
1. D.Anitha W/o.Dr.Sridhar, Age:62 years,Occ: House hold, R/o.3-6-285,Flat No.309 & 310, Ameer mahal Apartment, Hyderguda.
2. Gundegoni Nagamani W/o.Bala goud, Age:54 years,Occ:House hold, R/o.H.No.16-42,S.K.Nagar, Road No.4 P&T Colony Dilsuk nagar, Hyderabad.
3.Bari Kalander S/o.Bari Shand raiah,Age:49 years,Occ: Business, R/o.H.No.16-11-279, Shafelguda, Malkajgiri, Hyderabad.
.....Respondent/Defendant No. 3,4 & 6

COURT NOTICE

Take notice that the above named petitioner/plaintiff filed the above said suit for partition and separate possession and declaring the reg sale deeds are not binding on the plaintiff of the suit schedule property situated at Yellagiri Village, Choutuppal Mandal, Yadadri Bhongir District regarding the suit schedule property against you and upon hearing the plaintiff the Hon'ble court was pleased to order the service of summons/notice against you by way of this publication and the matter has been posted to 01.09.2023 at 10.30AM for your appearance. Hence you are advised to appear before the Hon'ble court on the said date and time either personally or through your Advocate. Otherwise the matter will be decided against you.

// BY ORDER OF THE HON'BLE COURT//
AKKINEPALLY VASUDEVA RAO
G.NAGENDRAMMA
Advocates,Bhongir.
Cell:9849559840.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL. METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT:: RAJENDRA NAGAR
O.S. NO. 351 OF 2023

Kamala Tiwari & others
.....Plaintiffs
And
The Tahsildar, Rajendra Nagar Mandal, & another
.....Defendants
To,
All Concerned
.....Defendant No.2

Please take notice that, the Plaintiffs has filed the above Suit for Declaration of the Title and Declare the Plaintiff No.1 to 7 are the Legal and Legal representatives of deceased Late Jagmohan Tiwari and the above matter is posted to **08-09-2023 at 10.30 A.M** for appearance of any interested person/s. if, you or any body are interested in the above said Suit to attend the above court on the above said date, otherwise the matter will be heard and decided against you.

// BY ORDER OF THE COURT//
M/s. J. RAJESWAR,
Advocate, M.Com. L.L.M,
H.No. 20-112/A, ROAD NO.4,
SHARADA NAGAR,
RANGA REDDY DISTRICT
PIN: 500060
CELL NO. 9346468920

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE R.R.DISTAT : L.B.NAGAR.
O.S.NO 751 OF 2022

Between:
Guduru Vijaya Laxmi & others
... Plaintiffs
And
Emmadi Sudhir Reddy and others
....Defendants
To,
1. Sripathi Prashanthi, W/o Sridhar Reddy, D/o Govardhan Reddy, Aged 28 Years, Occ. House Wife R/o 16-1-24/377, LCH Saidabad Colony, Hyderabad – 500059 (D6)
2. T. Rameshwar Reddy, S/o Narayan Reddy Aged 63 Years, Occ. Business R/o MIG 6, Uday Nagar Colony, Hyderabad – 500079 (D9)
3. B.Swamy, S/o Venkaiah, Age 50 Years, Occ. Agriculture R/o 9-1- 43/53/1/1, Langer House, Hyderabad (D13)

Please take notice that the above named plaintiffs have filed above petition against you for partition and the Hon'ble Court has posted the same for your appearance on 08.09.2023 as such your required to appear beforethehonourable court in person or by a pleader on **8th day of September 2023** at 10-30 am failing which the case would be decided on merits by the honourable court.

(By order of the court)
M/s. K. RAGHAVAREDDY
ADVOCATES
Ghatkesar, R.R.Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT, TELANGANA STATE.
DISPUTE NO. 46 OF 2023

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FDVT05T-08
VANASTHALIPURAM Branch
...DISPUTANT
AND
MR N RAMESH & Others
...OPPONENTS
To,
1. Ramesh Nenavath, S/o. Jagannath Singh, aged about 50 years, Occ: Sr. Technician, Emp ID: 1320 CSIR Indian Institute of Chemical Technology, Uppal Road, hyd, R/o. H. no. 301, A block, Siri Nilaya Aprt, Mayuri Marg, Begumpet, Hyderabad, Telangana.
2. Suresh Kumar Yata, S/o. Vijaya Nanda Rao Y, aged about 37 years, Occ: WA/B, Emp No.6505, C Stores Plant Nuclear Fuel Complex, R/o. D-T/22, DAE Colony, Near ECIL X Road, ECIL Post, Kapra, Hyderabad, Telangana.
3. Vijaya Laxman Bhilare, S/o. Laxman B, aged about 41 years, Occ; Business, R/o. H. no. 202, Meghdeep Aprts, 2nd Floor, Mayuri Marg, Begumpet, Hyderabad, Telangana.
4. Vishwanath Rao Dokkara, S/o. Keshava Rao D, aged about 58 years, Occ: T/D, Emp NO.5407, C Stores Nuclear Fuel Complex, R/o. H. MNo. 3-3-216, Chappal Bazar, Kachiguda, Himayathnagar, Hyderabad, Telangana.
5. Kanaka Raju Kinthada, S/o. Raju K, aged about 32 years, Occ: WA/A, Emp NO.8482, C Stores Nuclear Fuel Complex, R/o. H. No.5-12-44/A, Flat No.208, Ratna Mangapuram Colony, Housing Board, Moulali, Hyderabad, Telangana.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of Rs. 3,05,528/- You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **05-09-2023** at 12:00 PM filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
B.SRIHARI
ADVOCATE,
HYDERABAD

మాజీ మంత్రి కృష్ణ యాదవ్ రాజీనామా



నవతెలంగాణ-బంజారాహిల్స్

బీఆర్ఎస్ పెత్తందారుల, భూస్వాముల పార్టీగా మారిందని మాజీ మంత్రికృష్ణయాదవ్ విమర్శించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బీసీలకు వ్యతిరేక భావాన్ని చూసి పార్టీ సభ్యత్వానికి రాజీ నామా చేశానని, బీసీలకు జనాభా దామాషా ప్రకా రం ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత తీసుకునేందుకు తాను వైదొలుగుతున్నట్లు ఆయన ప్రకటించారు. స్పష్టమైన నిర్ణయంతో మళ్ళీ ప్రజల ముందుకు వస్తానని తెలిపారు.

బలహీన వర్గాలకు సేవ చేయడమే లక్ష్యం

- పి.విజయరెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడమే లక్ష్యమని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్‌లు అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 (వెంకటేశ్వర నగర్ డివిజన్) పరిధిలోని జహీరా నగర్ చౌరస్తాలో కలిసి కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యాలయాన్ని అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. పలువురు యువ బీఆర్ఎస్ నాయకులు సుమారుగా100 మంది విజయరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఖైరతాబాద్ డీసీసీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనరాజ్ రాథోడ్, ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ ఎస్‌కే షరీఫ్, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నేతలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

అర్హులకు నూతన రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

- సీపీఐ(ఎం) హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్



నవతెలంగాణ-అంబర్‌పేట

అర్హులైన వారందరికీ వెంటనే నూతన రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో అంబర్‌పేట నియోజకవర్గం శనివారం సర్కిల్-6 పౌర సరఫరాల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం)పార్టీ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎంమహేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్క పేద వాడికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, అనేక సంక్షేమ పథకాలకు తెల్ల రేషన్ కార్డుతో ముడిపెడుతూ అనర్హులుగా పేద ప్రజలను అధికారులు ప్రకటిస్తున్నార న్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో ప్రజలు సతమతమవుతున్నారని ప్రభుత్వం ప్రకటించి దళిత, బీసీ, మైనార్టీబంధు వంటి ఇవ్వాలని, భవనిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లో అనేక పథకాలకు తెల్ల రేషన్ కార్డు ముడిపెట్టడం సరికాదన్నారు. ఇప్పటికే రేషన్‌కార్డులలో అనేక సమస్యలు ఉన్నాయని, దరఖాస్తు చేసుకొని ఇప్పటికీ ఆరు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు కార్డు రానివారికి వెంటనే అందజే యా లన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పేదల ఆకలి బాధను గుర్తించి రేషన్ కార్డు మంజూరు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున సమీకరణ చేసి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఈ సందర్భంగా ఇన్‌చార్జి సూపరింటెండెంట్ వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ అంబర్ పేట్ జోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి.సుబ్బారావు, ఎల్. సోమయ్య షబానా, ఎండి అఖిల్, కే. రమేష్, సి మల్లేష్, వరలక్ష్మి, బస్తీ నాయకులు రఘు నాయక్ ,వై.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కార్మికులందరికీ వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వెంగళరావునగర్ డివిజన్ మున్సిపల్ శానిటేషన్‌లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, యూసఫ్ గూడా సర్కిల్ ఆఫీస్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నా రెండవ రోజుకు చేరింది. 2014లో ముఖ్య మంత్రి కెసిఆర్ ఇచ్చిన కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేస్తా అని చెప్పిన మాట నిలబెట్టుకో వాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ చేసేవరకు పోరాడుతామని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాపర్తి అశోక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన తరగ తుల వారు మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్‌గా చాలా మంది పని చేస్తున్నారని, రోడ్డు మీద చెత్త దుమ్ము ధూళి వల్ల ఆరోగ్యం దెబ్బతిని అనారోగ్యం పాలు అవుతున్నారు. 50 సంవత్సరాలకే 100 సంవత్సరాల జీవితాన్ని కోల్పోతున్నారన్నారు.ప్రభుత్వ వాళ్లం దరిని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆరోగ్య భీమా, కనీస వేతనం 24000 అమలు చేయాలని డిమాం డ్ చేశారు. లేని యెడల మున్సిపల్ కార్మికులందరూ ప్రగతి భవన్ ఎదుట నిరసన, ధర్నా, తెలియజేస్తామని, కార్మిక ఐక్య పోరా టాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ గిరి, రవి శంకర్, సంతోష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఆశలకు ఫిక్స్‌డ్ వేతనాలివ్వాలి

- సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్



నవతెలంగాణ-అడిక్‌మెట్

ఆశా వర్కర్లకు పనికి తగ్గ సమాన వేతనం రూ.18,000/- ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు నగర కార్యాలయం గోల్కొండ చౌరస్తా నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, సీఐటీయూ గ్రేటర్ హైదరా బాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ హాజరై మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకను గుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి అని డిమాండ్ చేశారు. టీబీ, కంటి వెలుగు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఆశాలకు పని భారం తగ్గించాలని, జాబ్ చార్టన్ను విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ లో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి. యాదమ్మ ఎం.అనిత ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సిఐటియు నగర నాయకులు కె.అజయ్ బాబు, జి. రాములు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం



- విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని మహెూద్యమంగా చేపట్టి నిర్వహిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ బాలికల కళాశాల ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో హరితహారం కార్యక్రమం చేపట్టారని, దీనిలో భాగంగా అడవుల పునరుద్దరణ, పెద్ద ఎత్తున మొక్కలను నాటడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గడిచిన 9 సంవత్సరాలలో 7.7 శాతం పచ్చదనాన్ని పెంపొందించడం జరిగిందని, మొక్కల పెంపకం కోసం ప్రతి గ్రామానికి ఒక నర్సరీ, పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పారేస్టల నిర్మాణం, రహదారుల వెంట పెద్ద సంఖ్యలో మొక్క లను నాటడం వంటి అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్స్ సక్రమంగా లేవని పేర్కొనగా, నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ శంకర్, హార్టికల్చర్ డీడీ రాజ్ కుమార్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ ఉజ్వల్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరికృష్ణ, నాయకులు నలిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై చర్యలెందుకు తీసుకోరు ?

-సోషల్ డెమోక్రటిక్స్ ఫోరం



నవతెలంగాణ-బంజారాహిల్స్

అవినీతి జరిగిందని కేంద్ర ప్రభుత్వం మం త్రు లు ప్రధాన మంత్రితో పాటు కాగ్ కూడా ఇటీవలే విడుదల చేసిన నివేదికలో వెల్లడించిన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని సోషల్ డెమోక్రటిక్స్ ఫోరం కన్వీనర్ ఆకునూరి మురళి ఐఏ ఎస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన ప్రశ్ని ంచారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడారు. అవినీతి ఎంత జరిగినా సాధారణ మాన వులపైనే చర్యలు తీసుకుంటారని, బడాబా బులపై ఏఒక్కరూ చర్యలు ఉండవని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వాలు చో ద్యం చూస్తున్నాయ అంటూ ప్రశ్నించారు. వారి ఉనికిని అలాగే ఆస్తులను కాపాడుకోవడం కోసం ప్రభుత్వ సంస్థలను పావుగా వాడుకోవడం సమంజసం కాదన్నారు. వ్యవస్థలో ఇటువంటి విధానం రూపుమాపాలంటే నూతన ప్రభుత్వాలను ఎన్నుకోవడం ఒకటే మార్గమని ఫోరం నాయకులు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ఫీజుల బకాయిల వెంటనే విడుదల చేయాలి



- గురుకుల పాఠశాలలకు హాస్టల్‌లు నిర్మించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వ భూములు అమ్మకుండా గురుకుల పాఠశాలలు హాస్టల్‌లు నిర్మించాలని, పెండింగ్‌ల ఉన్న ఐదు వేల కోట్ల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఇంద్ర పార్క్‌ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలు ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీసిందని, కేంద్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లు గ్రాంటు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఇంజి నీరింగ్ లో 35 వేల కంటే ఎక్కువ యున్న ఫీజులను కట్టే ఆర్థికస్తోమత లేక, అప్పులు పుట్టక వేలాది మంది బీసీ విద్యార్థులు చదువు మానుకుంటున్నారు. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారన్నారు. మైనార్టీ ముస్లింలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ జీఓను జారీచేశారని, కాని బీసీలు ఉద్యమాలు చేస్తుంటే కూడా విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదని, ఇది అన్యాయం అని ప్రశ్నించారు. ఈ ధర్నాలో వేముల రామకృష్ణ, గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, సుధాకర్, నీల వెంకటేష్, అంజి, నందగోపాల్, పగిళ్ళ సతీశ్, రాజ్ కుమార్, భాస్కర్ ప్రజాపతి, రామ్ దేవ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైస్‌బ్రాన్ ఆయిల్ మ్యాజిక్‌తో జీవితాన్ని పునరుద్ధరించుకోండి

- ఫ్రీడం ఆయిల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర్ రెడ్డి





నవతెలంగాణ- జూబ్లీహిల్స్

నేటి వేగవంతమైన ప్రపంచంలో, సమతుల్య, ఆరోగ్య స్పృహతో కూడిన జీవనశైలి అత్యంత కీలకంగా మారిందని, మన ఆరోగ్య పరంగా మనం చేసుకునే ప్రతి ఎంపిక కీలక పాత్ర పోషిస్తుందని ఫ్రీడం ఆయిల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. వంట నూనె ఎంపిక అనేది మొత్తం ఆరోగ్యం , శక్తిని గణనీయంగా ప్రభావితం చేసే కీలక నిర్ణయంగా నిలుస్తుందని. రైస్ బ్రాన్ ఆయిల్ ఒక అద్భుతమైన ఎం పికగా ఉద్భవించిందని, ఇది సంభావ్య ఆరోగ్య ప్రయో జనాలను పాక శాస్త్ర రంగంలో అసాధారణమైన వైవిధ్య తను తీసుకువస్తుందని ఆయన అన్నారు. రైస్ బ్రాన్ ఆ యిల్ బియ్యం గింజలపై పొర నుండి తీసు కుంటారని, రైస్‌బ్రాన్ ఆయిల్ గుండె-ఆరో గ్యపరంగా సాంప్రదాయ వంట నూనెలకు ప్రత్యామ్నా యంగా ఆకర్షిస్తోంది. రైస్ బ్రాన్ ఆయిల్‌లో గామాఒరైజ నల్ వంటి యాంటీ ఆక్సి డెంట్లు సమృద్ధిగా ఉంటాయ న్నారు. పఫ్-మఫ్‌లు 1:1 నిష్పత్తితో దాని సమతుల్య కొవ్వు ప్రొఫైల్, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రా ల్‌ను నిర్వహిస్తుందని ఆ సామర్థ్యం రోజువారీ ఆహారప రంగా గొప్ప ఆరోగ్యకరమైన ఎంపికగా నిలుస్తుం న్నారు. అధిక స్మోక్ పాయిం ట్‌తో, సాటింగ్, ఫ్రై యింగ్, బేకింగ్‌తో సహా అనేక రకాల వంట పద్ధతు లకు ఇది బాగా సరిపో తుంది. దీని సూక్ష్మమైన రుచి ప్రొఫైల్ స్వాభావిక అభిరు చులను అధిగమించకుండా వంటల ను మెరు గుపరచడానికి అనుమతిస్తుం దన్నారు. ఫీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ కేవలం రుచికరమైన వంటలకు అవసరమైనది మాత్ర మే కాకుండా, ఆరోగ్య స్పృహ కలి గిన వినియోగదారులకు విశ్వస నీయ మిత్రుడిగా మారింది. ఉత్పత్తి శ్రేష్ఠతకు మించి, బ్రాండ్ దాని పోషక విలువలు, సహజ యాంటీ ఆక్సిడెంట్‌లను సంరక్షించడానికి, దాని నూనెను శ్రద్ధగా పరిశీలించి మరీ ఎంపిక చేయటం తో పాటుగా ఉత్పత్తి చేస్తుందన్నారు. విలువైన పరిజ్ఞానం, వనరులను అం దించడం ద్వారా, వినియోగదారులకు తగిన సమాచారం ఆరోగ్య-కేంద్రీకృత ఎంపికలను చేయడానికి కృషి చేస్తామని, అంతి మంగా ఆరోగ్య కరమైన, మరింత శక్తి వంతమైన జీవ నశైలికి తోడ్పడుతున్నట్లు ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో మైనారిటీల మనుగడ ప్రశ్నార్థకమే

- ఆల్ ఇండియా క్రిస్టియన్స్ ఫెడరేషన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

కేంద్ర ప్రభుత్వం విధానాలతో దేశంలో మైనార్టీలు మనగడ ప్రశ్నార్థకంగా మారుతుందని అదే విధంగా అనుసరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంలో కూడా మైనారిటీలకు ఎటువంటి రాజకీ య భరోసా లేకుండా చేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం ఒక్క సీటు కేటాయించకపోవడం వివక్షకు నిదర్శనమని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరే షన్ అధ్యక్షులు విజయరాజు గద్దపాటి పేర్కొన్నారు. శనివారం సోమాజిగూడ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఆలిండియా క్రైస్తవ సంఘాల అందరి పక్షాన ప్రభుత్వా లను, ఎన్నికల్లో ఏర్పాటు చేసే ప్రభుత్వాలను తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజకీయంగా తమకు ప్రాధాన్యత ఇవ్వని పార్టీ లకు రాబోయే ఎన్నికల్లో తమ సహకారం అందించేది లేదని హెచ్చరించారు.

ప్రతీకార విష రాజకీయాల చర్యలతోనే మణిపూర్‌లో హింస

- భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి అనీ రాజా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీజేపీ డబల్ ఇంజిన్ సర్కార్ హేనీకరమైన, ప్రతీకార, విభజన విష రాజకీయాల చర్యలతోనే మణిపూర్‌లో హింస చెలరేగుతుందని, ఇది ఖచ్చితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయోజిత హింస అని భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి అనీ రాజా ఆరోపించారు. శనివారం హిమయత్‌నగర్, అమృత ఎస్టేట్స్‌లోని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యాలయంలో మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అధ్యక్షత వహించగా అనీ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్ లో బీజేపీ ప్రభుత్వం ప్రజల ప్రజాస్వామిక హక్కులను అణిచివేసే ప్రయత్నం చేస్తూ తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టి హింసాకాండ ప్రోత్సహిస్తుందని, దాదాపు నాలుగు నెలలుగా కొనసాగుతున్న హింసను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం మణిపూర్ అసమర్థ బీజేపీ సర్కార్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ హయాంలోనే మహిళలపై అఘాయిత్యాలు అంతు లేకుండా పెరిగాయని, బెటి బచావో..బేటి పడవో నినాదం అలాగే మిగిలిపోయిందని, మహిళలకు భద్రత, లింగ వివక్షత, మహిళలకు సమాన హక్కుల కోసం పోరాటాలు తీవ్రతరం చేయాలని అనీ రాజా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ కార్యదర్శి కె.రజని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి, సహాయ కార్యదర్శి ముడుపు నలినిరెడ్డి, ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శి ప్రమీద, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండి జంగమ్మ, కార్యవర్గ సభ్యులు మంచల రమాదేవి, మమిండ్ల సాంబలక్ష్మి, గిరిజ, మంజుల, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో ఎం.ఎన్.జేలో అన్నదానం



నవతెలంగాణ- సిటీబ్యూరో

టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారత్ కే అన్మోల్ అవార్డు గ్రహీత డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో శనివారం ఎం.ఎన్. జే. క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో యధావిధిగా సుమారు 650 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ప్రతి నెల నాలుగుసార్లు క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం చేయడం తనకు చాలా సంతోషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, ఖాలీద్ అహ్మద్, వైదీక్ శాస్త్ర, బొల్లిగిద్ద శంకర్, ముఖీం ఖురేషి, ఆసుపత్రి అధ్యక్షులు అరుణ్ జ్యోతి, కార్యదర్శి శివకుమార్, సభ్యులు శేఖర్, నాలుగో తరగతి యూనియన్ నాయకులు, తదితరవులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరువెంకటేశ్ అన్నారు. శనివారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులకు అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు, అనంతరం ప్రేమ్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా నిర్మించిన రోడ్డులో నీరు నిలుస్తుండడంతో అధికారులకి సమస్యను వివరించి త్వరితగతిన సమస్యని పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రేమ్‌నగర్‌లో కోట్లతో నూతన సీసీ రోడ్లు నూతన డ్రయినేజీ లైన్లు నూతన మంచినీటి పైపులేన్లు వేశామని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ప్రజల అవసరాల మేరకు ఇంకా అవసరమైన చోటా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా మన్నారు. కార్పొ రేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో అంబర్‌పేట డివిజన్‌నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈ రఘు, ఏఈ విశ్వజిత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, రమేష్, బీఆర్ఎస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు యాసీన్, మహేష్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాదరణతో వేగంగా విస్తరిస్తున్న 'ఆమ్‌ఆద్మీ'



- రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి.సుధాకర్

నవతెలంగాణ-అడిక్‌మెట్

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అందిస్తున్న అవినీతి రహిత పాలనా, మత సామరస్యంతో కూడిన శాంతియుత జీవనం, సరసమైన ఖర్చుతో మెరుగైన జీవనం వంటి చూసి తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు ఆదరిస్తున్నారని. అద్భుతమైన ప్రజాదరణతో తెలంగాణలో ఆమ్‌ఆద్మీపార్టీ వేగంగా విస్తరిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. బాగ్‌లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆప్ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు, సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గం డా. హరి చరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావే శానికి డాక్టర్ దిడ్డి సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 20,000 లీటర్ల వరకు ఉచిత తాగునీరు అనే నాలుగు అంశాలు సామాన్యులకు ప్రసిద్ధి చెందాయని, వీటిని ఆప్ పాలిత రాష్ట్రాల్లో ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో నిర్మాణాత్మకంగా అందిస్తున్నామన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు నోరువిప్పారని, కేవలం తమ విష రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య వర్గ విభేదాలు సృష్టిం చేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ ప్రయత్నాలను ప్రజలు తమ ఓటు ద్వారా అడ్డుకోవాలని అయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది ఆశావహులు ఆప్ తరపున పోటీ చేసేందుకు సంప్రదిస్తున్నారని, తెలంగాణలో బీఆర్ఎస్ ను మట్టికరిపించి ఆప్ విజయపథంలో దూసుకుపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు సాల్మన్ రాజ్, మహమ్మద్ మజీద్, బుర్ర రాము గౌడ్, పాండురంగ రావు, టి. రాకేష్ సింగ్, విజయ్, ప్రవీణ్, ఆర్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విశ్వకర్మలకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని గోషామహల్ నియోజకవర్గం బీసీసెల్ ఉపాధ్యక్షులు శేఖర్‌చారి అన్నారు. శనివారం సుల్తాన్ బజార్ లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రూ.10 లక్షల మంది విశ్వకర్మలు ఉన్నారన్నారు. విశ్వకర్మల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోషామహల్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో విశ్వకర్మలు ఉన్నారని, విశ్వ కర్మలకుఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన 'క్యాస్టల్ టౌన్' విద్యార్థులు



నవతెలంగాణ-దుండిగల్

జాతీయస్థాయి పోటీలకు షూటింగ్ బాల్ లో హైదరాబాద్ జిల్లా క్యాస్టల్ టౌన్ హై స్కూల్ రాజీవ్ నగర్ విద్యార్థులు ఎంపికయ్యారు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు అభిలాష్, 8వ తరగతి చదువుతున్న వార్షిత ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని స్కూల్ యాజమాన్యం భ్రమరాంబిక ప్రసాద్, మురళి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో ఈ నెల 20న జరిగిన రాష్ట్రస్థాయి బాల బాలికల హైదరాబాద్ జిల్లా షూటింగ్ బాల్ పోటీలలో తమ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం హర్షనీయమని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ సిహెచ్ ఐలయ్య మాట్లాడుతూ అర్హత సాధించిన విద్యార్థులు అభిలాష్, వార్షిత అక్టోబర్ నెల 6,7,8 తేదీలలో రాజస్థాన్ లోని జైపూర్ పట్టణంలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన అభిలాష్ , వార్షితలను స్కూలు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



ఆయుర్వేద వైద్యంతో రోగాలు నయం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్


ఆయుర్వేదంతో ఎన్నో రోగాలు నయమవుతాయని కింగ్ కోఠి ఆయుర్వేద పాలి క్లినిక్ వైద్యులు డాక్టర్ బి రాందాస్ తెలిపారు. శనివారం రామకోఠిలో ఉచితంగా మాన్ సూన్ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై చీటింగ్ కేసు నమోదు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

హుజురాబాద్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై స్థానికుల ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేసిన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలి పిన వివరాలు ప్రకారం, డబల్‌బెడ రూమ్ దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించటానికి వివిధ జిల్లాల నుంచి రెవెన్యూ సిబ్బందిని, హైదరాబాద్ సిటీలోని బోంబండకు ప్రభుత్వం కేటాయించింది. దరఖాస్తు చేసుకున్నవారు వివరాలను వెరిఫై చేయటానికి ప్రభుత్వ అధికారి నువ్వు నావత్ రవిని బోరబండ డివిజన్‌కు కేటాయించారు. గత రెండు రోజులుగా జీహెచ్ఎంసీ, యూసఫ్ గూడా సర్కిల్‌లో వెరిఫికేషన్ నిమిత్తం మహమ్మద్ ఫిరోజ్‌ఖాన్ , మునీర్, షబానాబేగం లతోపాటు మరో 20 నుంచి30 మంది వద్ద డబల్ బెడ్ రూములు వెరిఫికషన్ నిమిత్తం రూ.500 నుంచి రూ.5వేల వరకు వసూలు చేసినట్లు, అదేవిధంగా డబ్బులు ఇవ్వకపోతే ఇండ్లు క్యాన్సిల్ చేస్తానని బెదిరించినట్లు బాధితులు తెలిపారు. బాధితులు వెంటనే బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని హుజూరాబాద్ ఆర్ఐపైన చీటింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోరబండ సీఐ కామల్ల రవికుమార్ తెలియజేశారు.



సమాజ మార్పునకు

సంకల్ప కళాశాల యాజమాన్యం కృషి

- విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికే సంకల్ప సభలు
- యద్మ మాధవరెడ్డి సామాజిక కార్యక్రమాలే ఆదర్శంగా..



నవతెలంగాణ-బడంగ్‌పేట్

విద్యార్థి అనే పదానికి అర్థం విద్యను అభ్యసించటం. విద్యార్థులకు విద్యతో పాటు వారి ప్రతిభ, మానవతా విలువలను పెంచటం నేటి సమాజంలో అవసరం. కానీ ప్రస్తుత కాలంలో విద్య అంటే కేవలం తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమైంది. నేటి విద్యార్థులకు తరగతి పుస్తకాల జ్ఞానమే కాకుండా వారి నైపుణ్యాని వెలికి తీయటమే సంకల్ప జూనియర్ కళాశాల ముఖ్య ఉద్దేశం. దీని కోసమే తమ కళాశాలలో సంకల్ప సభలు నిర్వహించటం జరుగుతుందని యజమాన్యం పేర్కొంది. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గుడలో ఈ కళాశాల ఉంది.

సంకల్ప సభల ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి సహకరిస్తుందని యజమాన్యం తెలిపింది. నేటి విద్యా సంస్థలు విద్యార్థులు కేవలం తరగతి పుస్తకాల ప్రతిభ తప్ప ఇతర నైపుణ్యంను బయటకు తీయటం లేదని.. కానీ తమ కళాశాలలో వందే మాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు యద్మ మాధవ రెడ్డి చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను





ఆదర్శంగా తీసుకొని ప్రతీ శనివారం ఈ సంకల్ప సభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సభల ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు ఏదో ఒక రంగంలో ప్రతిభ ఉంటుందని, వారిలోని సృజనాత్మకతను వెలికతీసేం దుకు ఈ సభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. సభలో విద్యార్థులు వారికి తెలిసిన ఏదైన ఒక ప్రతిభను ప్రదర్శించవచ్చని చెప్పారు. ఉదహారణకు పాటలు పాడటం, నత్యం చేయటం, ఉపన్యాసం ఇవ్వటం, సభ నిర్వహణ, సంగీత ప్రదర్శన, వివిధ దేశాల విషయాలను,తల్లి దండ్రుల ప్రాముఖ్యతను,పాదపూజ చేయటం, మానవ విలువలు, గురువుల ప్రాముఖ్యతను చర్చించటం జరుగుతుందని తెలిపారు. సంకల్ప సభలు నిర్వహించటం వల్ల తమ కళాశాలలో విద్యార్థుల విద్యతో పాటు ఇతర నైపుణ్యం వెలికి తీయటం,వారి మనోధైర్యం పెరుగుతుందనిసంకల్ప జూనియర్ కళాశాల యజమాన్యం పేర్కొంటుంది.

సంకల్ప సభలు నిర్వహించటం వలన జరిగే లాభాలు.....1. అక్షరవణం స్థాపించి వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు యద్మ మాధవ రెడ్డితో పాటు శ్రీపతి రెడ్డి, వివేకానంద,రవీందర్ లు ఇచ్చిన అమూల్యమైన సలహాలను, ప్రోత్సాహంతో ఈ సంకల్ప సభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. 2. ఈ సభల్లో ఉపాధ్యాయులు ఉండరు విద్యార్థులే స్వయంగా ఈ సభలు నిర్వహించుకుంటారు. సభ ప్రారంభం నుంచి విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసి సభ ముగించే వరకు విద్యార్థులదే భాధ్యత. 3. ఇంటర్మీడయట్‌లో కళాశాలలో మొక్కలు నాటి పెంచటం వలన ప్రత్యేక అనుభవం కల్గుతుంది. పుస్తకాలు చదువటం వలన ఈ సమాజంలో ఒక మనిషిగా ఎలా జీవించాలి, దేశం యొక్క గొప్ప తనం,సమాజం పట్ల గౌరవం ఇలా అనేక మంచి అలవాట్లు స్వయంగా చదువుతూ ఇతర విద్యార్థులతో పంచుకుంటారు. అన్నింటి కంటే గొప్ప కార్యక్రమం విద్యార్థులు ఇతరులతో ఎలా మాట్లాడటం,ఒక విషయంపై అనర్గళంగా మాట్లాడటం, వేదికపై ఎలాంటి భయం లేకుండా మనసులో ఉన్న ఆలోచనను ఇతరులతో పంచుకోవటం ఇలా అనేక విషయాలపై పూర్తిగా అవగాహన కలుగుతుందని యజమాన్యం తెలిపింది.















ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

- బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీరాములు



నవతెలంగాణ-చైతన్యపురి

రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుం టున్నారని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీరా ములు అన్నారు. శనివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో రాష్ట్రం ఎంతో అభివద్ధి సాధించిందన్నారు. ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా ఉండడంతో ప్రజల సమస్యలను అలవోకగా అర్థం చేసుకొని ప్రతీ సమస్యను పరిష్కారం చేశారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాలు తీసుకువచ్చి ప్రతీ పేదవాడికి అందే విధంగా ప్రభుత్వం ఎంతో కషి చేసిందన్నారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, నాణ్యమైన విత్తనాలు అందించి రైతును రాజుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కింది అన్నారు. దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బంధులతో అన్ని వర్గాల ప్రజలకు ఆసరగా ఉన్నారు కేసీఆర్ అని తెలిపారు. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లాంటి పథకాలతో ఆడపిల్లని కన్న తల్లిదండ్రుల ముఖంలో చిరునవ్వు విరిసిందన్నారు. విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలో సమస్యలు లేకుండా తీర్చిదిద్దారని తెలిపారు.

వయోజనులు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి..

- జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ టి వెంకన్న



నవతెలంగాణ - ధూల్‌పేట్

ఓటు హక్కు వినియోగించుకునేందుకు 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్, చార్మినార్ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి వెంకన్న సూచించారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం సందర్భంగా శనివారం జోనల్ కమిషనర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలోని పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఓ పోలింగ్ కేంద్రంలో కొనసాగుతున్న నమోదు కార్యక్రమంపై చార్మినార్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డిడి నాయక్‌తో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ నమోదు పరిశీలన కార్యక్రమం కొనసాగుతున్నదన్నారు. ఇప్పటికే ఓటర్లుగా తమ పేరు నమోదు చేసుకున్నవారు మరోసారి ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలన్నారు. ఓటర్ ఐడి కార్డ్ లో ఏమైనా తప్పులు ఉన్నవారు స్థానిక పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న బీఎల్ఓలను సంప్రదించి సవరించుకోవాలన్నారు. ఈ ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నెల 27వ తేదీ, సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





దివంగత సాయన్న దారిలో లాస్య నందిత

- కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి బరిలోకి సాయన్న కూతురు
- తండ్రి ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు..

వయసులో చిన్నది.. ఆలోచనలో పెద్ద మనసున్నది.. ఎదుటి వారి కష్టాలు తన కష్టాలుగా భావించే పేదవాళ్లను ప్రేమించే వ్యక్తి ఆమె.. ఆమె బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గం అభ్యర్థి లాస్య నందిత.



నవతెలంగాణ-కంటోన్మెంట్

లాస్య నందిత 1986లో హైదరాబాద్ అశోక్‌నగర్ ప్రాంతంలో పుట్టి పెరిగింది. ఆమె పుట్టే సమయానికే ఆమె తండ్రి, దివంగత నేత సాయన్న రాజకీయాల్లో ఉన్నారు. లాస్య నందిత సికింద్రాబాద్ సెంటెన్స్ స్కూల్‌లో 10వ తరగతి వరకు చదివి నారాయణ కాలేజీలో ఇంటర్ ఆ తర్వాత మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ లో బీటెక్ చేసింది. ఆయన నాయకత్వ శైలిని లాస్య నందిత చిన్నప్పటి నుంచి లాస్య గమనిస్తుండేది. ఈ క్రమంలో అనూహ్య పరిస్థితుల్లో రాజకీయ రంగప్రవేశం ప్రవేశం చేసింది. ఆమె తన తండ్రి సాయన్న ఆదేశంతో 2015లో జరిగిన కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో నాలుగో వార్డు (పికెట్) నుంచి పోటీ చేశాను. కానీ, అతికొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయింది.కొంత బాధ పడింది. ప్రజా జీవి తంలో ఇవన్నీ మామూలేనని ఆమె తండ్రి ఓదార్చారు. అనంతరం జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కవాడిగూడ నుండి కార్పొరేటర్‌గా లాస్య నందిత గెలుపొందారు. నిత్యం జనం మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించారు. కానీ, 2021లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమెకు ఓటమి ఎదురైంది.

తండ్రి సాయన్న ఆశయ సాధనకు పనిచేస్తా : లాస్య నందిత

లాస్య నందిత మాట్లాడుతూ 'జీవితంలో తండ్రి సాయన్నను ఆదర్శంగా తీసుకున్నాను. కంటోన్మెంట్



రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాను. అయితే నాన్న మరణం నన్ను తీవ్రంగా కుంగదీసింది. వ్యక్తిగత జీవితంలో రాజకీయాల్లో ఆయనే నా తొలి గురువు. ఇన్నేళ్లు ఆ మహావక్షం నీడలో ఉన్నాను, ఇప్పుడు, ఆయన స్ఫూర్తితో అడుగులు వేస్తున్నాను.

1984 నుంచి నాన్న రాజకీయాల్లో ఉన్నారు.. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రజాజీవితం ఆయ నది. నిత్యం జనంతో మమేకం అయ్యేవారు. జయాపజయాలకు అతీతంగా పనిచేశారు. ఎప్పుడూ బయటే ఉండేవారు. నా చిన్నతనంలో నాన్నతో ఓ పది నిమిషాలు మాట్లాడినా అపురూపంగా అనిపించేది. అలాంటిది ఆయన చివరి దశలో ప్రతిక్షణం నాన్న సమక్షంలో గడపడం చాలా సంతృప్తినిచ్చింది. మేము ముగ్గురం ఆడపిల్లలం. నేనే చిన్నదాన్ని దీంతో నా మీద పీసరంత ప్రేమ ఎక్కువగానే చూపేవారు. మా అక్క పిల్లలను ఎంతగానో ప్రేమించేవారు. ఖాళీ దొరికినప్పుడల్లా వాళ్లతో కాలక్షేపం చేసేవారు. నాన్న బంధాల మనిషి. స్నేహితులను, కార్యకర్తల్ని ప్రాణంకంటే మిన్నగా భావిం చేవారు. అందరినీ కలుపుకొనిపోయే మనస్తత్వం. ప్రతి ఒక్కర్నీ పేరు పెట్టి పిలిచేవాడు. నాయ కుడు కన్నతండ్రిలా వ్యవహరించాలని తరచూ చెప్పేవారు. ఎన్నికల్లో రాజకీయాలు... ఆ తరువాత ప్రజ లందరూ ఒక్కటే.. అభివద్ధి అజెండా కావాలని అనేవారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై నమ్మకంతో కంటో న్మెంట్ సీటును కేటాయించారు. తండ్రి సాయన్న పైన ఉన్న అభిమానం, తాను చేసిన కషి, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల నా విజయానికి దోహద పడతాయి. తాను గెలిస్తే అనేక అభివృద్ధి కార్య క్రమాలను చేపడ తాను. కంటోన్మెంట్‌కు ఎంతో చేయాలని తన తండ్రి సాయన్న తపన పడుతుండేవారు.. ఆయన ఆశయ సాధన కోసమే పని చేస్తాను. కార్యకర్తలు మం త్రులు మద్దతు కూడా తనకు మెం డుగా ఉంది. అవన్నీ కూడా తన విజయానికి సహకరిస్తాయి' అని ఆమె ఈ సందర్భంగా ఆశా భావం వ్యక్తం చేశారు.









దళిత బంధుతో
దళితుల జీవితాల్లో వెలుగులు

- బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ ఉపాధ్యక్షుడు జగన్.



నవతెలంగాణ- చైతన్యపురి

దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ ఉపాధ్యక్షుడు ముచ్చింతల జగన్ అన్నారు. శనివారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశంలో ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. ఈ పథకంతో దళితులు ఎంతగానో అభివృద్ధి చెంది మరి కొంత మందికి ఉపాధి ఇచ్చే స్థాయికి ఎదిగారన్నారు. నేరుగా లబ్దిదారుడి ఖాతాలో రూ .10 లక్షలు జమ అవడంతో ఇష్టమున్న వ్యాపారాన్ని చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు దళితులను ఓటు బ్యాంకు గానే పరిగణించారే తప్ప, దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. ఏ మారుమూల పల్లెకు వెళ్లినా దళిత బంధు ద్వారా వచ్చిన డబ్బుతో ట్రాక్టరు, జేసీబీ, పాల కేంద్రాలు, సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నవి కనిపిస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దారని అన్నారు. మంత్రి దూర దృష్టి వల్ల నియోజకవర్గంలో ఎన్నో కంపెనీలు తీసుక రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి లభించింది అన్నారు.

హైదరాబాద్ ట్రాజరీ డిప్యూటీ డైరెక్టర్‌గా జి.వసుంధర

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర గణాంకశాఖ ఉప సంచాలకులు జి.వసుంధర హైదరాబాద్ జిల్లా గణంక శాఖ ఉపసంచాలకులు (అర్బన్)గా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఎయిరిండియా విమానాల్లో భద్రత లోపాలు



న్యూఢిల్లీ : టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియాలో భద్రత లోపాలను గుర్తించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) వెల్లడించింది. ఇద్దరు సభ్యుల తనిఖీ బృందం అంతర్గత భద్రతా ఆడిట్‌లలో లోపాలను గుర్తించింది. జూలై 25- 26 తేదీల్లో హర్యానాలోని గురుగ్రామ్‌లోని ఎయిరిండియా కార్యాలయ తనిఖీల్లో ఇవి బయటపడ్డాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోందని డిజిసిఎ డైరెక్టర్ జనరల్ విక్రమ్ దేవ్ దత్ తెలిపారు. 13 సేఫ్టీ పాయింట్ల తనిఖీల్లో మొత్తం 13 కేసుల్లో ఎయిర్‌లైన్ తప్పుడు నివేదికలు సమర్పించిందని సమాచారం. సాధారణ భద్రతా నిబంధనలకు లోబడే తమ విధానాలున్నాయని ఎయిరిండియా పేర్కొంది.

రెండు నెలల కనిష్టానికి విదేశీ మారకం నిల్వలు

ముంబయి : గత ఆరు మాసాల్లో ఎప్పుడూ లేని విధంగా భారత విదేశీ మారకం నిల్వల్లో భారీగా తగ్గుదల చోటు చేసుకుంది. ఆగస్టు 18తో ముగిసిన వారంలో ఫారెక్స్ నిల్వలు 7.3 బిలియన్ డాలర్ల మేర క్షీణించి 594.888 బిలియన్లుగా ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. ఒకే వారంలో ఇంతగా తగ్గడం ఆరు నెలల తర్వాత ఇదే తొలిసారి. దీంతో రెండు మాసాల కనిష్టానికి మారకం నిల్వలు పడిపోయాయి. రూపాయి క్షీణతను అడ్డుకునేందుకు డాలర్లను విక్రయించడంతో నిల్వలు తగ్గాయని ఫారెక్స్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

రూ.750 కోట్ల ఆదాయం లక్ష్యం

- లింకన్ ఫార్మాస్యూటికల్స్ వెల్లడి

LPL LINCOLN PHARMACEUTICALS LTD. HEALTHCARE FOR ALL

హైదరాబాద్: వచ్చే 2026 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.750 కోట్ల ఆదాయాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు లింకన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ తెలిపింది. నికర రుణ రహిత హోదాలను కొనసాగిస్తూనే ఆదాయం, లాభాల్లో మెరుగైన ప్రగతిని కనబర్చాలని నిర్దేశించుకున్నట్లు పేర్కొంది. తొలిసారిగా రూ. 1000 కోట్లకు పైగా మార్కెట్ కేపిటలైజేషన్ సాధించినట్లు వెల్లడించింది. ఆగస్టు 25న ఈ కంపెనీ షేరు రూ.479.50 వద్ద ముగిసింది. గడచిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.500 కోట్లకు పైగా రెవెన్యూ, రూ.100 కోట్లకు పైగా పన్నుకు ముందు లాభాలు నమోదు చేసినట్లు పేర్కొంది.

2047 నాటికి 23 కోట్ల ఇళ్లు అవసరం

- రూ.500 లక్షల కోట్లకు రియల్ ఎస్టేట్
- నారెడ్కో- నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్



హైదరాబాద్ : భారత రియాల్టీ రంగం 2047 నాటికి 5.83 ట్రిలియన్ డాలర్ల విలువకు చేరొచ్చని నైట్ ఫ్రాంక్, నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) సంయుక్తంగా అంచనా వేశాయి. ఇది రూపాయి కరెన్సీలో రూ.480 లక్షల కోట్లకు సమానం. ప్రస్తుతం జీడిపిలో ఈ రంగం 7.3 శాతం వాటాను కలిగి ఉండగా.. 15.50 శాతానికి చేరొచ్చని అంచనా వేసింది. శనివారం హైదరాబాద్‌లో నైట్‌ఫ్రాంక్- నారెడ్కో రూపొందించిన విజన్ 2027 రిపోర్ట్‌ను భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, నార్కెడ్కో ప్రెసిడెంట్ రాజన్ బందెల్కర్, నైట్‌ఫ్రాంక్ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గులామ్ జియా, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నివేదిక ప్రకారం.. రియల్ ఎస్టేట్ రంగంలో నివాస సెగ్మెంట్‌కు అధిక వాటా ఉంటుంది. 2047 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 33-40 ట్రిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని అంచనా. రాబోయే 25 సంవత్సరాలలో దేశంలో 23 కోట్ల ఇళ్ల అవసరముండొచ్చు. 2047 నాటికి భారత రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 12 రెట్లు పెరగొచ్చు. ఆఫీస్ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 473 బిలియన్ డాలర్లకు పెరగనుంది. గతేడాది ఇది 40 బిలియన్ డాలర్లుగానే ఉంది.

బ్రిబ్‌కో కంపెనీపై ఈడీ దాడులు

- రూ.12 కోట్ల విలువైన నగలు, నగదు స్వాధీనం
- రూ.800 కోట్ల మేర వ్యాపారంలో అవకతవకలు గుర్తింపు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

నగరంలోని బ్రిబ్‌కో కంపెనీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మెరుపుదాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో బ్రిబ్‌కో కంపెనీ యాజమాన్యం నివాస గృహాల నుంచి రూ.12 కోట్ల విలువైన నగదు, బంగారు నగలను స్వాధీనపర్చుకున్నారు. అంతేగాక, రూ. 800 కోట్ల మేరకు వ్యాపార లావాదేవీల్లో అక్రమాలు జరిగినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. ఈడీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని బ్రిబ్‌కో కంపెనీ యాజమాన్యం ఫెమా చట్టాన్ని ఉల్లంఘించి వ్యాపారలావాదేవీల్లో అక్రమాలకు పాల్పడినట్టు ఈడీ దృష్టికి వచ్చింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని బ్రిబ్‌కో కంపెనీ కార్యాలయంతో పాటు ఆ కంపెనీ ఎండీ సురేశ్‌రెడ్డి, సీఎఫ్‌ఓ రాజు, చీఫ్ ఆడిటర్ మురళీమోహన్‌ల నివాసాల్లో ఈడీ అధికారులు గత మూడ్రోజులుగా సోదాలను నిర్వహించారు. ఈ సోదాలలో యాజమాన్యం నివాసం నుంచి రూ.3 కోట్ల నగదుతో పాటు, రూ.9 కోట్లకు పైగా విలువైన బంగారు నగలను అధికారులు స్వాధీనపర్చుకున్నారు. అంతేగాక, ఈ కంపెనీ ఫెమా చట్టాన్ని ఉల్లంఘించి వ్యాపార లావాదేవీలు సాగించినట్టుగా చూపే కొన్ని కీలకమైన డాక్యుమెంట్లు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, ఇతర రికార్డులను కూడా ఈడీ అధికారులు స్వాధీనపర్చుకున్నారు. మొత్తమ్మీద ఈ కంపెనీ రూ.800 కోట్ల మేరకు వ్యాపారలావాదేవీల్లో అక్రమాలకు పాల్పడినట్టు అధికారులు తేల్చారు. అలాగే, మరో రూ.300 కోట్ల మేరకు వ్యాపారాలకు సంబంధించి లెక్కపత్రాలు లేనట్టుగా కూడా గుర్తించారు. విచారణ ఇంకా కొనసాగుతున్నదని ఈడీ అధికారులు తెలిపారు.

నిరంతర కృషితోటే అదుపులోకి నేరాలు

- పోలీసు అధికారులకు డీజీపీ దిశానిర్దేశం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

దర్యాప్తు అధికారులు నిరంతరంగా సాగించే కృషితోనే నేరాలను అదుపులోకి తీసుకురావచ్చనీ, ఏ మాత్రమూ నిర్లక్ష్యం వహించినా అవి పెరిగే ప్రమాదమున్నదని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అన్నారు. శనివారం అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, జోనల్ ఐజీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెలవారీ క్రైమ్ రివ్యూను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో 46 శాతం మేరకు రాష్ట్రంలో మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. అలాగే, నార్కోటిక్ డ్రగ్స్, సైబర్ నేరాలను అదుపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి ఈ రెండు విభాగాలకు దర్యాప్తు బ్యూరోలను ఏర్పాటు చేసిందనీ, దీనితో పోలీసులపై మరింత పని భారం పెరిగిందని చెప్పారు. సాంప్రదాయిక దోపిడీలు, దొంగతనాలు తగ్గుముఖం పట్టటం ఒకపక్క సంతోషకరమే అయినా, మరోపక్క సైబర్ నేరాలు పెరిగిపోవటం ఆందోళనకరమని అంజనీకుమార్ అన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ నేరాల అదుపునకు పోలీసు అధికారులు సమిష్టిగా కృషి చేయాల్సినవసరం ఉన్నదని ఆయన తెలిపారు. ప్రతి పది సంవత్సరాలకు నేరాల రూపురేఖల్లో, నేరస్థుల ప్రవర్తనలోనూ మార్పులు వస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు అధికారుల దర్యాప్తు తీరు,తెన్నుల్లోనూ విప్లవాత్మక మార్పులు రావాల్సినవసరం ఉన్నదని డీజీపీ ఆకాంక్షించారు. సమాజంలో చోటుచేసుకుంటున్న వివిధ నేరాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకుంటూ, దానికి సంబంధించిన శిక్షణను కూడా అధికారులు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్‌తో పాటు పలువురు సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సామ్రాజ్య విస్తరణలో అదానీ



దన్నుగా నిలుస్తున్న కేంద్రం

బెంగళూరు: అదానీ గ్రూప్ తొందరపడుతోంది. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఓడరేవుల వ్యాపారాన్ని విస్తరించుకోవడంతో పాటు మీడియా, డిఫెన్స్, డ్రోన్లు, సోలార్ ప్యానల్స్ తయారీ, ఎలక్ట్రొలైజర్స్, డాటా కేంద్రాలు, పట్టణ నవీకరణ ప్రాజెక్టులు, విమానాశ్రయాలు వంటి నూతన వ్యాపారాలలో కాలుపెట్టి సామ్రాజాన్ని విస్తరించుకునేందుకు తొందరపడుతోంది. మరోవైపు అనేక కంపెనీలను సొంతం చేసుకుంటూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నుండి పలు రకాల రాయితీలు పొందుతూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. అయితే అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ వ్యూహాలపై తతఇప్పటి వరకూ పెదవి విప్పలేదు.

దివాలా పరిష్కార ప్రక్రియపై మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అదానీ గ్రూపుకు వరంగా మారుతోంది. కృష్ణపట్నం, గంగవరం ఓడరేవుల కొనుగోలు విషయంలో ప్రభుత్వ చర్యలు, మద్దతు గౌతమ్ అదానీకి లబ్ది చేకూర్చాయి. ప్రభుత్వ చేయూత కారణంగా అదానీ తన వ్యాపారాలు పెంచుకుంటూ పోతున్నారు. అయితే ఈ మద్దతు కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు దారితీస్తోంది. ఉదాహరణకు గంగవరం పోర్టు వ్యవహారం ఇప్పుడు కోర్టులో నలుగుతోంది. అంతర్జాతీయంగా అదానీ గ్రూపుపై నిఘా పెరిగింది. న్యాయస్థానాలలో పలు కేసులు దాఖలయ్యే అవకాశాలూ కన్పిస్తున్నాయి. అదానీకి అందిస్తున్న రాయితీలు రద్దు అయితే ఒత్తిడి పెరుగుతుంది. అటు భారత ఆర్థిక వ్యవస్థకు కూడా హాని జరిగే ప్రమాదం ఉంది.

దేశంలో అదానీ గ్రూపు ధాటికి తట్టుకోలేక అనేక కంపెనీలు విలవిలలాడుతున్నాయి. ఉదాహరణకు విమానాశ్రయ వ్యాపారంలో ఉన్న జీఎంఆర్ కంపెనీ 49% వాటాలను ఫ్రాన్స్‌కు చెందిన ఏడీపీకి విక్రయించింది. ఏడీపీ కంపెనీ ఫ్రాన్స్ ప్రభుత్వానికి చెందినది. ఇలా అనేక కంపెనీలు వ్యూహాత్మక భాగస్వాముల కోసం వెదుకుతున్నాయి. విస్తరణలో భాగంగా అదానీ గ్రూప్ వివిధ రంగాలలో ఏకఛత్రాధిపత్యం కోసం ఉవ్విళ్లూరుతోంది. గంగవరం ఓడరేవు ద్వారా విశాఖ ఉక్కు పరిశ్రమకు బొగ్గును రవాణ చేస్తున్న అదానీ గ్రూప్ ఛార్జీలను పెంచేసింది. గంగవరం పోర్టులో బొగ్గు నిల్వలు పేరుకుపోవడంతో కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నదని, శ్వాసకోశ సమస్యలు ఎదురవుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణలపై స్వతంత్ర పరిశీలన జరిపించాల్సిందిగా అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ లిమిడెట్ (ఏపీ సెజ్) ఆడిటర్ అయిన డెలాయిట్ సంస్థ చేసిన సూచనను అదానీ తోసిపుచ్చారు. దీంతో ఆ సంస్థ గత వారం రాజీనామా చేసింది. తన ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లపై హిండెన్‌బర్గ్ ఆరోపణలు ఎలాంటి ప్రభావం చూపబోవని అదానీ నమ్ముతున్నారు. 2017-18లో అదానీ గ్రూప్‌కు చెందిన ఆరు లిస్టెడ్ కంపెనీలు రూ.3,455 కోట్ల లాభాలు ఆర్జించాయి. ఆ తర్వాత ఇతర కంపెనీల ఆస్తులు కొనుగోలు చేయడంతో అదానీ స్థాయి పెరిగింది. 2022-23 నాటికి అదానీ గ్రూపు రూ.57,219 కోట్ల లాభాలు మూట కట్టుకుంది. దేశంలోని పలు ప్రాంతాలతో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ఆస్తుల కొనుగోలుకు మోడీ ప్రభుత్వం ఆ గ్రూపుకు సహాయ సహకారాలు అందించింది. కొన్ని కంపెనీలు విధిలేని పరిస్థితుల్లో ఒత్తిళ్లకు లొంగి అదానీ గ్రూపునకు ఆస్తులను అమ్మేశాయి. ఏదేమైనా ప్రభుత్వాల సహకారం లేనిదే వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడం సాధ్యం కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

భూగర్భ జలాల పథకం స్కీంలలో ఐదో స్థానంలో తెలంగాణ

మైనర్ ఇరిగేషన్ స్కీం లపై ఆరో గణన రిపోర్ట్ రిలీజ్ చేసిన కేంద్ర జలశక్తి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో భూగర్భ జలాల(గ్రౌండ్ వాటర్, జీడబ్ల్యు) స్కీంలలో తెలంగాణ ఐదో స్థానంలో నిలిచింది. అలాగే ఉపరితల జలాల (సర్ఫేస్ వాటర్) స్కీంలలో మూడో స్థానంలో చోటు సంపాదించుకుంది. చిన్న నీటి పారుదల(మైనర్ ఇరిగేషన్) పథకాలకు సంబంధించిన ఆరవ గణనను రిపోర్ట నుకేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ శనివారం రిలీజ్ చేసింది. ఈ రిపోర్ట్ లో దేశ వ్యాప్తంగా మొత్తం 2.31 కోట్ల చిన్న నీటి పారుదల పథకాలు ఉన్నట్లు పేర్కొంది. ఇందులో 2.19 కోట్లు (94.8శాతం) గ్రౌండ్ వాటర్, 10.21 లక్షల(5.2శాతం) ఉపరితల జలాల స్కీంలు ఉన్నట్లు వెల్లడించింది. కాగా దేశంలో అత్యధిక మైనర్ ఇరిగేషన్ స్కీం లు ఉన్న రాష్ట్రంగా యూపీ ఉందని రిపోర్ట్ లో పేర్కొంది. తర్వాత స్థానాల్లో మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ లు ఉన్నట్టు తెలిపింది. అలాగే ఉపరితల జలాల స్కీం లలో మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఒడిశా, జార్ఖండ్ లు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. గ్రౌండ్ వాటర్ స్కీంలలో బావులు, చేతి బోర్ లు, మధ్యస్థ బోర్ లు, లోతైన బోర్లు... ఉపరితల జలాల స్కీంలో ప్రవాహ, లిఫ్ట్ స్కీంలను పరిగణలోకి తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. బోర్లు, బావులు వంటివి అయిన మైనర్ ఇరిగేషన్ స్కీంలు 96.6 శాతం ప్రయివేటు వ్యక్తుల చేతిలోనే ఉన్నాయని వివరించింది. కాగా తొలిసారి గ్రౌండ్ వాటర్ స్కీంలలో జెండర్ రేషియోలో గణన చేసినట్టు తెలిపింది. ఇందులో 60.2శాతం పురుషులు, 18.1 శాతం మహిళల పేరుతో ఉన్నట్లు స్పష్టం చేసింది.

తెలంగాణలో గ్రౌండ్ వాటర్ స్కీంలు తగ్గాయి

మైనర్ ఇగిరేషన్ స్కీంలకు సంబంధించి 5 వ రిపోర్ట్ (2017%%18) తో పోల్చితో గ్రౌండ్ వాటర్ స్కీంలు 1, 23, 094, ఉపరితల జలాల స్కీంలు 34, 482 కు పెరిగినట్లు పేర్కొంది. అలాగే గ్రౌండ్ వాటర్ స్కీంలు తెలంగాణలో తగ్గుముఖం పట్టినట్లు పేర్కొంది. ఐదవ రిపోర్ట్ లో 95.7 శాతంగా ఉన్న గ్రౌండ్ వాటర్ స్కీంలు... 6 వ రిపోర్ట్ లో 94 శాతానికి పడిపోయినట్లు వెల్లడించింది. ఇదే సందర్భంలో ఉపరితల జలాల స్కీంలు 4.3 శాతం నుంచి 6 శాతానికి పెరిగినట్లు పేర్కొంది. అంటే బావులు, బోర్ల పై ఆధారపడే వారి సంఖ్య తగ్గి, ప్రవాహం, లిఫ్ట్ ఇరిగేషన్ పై ఆధారపడే ప్రజల సంఖ్య పెరిగినట్లు రాష్ట్ర ప్రభుత్వం రిపోర్ట్ ఇచ్చిందని తెలిపింది. ప్రస్తుత రిపోర్ట్ ప్రకారం.... తెలంగాణ లో 4, 57, 784 బావులు, 76, 790 చేతి బోర్లు, 6, 77, 156 మధ్యస్థ బోర్ బావులు, 3, 67,519 లోతైన బోర్లు, 62, 753 ఉపరితల ప్రవాహాలు, 37, 866 ఉపరితలం నుంచి లిఫ్ట్ చేసే పథకాలు ఉన్నట్లు వివరించింది. అలాగే గ్రౌండ్ వాటర్ స్కీంలలో 99 శాతం వ్యక్తిగత, ఉపరితల జలాల స్కీంలో 45. 1శాతం వ్యక్తిగత, 2.5 శాతం రైతులు సమూహం, 52.4 శాతం పబ్లిక్ యాజమాన్యం కలిగినవిగా ఉన్నట్లు పేర్కొంది.

ఆర్టీసీలో పదోన్నతుల గడువు పెంపు

- 'ఇడ్లి' స్కీం పరిహారం రూ.7 లక్షలకు పెంపు
- ధన్యవాదాలు తెలిపిన ఎస్‌డబ్ల్యూఎఫ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడానికంటే ముందు పరిష్కరించాల్సిన అంశాలపై యాజమాన్యం దృష్టి పెట్టింది. దీనికి సంబంధించి టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పలు విజ్ఞాపన పత్రాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కారాలు చూపుతున్నందుకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఆగష్టు 16 తర్వాత పదోన్నతులు, బదిలీలు ఉండకూడదని యాజమాన్యం ఇటీవల ఓ సర్క్యులర్ ఇచ్చింది. దీనిపై ఎస్‌డబ్ల్యూఎఫ్ అనేక వివరణలతో వినతిపత్రం సమర్పించింది. ఆ అంశాలను పరిశీలించి పదోన్నతులు, బదిలీల్లో జరుగుతున్న జాప్యాన్ని గుర్తించి, ఆ గడువును సెప్టెంబర్ 11 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే సర్వీసులో ఉండి మరణించిన ఆర్టీసీ ఉద్యోగుల నామినీకి ఎంప్లాయి డిపాజిటెడ్ లింక్డ్ ఇన్సూరెన్స్ ఫెసిలిటీ (ఇడ్లి) కింద కనిష్టంగా రూ.2.5 లక్షలు, గరిష్టంగా రూ.7 లక్షలు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారు.

ఈ నిర్ణయాన్ని ఎస్‌డబ్ల్యూఎఫ్ స్వాగతించింది. దీనిపై కూడా తమ సంఘం విలీన కమిటీ చైర్మెన్‌తో పాటు టీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి కూడా వినతిపత్రాలు సమరించామని తెలిపారు. యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్‌తో కొన్నేండ్లుగా ఎదురు చూస్తున్న దాదాపు 650 కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. అలాగే మిగిలిన సమస్యల పై కూడా సానుకూలంగా స్పందించాలని కోరారు.

ఆ రైలు ఎప్పుడు వస్తుందో...!?

సమయపాలన పాటించని రైల్వేలు

న్యూఢిల్లీ : అది ఓ రైల్వే స్టేషన్. రైలు బండి వచ్చి స్టేషన్‌లో ఆగింది. నిర్దేశిత సమయానికే రైలు వచ్చిందని అందరూ సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయారు. ఇంతలో ఓ వ్యక్తి చావుకబురు చల్లగా చెప్పాడు. అది అంతకుముందు రోజు అదే సమయానికి రావాల్సిన రైలు అట. అంటే రైలు 24 గంటల ఆలస్యంగా నడుస్తోందన్న మాట. ఇదంతా చూస్తూ రైలు రాకడ...ప్రాణం పోకడ ఎవరికి తెలుసు అని నిట్టూర్చాడో ప్రయాణికుడు.

రైళ్ల రాకపోకలపై చాలా కాలం నుండి ప్రాచుర్యంలో ఉన్న జోక్ ఇది. నిజం చెప్పాలంటే రైల్వే శాఖలో సమయపాలన అనేది మచ్చుకైనా కానరావడం లేదు. ఓ నివేదిక ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు రెండో పక్షం నాటికి మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో సమయపాలన ఏకంగా 73% తగ్గిందట. గత సంవత్సరం ఇదే కాలంలో రైళ్ల రాకపోకలలో సమయపాలన కేవలం 11% మాత్రమే తగ్గిపోయింది. ఇక సరకు రవాణా రైళ్ల వేగం గంటకు 27.5 కిలోమీటర్లకు పడిపోయింది.

గత సంవత్సరంలో ఈ వేగం 32.4 కిలోమీటర్లుగా ఉంది. అయితే రైళ్ల ద్వారా రవాణా అవుతున్న సరకు 1% పెరిగి 558 మిలియన్ టన్నులకు చేరింది. రైలు పట్టాల నిర్వ హణ, మెయింటెనెన్స్ పనుల కారణంగా రైళ్ల రాక పోకలు ఆలస్యం అవుతున్నాయని అధికారులు వివ రణ ఇచ్చారు. మెయింటెనెన్స్ పనుల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని చెప్పారు. వివిధ మార్గాలలో నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగానే రైళ్ల రాకపోకలు ఆలస్యమవుతున్నాయని నివేదిక అభిప్రాయపడింది. ఈ సంవత్సరం ఆగస్ట్ మొదటి వారం వరకూ 14 రైలు ప్రమాదాలు జరిగాయి. ఆయా సందర్భాలను బట్టి ప్రయాణికులు చనిపోవడం లేదా



గాయపడడం, రైల్వే ఆస్తులకు నష్టం వాటిల్లడం, రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగడం జరిగింది. వీటిలో అతి పెద్ద ప్రమాదం జూన్ 2న బాలాసోర్‌లో జరిగింది. ఈ ప్రమాదంలో 294 మంది ప్రాణాలు కోల్పోగా వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. గత సంవత్సరం ఇదే కాలంలో ఈ తరహా ప్రమాదాలు ఆరు మాత్రమే జరిగాయి. ఈ సంవత్సరం ఏప్రిల్-ఆగస్ట్ రెండో వారం మధ్య కాలంలో పట్టాల వైఫల్యం, లోపాలు వంటి సంఘటనలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 10% పెరిగాయి. సిగ్నల్ వైఫల్యాలు 23% పెరిగాయని నివేదిక వివరించింది.

కేరళలో ఇంటింటికీ చెత్త సేకరణ

- ఫలితాలను ఇస్తున్న ప్రభుత్వ ప్రాజెక్టు
- 'కుడుంబశ్రీ' మహిళల విజయం

తిరువనంతపురం : వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ మధ్య వ్యర్థాలను సేకరణ క్లిష్టంగా మారింది. ఈ విషయంలో కేరళ ప్రభుత్వం వినూత్న చర్యలకు శ్రీకారం చుట్టింది. చెత్త సేకరణలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రాజెక్టును ప్రారంభించడంతో కుడుంబశ్రీలోని మహిళా సభ్యులు ఇంటింటికీ చెత్త సేకరణలో విజయం సాధించారు. కేరళలోని అగ్రగామి మహిళా స్వయం సహాయక బృందం కుడుంబశ్రీ. ఈ సహాయక బృందానికి చెందిన హరిత కర్మ సేన రాష్ట్రవ్యాప్తంగా గృహాలు, సంస్థల ఇంటి గుమ్మాల వద్ద బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను సేకరించడంలో విశేషమైన పనిని నిర్వహిస్తున్నది. 'మాలిన్య ముక్త కేరళం' (వ్యర్థ రహిత కేరళ) ప్రాజెక్ట్ ప్రారంభించినప్పటి నుంచి మెజారిటీ స్థానిక స్వీయ ప్రభుత్వాలు(ఎల్ఎస్‌జీ) రికార్డు కవరేజీని సాధించాయి. సేనలో 33,378 మంది సభ్యులతో, 422 స్థానిక సంస్థల్లో 90-100శాతం, 298 స్థానిక సంస్థల్లో 75-90 శాతం, 78 స్థానిక సంస్థల్లో 50 శాతంలోపు డోర్ స్టెప్ కలెక్షన్ కవర్ చేసింది. ప్రభావవంతమైన వ్యర్థాల సేకరణ, వేరుచేయడం, పారవేయడం, రీసైక్లింగ్ చేయడంతో పాటు, ఈ ప్రక్రియ కుడుంబశ్రీ సభ్యులకు ఉపయోగపడుతున్నది. నాన్-డిగ్రేడబుల్ వ్యర్థాల విక్రయం ద్వారా వారి ఆదాయాలు పెరుగుతాయి.

ప్రాజెక్ట్‌ను తదుపరి దశకు తీసుకువెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో జీరో వేస్ట్ సాధించడానికి రూ. 2,400 కోట్లతో కేరళ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ (కేఎస్‌డబ్ల్యూఎంపీ)ని ప్రారంభించింది. రాష్ట్రంలో వేగవంతమైన పట్టణీకరణతో వ్యర్థాలు శూన్యంగా ఉండేలా మెటీరియల్ సేకరణ సౌకర్యం కోసం బ్లూప్రింట్ కూడా ప్రచురించబడింది.

మణిపూర్ హింసపై సుప్రీం కీలక నిర్ణయం

- సీబీఐ కేసులను అస్సాం హైకోర్టుకు బదిలీ చేస్తూ ఆదేశాలు
- బాధిత, గిరిజన తరఫు న్యాయవాదుల నుంచి వ్యతిరేకత

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో చెలరేగిన జాతి హింసకు సంబంధించిన కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విచారిస్తున్న 17 హింసాత్మక కేసులను అసోంకు బదిలీ చేసింది. వాటిని పరిష్కరించడానికి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయాధికారులను నియమించాలని గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరింది. ఇందులో కాంగ్‌పోక్పి జిల్లాలో ఒక గుంపు నగ్నంగా ఊరేగించిన కుకీ మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసు కూడా ఒకటి. దాడికి సంబంధించిన వీడియో జులై 19న సోషల్ మీడియాలో వైరలైన విషయం విదితమే.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జె.బి పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం బాధితులు, సాక్షులను వాస్తవంగా విచారించడంతో సహా పలు ఆదేశాలను ఆమోదించింది. ప్రస్తుత దశలో మణిపూర్‌లోని మొత్తం వాతావరణాన్ని, నేర న్యాయ నిర్వహణ యొక్క న్యాయమైన ప్రక్రియను నిర్ధారించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదేశాలు జారీ చేసినట్టు కోర్టు పేర్కొన్నది.అయితే, సుప్రీం కోర్టు నిర్ణయం పట్ల ప్రతివాదుల తరఫు లాయర్ల నుంచి వ్యతిరేకత ఎదురైంది. బాధితులు, గిరిజన సమూహాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న చాలా మంది న్యాయవాదుల నుంచి వ్యతిరేకత ఉన్నప్పటికీ కేసులను అసోంకు బదిలీ చేయాలనే ఉత్తర్వు రావటం గమనార్హం. సీనియర్ న్యాయవాది కోలిన్ గోన్సాల్వేస్ వాదిస్తూ.. నేరాలు జరిగిన అధికార పరిధిలోనే విచారణలు జరగాలనీ, బాధితులను అసోంకు వెళ్లాలని బలవంతం చేయలేమని అన్నారు. సీనియర్ న్యాయవాది నిజాం పాషా వాదిస్తూ.. కేసులను అసోంకు బదిలీ చేస్తే భాషా అవరోధం సమస్యలు తలెత్తుతాయనీ, మిజోరాంను ప్రత్యామ్నాయ ప్రదేశంగా సూచించాలని అన్నారు. అసోంలో మెరుగైన ఇంటర్నెట్ కనెక్టివిటీ విషయమై కేంద్రం,మణిపూర్ ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సూచన మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్టు కోర్టు వెల్లడించటం గమనార్హం.

నామినేషన్లు దాఖలు చేసిన హెచ్‌ఆర్‌డీఏ ప్యానెల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు హెల్త్ కేర్ రిఫార్మ్స్ అసోసియేషన్ (హెచ్‌ఆర్‌డీఏ) టీం నామినేషన్లు దాఖలు చేసింది. శనివారం హైదరాబాద్ కోఠిలోని టీఎస్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్లు సమర్పించిన హెచ్‌ఆర్‌డీఏ ప్యానెల్‌లో డాక్టర్లు మహేశ్ కుమార్, కిరణ్ కుమార్ తోటావర్, శ్రీనివాస్ గుండగానీ, నరేష్ కుమార్ వి., ఎ.సన్నీ డెవీస్, బండారి రాజ్ కుమార్, ఎస్.ఆనంద్, కుసుమరాజు రవి కుమార్, సయ్యద్ ఖాజా ఇమ్రాన్ అలీ, కున్ విష్ణు, ప్రతిభా లక్ష్మి, యెగ్గన శ్రీనివాస్, శ్రీకాంత్ జుకురు ఉన్నారు.

ద్వేషపూరిత ప్రసంగాలపై రాష్ట్రాల నోడల్ అధికారుల నియామకాలపై

స్టేటస్ రిపోర్ట్ ఇవ్వండి

కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ద్వేషపూరిత ప్రసంగాలపై రాష్ట్రాల నోడల్ అధికారుల నియామకాలపై స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఆదేశమిచ్చింది. ఇటీవల హర్యానా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ముస్లింలను సామాజిక బహిష్కరణకు పిలుపునిచ్చిన నేపథ్యంలో విద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ద్వేషపూరిత ప్రసంగాలు, హింసాకాండను అరికట్టేందు కు చర్యలు తీసుకోవాలని, అందుకు ఢిల్లీ, దేశ రాజధాని ప్రాంతంలోని రాష్ట్రాలు పోలీసు సిబ్బందిని మోహరింప జేయడం, సీసీటీవీల ఏర్పాటు, వేదిక వద్ద చేసిన ప్రసంగాల వీడియోగ్రఫీని ఏర్పాటు చేయాలని ఈనెల ప్రారంభంలో ధర్మాసనం ఆదేశించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ద్వేషపూరిత ప్రసంగాన్ని పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా యంత్రాంగాన్ని బలోపేతం చేయడాన్ని పరిగణనలోకి తీసుకునేలా ధర్మాసనం ఆదేశించింది.

మొదటి చర్యగా, తెహసీన్ పూనావాలా దాఖలు చేసిన పిటిషన్‌లో 2018 నాటి తీర్పు మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అనుసరించాయో లేదో తెలుసుకోవాలని ధర్మాసనం పేర్కొంది. గోసంరక్షక గ్రూపుల మాబ్ లిన్చింగ్ (మూకసామ్యం), ద్వేషపూరిత నేరాలు పెరుగుతున్న సందర్భాల నేపథ్యంలో ఈ తీర్పు ఇచ్చింది. దేశంలోని ప్రతి జిల్లాకు పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) స్థాయికి తగ్గని నోడల్ అధికారిని నియమించాలని కోర్టు ఆదేశించింది.

నోడల్ అధికారుల నియామకానికి సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) సమాచారాన్ని తీసుకోవాలని, మూడు వారాల్లో స్టేటస్ రిపోర్టును దాఖలు చేయాలని న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ద్వేషపూరిత ప్రసంగాల కేసు డైరీని కూడా నోడల్ అధికారులు నిర్వహించాలని, 2018 తీర్పు ప్రకారం ఇప్పటికే ఏర్పాటు చేసిన యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని ధర్మాసనం ఆదేశించింది.

ఈ ఉత్తర్వుతో నోడల్ అధికారి లేని రాష్ట్రాలు, జిల్లాలు ఎంత ప్రభావవంతంగా ఉన్నాయో తెలుసుకోవాలని ధర్మాసనం సూచించింది. ప్రతి జిల్లాలో ద్వేషపూరిత ప్రసంగాలను రికార్డ్ చేయమని నోడల్ అధికారులను ఎలా అడగవచ్చో, సీసీటీవీలను ఇన్‌స్టాల్ చేయడంతో నోడల్ అధికారికి, ద్వేషపూరిత ప్రసంగాలను నివేదించడం గురించి పోలీసులకు అవగాహన కల్పించడంతో ఈ చర్యకు సహాయపడవచ్చు అనే దానిపై మార్గదర్శకాలనూ ప్రతిపాదించా లని ధర్మాసనం కేంద్రాన్ని కోరింది. మతపరమైన ఉద్రిక్తత హింసకు దారి తీసే ద్వేషపూరిత ప్రసంగాల వీడియోల ప్రసరణ కూడా రికార్డు చేయాలని ధర్మాసనం సూచించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాల సంఖ్య ఐదు, ఆరు కంటే ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని మెరుగ్గా నిర్వహించడం, పర్యవేక్షించడం కోసం ఆ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ధర్మాసనం ప్రతిపాదించింది.

"లెటర్ ఆఫ్ లా అమలు అవుతుందని నిర్ధారించడానికి సమర్థవంతమైన ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము" అని ధర్మాసనం పేర్కొంది. పైన పేర్కొన్న మార్గాలపై ముసాయిదా మార్గదర్శకాలను రూపొందించి, కోర్టుకు సమర్పించాలని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ (ఎఎస్జి) కెఎం నటరాజ్‌ను కోరారు. నోడల్ అధికారులపై రాష్ట్రాల నుండి డేటాను కంపైల్ చేయడానికి ఎఎస్జి మరింత సమయం కోరారు. సమాచారం ఇవ్వడంలో విఫలమైన రాష్ట్రాల గురించి తెలియజేయాలని ధర్మాసనం కోరింది. తదుపరి విచారణ తేదీలోగా ఈ విషయంలో సూచనలు తీసుకోవా లని అన్ని రాష్ట్రాలకు హాజరయ్యే న్యాయవాదులను కూడా కోరింది.

పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) తరఫున సీనియర్ న్యాయవాది సంజయ్ పారిఖ్ ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు ఆయన రూపొందించిన కొన్ని సూచనలను సమర్పించారు. తదుపరి తేదీలోగా పరిగణించేందుకు కోర్టు అంగీకరించింది. మరో పిటిషనర్ షాహీన్ అబ్దుల్లా తరఫున న్యాయవాది నిజాం పాషా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తుందని కోర్టుకు తెలిపారు. ద్వేషపూరిత ప్రసంగాలపై సుమోటోగా ఫిర్యాదు నమోదు చేయాలని అధికారులను ఆదేశిస్తూ, ఈ ఆదేశాలను పాటించడంలో విఫలమైన నేరస్థులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తూ గత ఏడాది అక్టోబర్ 21న సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఆయన ప్రస్తావించారు. "మార్గదర్శకాలు అమలులో ఉన్నాయి. కానీ దానిని అమలు చేయడానికి రాజకీయ సంకల్పం లేదు" అని పేర్కొన్నారు. ద్వేషపూరిత ప్రసంగం అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం లేకపోవడం కూడా ఈ నేరాలను నమోదు చేయడంలో ప్రతిబంధకంగా ఉందని మరో న్యాయవాది కాళేశ్వరం రాజ్ అన్నారు. "చట్టం స్పష్టంగా ఉంది. కానీ ఒక నిర్దిష్ట పరిస్థితిలో చట్టం అవగాహన స్పష్టంగా ఉండాలి" అని అన్నారు.

అవి ఆంగ్లంలో రాసిన సంస్కృత పేర్లు

స్టాండింగ్ కమిటీకి హోం కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ : క్రిమినల్ చట్టాల స్థానంలో మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు పెట్టిన పేర్లపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు కురిపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి కేంద్ర హోం కార్యదర్శి అజయ్ భల్లా వివరణ ఇస్తూ బిల్లుల పేర్లు సంస్కృతంలోనే ఉన్నప్పటికీ వాటిని ఆంగ్ల భాషలో రాయడం జరిగిందని తెలియజేశారు. కాబట్టి రాజ్యాంగంలోని 348వ అధికరణను ఉల్లంఘించినట్లుగా భావించరాదని చెప్పారు.

మూడు రోజుల సమావేశాలలో భాగంగా రెండో రోజైన శుక్రవారం ప్రతిపక్షాల నుండి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. డీఎంకే సభ్యుడు దయానిధి మారన్ పలు అంశాలను ప్రస్తావించారు. బిల్లులకు హిందీ పేర్లు ఉండడమేమిటని నిలదీశారు. అన్ని బిల్లులు, సవరణలకు ఆంగ్ల భాషనే ఉపయోగించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 348 నిర్దేశిస్తోందని, కేంద్రం తన చర్య ద్వారా దానిని ఉల్లంఘించిందని మండిపడ్డారు.



'బిల్లుల పేర్లు హిందీలో ఉన్నాయి. ఇది రాజ్యాంగ ఉల్లంఘనే. మేము హిందీకి వ్యతిరేకం కాదు. అయితే బిల్లులు చట్టంగా మారితే హిందీ యేతర రాష్ట్రాల ప్రజలకు వాటిని ఉచ్చరించడం కష్టమవుతుంది' అని మారన్ చెప్పారు. అయితే దీనిపై భల్లా స్పందిస్తూ అవి హిందీ పేర్లు కావని, సంస్కృత పదాలు అని వివరణ ఇచ్చారు. వాటిని ఆంగ్ల భాషలో రాసినందున ప్రజలందరూ సులభంగా చదవవచ్చని అన్నారు. దీనిపై మారన్ మాట్లాడుతూ దేశంలో కేవలం 21 వేల మంది మాత్రమే సంస్కృతం మాట్లాడతారని గుర్తు చేశారు. బిల్లులపై కేవలం పదిహేను రోజులలో నివేదికలు అందజేయాలని కోరడంపై కూడా సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

కీలక బిల్లులపై అధ్యయనం చేసేందుకు తమకు తగినంత సమయం ఇవ్వలేదని, సమావేశానికి కొద్ది రోజుల ముందు మాత్రమే తమకు సమాచారం ఇచ్చారని వారు విమర్శించారు. దీంతో సభ్యులు తమ వెసులుబాటును బట్టి నివేదికలు అందజేయవచ్చునని ఛైర్మన్ తెలిపారు. కమిటీ తదుపరి సమావేశం సెప్టెంబర్ 11, 12 తేదీలలో జరుగుతుంది. కాగా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, బీజేపీ ఎంపీ బ్రిజ్‌లాల్ పదవీకాలం సెప్టెంబర్ 12తో ముగుస్తున్నందున నూతన కమిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నదని తెలుస్తోంది.

యూపీలో ద్వేషపూరిత సంస్కృతి

- ముస్లిం బాలుడిని చెప్పుతో కొట్టాలంటూ..
- తోటి విద్యార్థులను ప్రోత్సహించిన టీచర్
- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- ఘటనపై ప్రతిపక్షాలు, న్యాయవాద సంఘాలు ఆగ్రహం



లక్నో: యూపీలో మైనారిటీల రక్షణ, గౌరవం గాలిలో దీపంలా మారుతున్నది. యోగి సర్కారు తీరుతో రాష్ట్రంలో ద్వేషపూరిత సంస్కృతి తీవ్రమవుతున్నది. మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలపై దాడులు ఆందోళనను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు విద్యాసంస్థలకూ చేరాయి. విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే.. ఆ వర్గం విద్యార్థులను తోటి విద్యార్థులతో కొట్టిస్తున్నారు. ముస్లిం బాలుడిని చెప్పుతో కొట్టాలంటూ ఒక టీచర్ విద్యార్థులను ప్రోత్సహించిన ఘటన ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమవుతున్నది. ఈ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, న్యాయవాద సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనను 'ద్వేషపూరిత సంస్కృతి'గా వారు అభివర్ణించారు. యూపీలోని ముజఫర్‌నగర్ జిల్లా ఖుబాపూర్ గ్రామంలోని నేహా పబ్లిక్ స్కూల్‌లో ఈ ఘటన చోటు చేసుకున్నది. అనంతరం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తరగతి ముందు నిలబడి ఉన్న ముస్లిం అబ్బాయిని ఒక విద్యార్థి కొట్టడం, ఆ తర్వాత టీచర్ ఇతర విద్యార్థులను లేచి గట్టిగా కొట్టాలని కోరడం ఆ వీడియోలో చూడొచ్చు. ఈ ఘటనపై విద్యార్థి తండ్రి ఇర్షాద్ త్యాగి ఆవేదన వ్యక్త చేశారు. టీచర్‌ను త్రిప్తా త్యాగిగా గుర్తించారు.

ఈ ఘటనపై రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ మాట్లాడుతూ.. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ మాట్లాడతారా? లేక ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగంగా ఖండిస్తారా? అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కిరోసిన్‌ను చల్లి బీజేపీ మంట రాజేస్తున్నదని కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. "అమాయక పిల్లల మనస్సులలో వివక్ష అనే విషాన్ని నాటడం, పాఠశాల వంటి పవిత్ర స్థలాన్ని విద్వేషాల మార్కెట్‌గా మార్చే ఒక ఉపాధ్యాయుడు దేశం కోసం ఏమీ చేయలేడు" అని ఆయన అన్నారు. ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ కూడా ఈ సంఘటనను "ప్రబలమైన హిందూ రాడికలైజేషన్ ఫలితం"గా అభివర్ణించింది. గత తొమ్మిదేండ్ల మోడీ ప్రభుత్వ హయాంలో ఈ ఘటన చోటుచేసుకుందని ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ కూడా ఈ సంఘటనపై దృష్టి సారించింది. ఈ విషయంలో చట్టపర మైన చర్యలు తీసుకోబడతాయని సంస్థ చైర్‌పర్సన్ ప్రియాంక్ కనూంగో తెలిపారు.

సభా కమిటీలకు 37 బడ్జెటేతర బిల్లులు

మందగించిన సంప్రదింపుల ప్రక్రియ

న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత 37 బడ్జెటేతర బిల్లులను పరిశీలన నిమిత్తం సభా కమిటీలకు పంపారు. వీటిలో పార్లమెంట్ సమావేశాల చివరి రోజైన ఆగస్ట్ 18న స్టాండింగ్ కమిటీకి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కడ్ నివేదించిన మూడు బిల్లులు కూడా ఉన్నాయి. 17వ లోక్‌సభలో ఇప్పటి వరకూ 210 బిల్లులను ప్రవేశపెట్టారు. అయితే వీటిలో 17.6%..అంటే 37 బిల్లులను మాత్రమే సమీక్ష కోసం పార్లమెంటరీ కమిటీలకు నివేదించారు. అంటే దీనర్థం సంప్రదింపుల ప్రక్రియ మందగించిందన్న మాట. 16వ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుల్లో 25% బిల్లుల్ని పార్లమెంటరీ కమిటీలకు నివేదించారు. అదే 15వ లోక్‌సభలో 71%, 14వ లోక్‌సభలో 60% బిల్లులు పార్లమెంటరీ కమిటీల ముందుకు వెళ్లాయి. ప్రస్తుత పార్లమెంటులో కమిటీల ముందుకు వెళ్లిన 37 బిల్లుల్లో ఆరు బిల్లులు ఆరోగ్యం-కుటుంబ సంక్షేమ శాఖకు చెందినవి కాగా ఐదు హోం శాఖకు చెందినవి. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో లోక్‌సభలో 35 అప్రాప్రియేషన్-ద్రవ్య బిల్లులను ప్రవేశపెట్టారు. వీటిని సంబంధిత స్టాండింగ్ కమిటీలు ఏటా సమీక్షిస్తున్నాయి.

పల్లవి ఇంజనీరింగ్ కాలేజీకి న్యాక్ గుర్తింపు



హైదరాబాద్: నాగోల్ కుంట్లూరులోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజీ (పిఇసి)కి న్యాక్ గుర్తింపు లభించిందని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం నవీన్ కుమార్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ డైరెక్టర్ జె గోవర్ధన్, ప్రిన్సిపల్ ఎంబి రాజు, డైరెక్టర్ (ప్లేస్‌మెంట్స్) సుమేధా రమేష్ కెతో కలిసి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. పిఇసి ఐదేళ్ల కాలానికి గాను న్యాక్ 'ఎ' గ్రేడ్ పొందినట్లు పేర్కొంది. గత 30 ఏళ్లుగా పల్లవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యా రంగంలో నిరంతర సేవలందిస్తోందన్నారు. తమ గ్రూప్ కింద ఐదు ఢిల్లీ పబ్లిక్ స్కూళ్లు, 13 పల్లవి ఇంటర్నేషనల్, మోడల్ స్కూల్స్ ఉన్నాయన్నారు. అదే విధంగా డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలను నిర్వహిస్తోందన్నారు. పిఇసిలో సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, కంప్యూటర్ సైన్స్, సిఎస్ఇ, ఎంబిఎ కోర్సులను అందిస్తున్నామన్నారు. సగటు ఉత్తీర్ణత 75 శాతంగా ఉందన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జరిగిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఏడాదికి 30 లక్షల వరకు వేతనం పొందిన వారు ఉన్నారన్నారు. తమ యాజమాన్యం సమీప భవిష్యత్తులో ప్రయివేటు విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని యోచిస్తోందన్నారు.

కామారెడ్డిలో రేపు బీఆర్ఎస్ సమావేశం

- హాజరుకానున్న ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కామారెడ్డిలో సోమవారం బీఆర్ఎస్ సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరు కానున్నారు. కేసీఆర్‌కే ఓటేసి గెలిపిస్తామంటూ 10 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు ఆ నియోజక వర్గ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో మాచారెడ్డి మండల ముఖ్య నాయకులు సంబంధిత తీర్మాన పత్రాలను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.... ఎమ్మెల్యే గోవర్ధన్ విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ గజ్వేల్ తో పాటు కామారెడ్డిలోనూ పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందని చెప్పారు. ఆ నిర్ణయం వల్ల ఆ రెండు నియోజకవర్గాల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నూతన ఉత్సాహం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ , కార్పొరేషన్ల చైర్మెన్లు అయాచితం శ్రీధర్, మఠం బిక్షపతి, మేడే రాజీవ్ సాగర్, మాచారెడ్డి ఎంపీపీ నర్సింగ్ రావ్ , గాంధారి మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యం రావ్, మండల పార్టీ అధ్యక్షుడు బాల్ చంద్రం , కామారెడ్డి సీనియర్ నాయకులు తిరుమల రెడ్డి పాల్గొన్నారు.

ఓటేయడం హక్కు మాత్రమే కాదు.. బాధ్యత కూడా

- 5కే రన్‌లో ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓటేయడం హక్కు మాత్రమే కాదని, బాధ్యత కూడా, యువత ముందంజలో ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం హైటెక్స్‌లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ద్వారా ఆధారితమైన ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 12వ ఎడిషన్ 5కే రన్ నిర్వహించారు. ఈ రన్‌ను సంయుక్తంగా జెండా ఊపి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఎన్ఎండీసీ చైర్మెన్ అమితవ ముఖర్జీ, ఐడీఎఫ్‌సీ హెడ్ అమిత్ సిన్హా, ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 2023 డైరెక్టర్ ప్రశాంత్ మోర్పారియా, ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని అన్నారు. నగరంలోని యువకులు, శక్తివంతమైన పౌరులతో కనెక్ట్ కావడానికి ఇంతకంటే మెరుగైన మార్గం ఏముంటుందన్నారు. యువత అర్బన్ ఎనర్జీ గ్రోత్ ఇంజన్ అన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, బయటకెళ్లి ఓటెయడం మీ బాధ్యత కూడా అని సూచించారు. 'ఎన్నికలు, ఎన్నికల ప్రక్రియల్లో పాల్గొనండి. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగం అయ్యేలా ఇతరులను ప్రేరేపించండి. గ్రామీణ, పట్టణ ఓటింగ్ శాతంలో భారీ అంతరం ఉంది. మనం దీన్ని మార్చాలి. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలు. మీరు ఓటెయ్యండి..ఇతరులతో వేయించండి' అని పిలుపునిచ్చారు.

తెలుగు సినీ పరిశ్రమకు జాతీయ అవార్డులు..

సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలుగు సినీ పరిశ్రమకు జాతీయ అవార్డులు దక్కడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తంచేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేశీయ చలన చిత్రాలకు ప్రతీయేటా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే జాతీయ అవార్డుల్లో భాగంగా ఇటీవల ప్రకటించిన 69 వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో.. తెలుగు చలన చిత్రాలకు పలు విభాగాల్లో జాతీయ అవార్డులు దక్కడం హర్షణీయమని తెలిపారు. విలక్షణమైన రీతిలో తన అత్యుత్తమ నటన ద్వారా ఉత్తమ జాతీయ నటుడుగా అవార్డు దక్కించుకున్న ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్‌కు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. 69 ఏండ్ల కాలంలో మొదటిసారి తెలుగు హీరోకి ఉత్తమ నటుడుగా అవార్డు దక్కడం గొప్ప విషయమన్నారు. కథానాయకుడిగా, పలు సినిమాల్లో వైవిధ్యభరిత మైన పాత్రలద్వారా తెలుగు సహా జాతీయ అంతర్జాతీయ ప్రేక్షకులను అలరించిన అల్లు అర్జున్, తన నటనా ప్రతిభతో మొట్ట మొదటి జాతీయ అవార్డు పొందిన తొలి తెలుగు చలనచిత్ర నటుడుకావడం., తెలుగు చలన చిత్ర రంగానికి గర్వకారణమన్నారు. నాటితరం గొప్పనటుడు అల్లు రామలింగయ్య వారసుడుగా, విలక్షణ నటులైన చిరంజీవి వంటి వారి స్ఫూర్తితో నేటితరం నటుడుగా స్వశక్తితో ఎదిగిన అల్లు అర్జున్ కృషి గొప్పదని తెలిపారు. అదే సందర్భంలో...తన సృజనాత్మక రచనతో సినీ పాటల సాహిత్యానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌కు, ఉత్తమ సినీ సాహిత్యానికి జాతీయ అవార్డు దక్కడం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్, ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ కాలభైరవ, ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్ పురుషోత్తమాచార్యులుతో పాటు ఆయా విభాగాల్లో జాతీయ అవార్డులు పొందిన పలు సినిమాలకు చెందిన నిర్మాతలు, దర్శకులు, నటులు,సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు.

కాంట్రాక్టు ఏఎన్ఎంల పట్ల సర్కార్ మొండి వైఖరి

- రెండు సార్లు చర్చలు జరిపినా స్పందన లేదు : యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నగర అధ్యక్షులు జె. కుమారస్వామి

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఏఎన్ఎంల పట్ల మొండి వైఖరి అవలంబిస్తోందని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) హైదరాబాద్ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి అన్నారు. రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ సమస్యల పరిష్కారానికి ముందుకు రావడం లేదన్నారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె శనివారం 12వ రోజుకు చేరుకుంది. హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలందర్నీ డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్‌మెంట్ చేస్తామని చెప్పడం హేయమైన చర్య అన్నారు. నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చలనంతరం 400 పై చిలుకు పోస్టులను పెంచిందన్నారు. అవి ఎలా పెరిగాయని ప్రశ్నించారు. ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన గనుక లెక్కలు తీస్తే ఏఎన్ఎంల పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, నాయకులు రాజేశ్వరి, లక్ష్మి, అమ్మాజీ, విజయ, ప్రణయశీల తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట రెండో ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె కొనసాగింది. తమను రెగ్యులర్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒంటికాలుపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు.

భారత్‌లో అంతరిస్తున్న పక్షి జాతులు

- 30 ఏండ్లలో 60 శాతం క్షీణించిన వైనం
- స్టేట్ ఆఫ్ ఇండియాస్ బర్డ్స్ నివేదిక సమాచారం



న్యూఢిల్లీ: భారత్‌లో వివిధ రకాల పక్షుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది. కార్పొరేట్ల ధనదాహానికి అడవులు అంతరించుకు నిపోతున్నాయి. వీటికి తోడు అభివృద్ధి పేరుతో విధ్వంసక చర్యల కారణాలతోనూ పక్షి జాతులు అంతరించి పోతున్నాయి. భారత్‌లో గత 30 ఏండ్లలో అధ్యయనం చేసిన 338 పక్షి జాతులలో 60 శాతం క్షీణతను చవిచూశాయి. అలాగే, గత ఏడు ఏండ్లలో మార్పు కోసం మూల్యాంకనం చేయబడిన 359 జాతులలో 40 శాతం (142) క్షీణించాయి. "స్టేట్ ఆఫ్ ఇండియాస్ బర్డ్స్" అనే నివేదికలో ఈ విషయం వెల్లడైంది. మూల్యాంకనం చేయబడిన మొత్తం 942 జాతులలో, 338 జాతులకు దీర్ఘకాలిక పోకడలుగా నిర్ణయించవచ్చు. వీటిలో 204 జాతులు క్షీణించాయి. 98 స్థిరంగా ఉన్నాయి. 36 పెరుగుదలను చూశాయి. బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ(బీఎన్‌హెచ్ఎస్), వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూఐఐ), జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జెడ్ఎస్ఐ) సహా 13 ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల బృందం ప్రచురించిన నివేదిక దీనిని వెల్లడించింది.

అంగన్వాడీల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అంగన్వాడీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగ విరమణ వయస్సు 65కు పెంచి, ఆర్థిక సాయం చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు. మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అప్ గ్రేడ్ చేయడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు. శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ రూప్‌సింగ్, మినీ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడపు వరలక్ష్మి తదితరులు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ అంగన్వాడీలకు సంబంధించి తాను ప్రస్తావించిన సమస్యల్ని పరిష్కరించిన సీఎం కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ విరమణ సమయంలో అంగన్వాడీ టీచర్లకు రూ. లక్ష, హెల్పర్లకు రూ. 50వేలు అందించాలని నిర్ణయించడం శుభపరిణామం అని చెప్పారు. ఉద్యోగ విరమణ తర్వాత వారికి ఆసరా పెన్షన్ కూడా మంజూరు చేయాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం అంగన్వాడీల భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని అన్నారు.

మోసపోకండి

- ఉద్యోగార్థులకు టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ రఘుమారెడ్డి హెచ్చరిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డబ్బులిస్తే, ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారుల మాటలు విని నిరుద్యోగులు మోసపోవద్దని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డి హెచ్చరించారు. తమ సంస్థ పరిధిలో 1,553 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీ కోసం 2023 ఫిబ్రవరిలో నోటిఫికేషన్ జారీ చేసి, రాత పరీక్ష నిర్వహించిందని తెలిపారు. నియామక ప్రక్రియలో భాగంగా మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ప్రామాణికంగా తీసుకుని అర్హులైన అభ్యర్థులకు ఆగస్టు 28 నుంచి వివిధ జిల్లా/సర్కిల్ కేంద్రాల్లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్, పోల్ క్లైమ్బింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నదని వివరించారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సంస్థ వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా పూర్తి పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. దళారులు సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తే నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. అలాంటి వారిపై తక్షణం సమీప పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

రాఖీ పౌర్ణమికి మూడువేల ప్రత్యేక బస్సులు

- ప్రయివేటు బస్సుల్ని ఆశ్రయించి ఇబ్బందులు పడొద్దు : టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజారవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అధికారుల్ని ఆదేశించారు. రక్షాబంధన్‌ను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా మూడువేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని వివరించారు.

రోజూ వెయ్యి ప్రత్యేక బస్సులు నడపాలని దిశానిర్దేశం చేశారు. శనివారంనాడాయన రాఖీ పౌర్ణమి ప్రత్యేక బస్సుల నిర్వహణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఏ రూట్లలో ఎన్ని ప్రత్యేక బస్సులు నడపాలో చెప్పారు.

హైదరాబాద్‌తో పాటు జిల్లాల నుంచీ అన్ని ప్రాంతాలకు రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. గత ఏడాది ఆగస్టు 12న రాఖీ పండుగకు అధికారులు సమిష్టిగా పనిచేశారనీ, ఆ ఒక్క రోజే సంస్థకు రికార్డు స్థాయిలో రూ.20 కోట్ల ఆదాయం వచ్చిందని గుర్తుచేశారు. ముందస్తు రిజర్వేషన్ కోసం www.tsrtconline.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలనీ, మరిన్ని వివరాలకు 040-69440000, 040-23450033 నెంబర్లకు ఫోన్ చేయాలని చెప్పారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు మునిశేఖర్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇటలీలో భారత జాగృతి ఏర్పాటు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఇటలీలో భారత జాగృతి శాఖను ఏర్పాటు చేస్తున్నట్టు ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటలీ శాఖకు తానింకి కిశోర్ యాదవ్‌ను అధ్యక్షులుగా నియమిస్తున్నట్టు పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా అనంతుల ప్రశాంత్‌ను నియమించారు.

జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా ఎల్‌వీఎన్ రెడ్డి, సిద్దిపేటకు పీ శ్రీధర్‌రావు, హైదరాబాద్‌కు అప్పాల నరేందర్ యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లాకు చందుపట్ల సుజీత్‌రావు, మెదక్‌కు వీరప్పగారి రమేష్‌గౌడ్, హన్మకొండ జిల్లాకు మూల రాముగౌడ్‌ను అధ్యక్షులుగా నియమించారు. హైదరాబాద్ జిల్లా కో కన్వీనర్‌గా బీ వేణుగోపాల్, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్‌గా బొల్లంపల్లి సందీప్‌ను నియమించారు.

ఆర్టీసీ విలీన బుక్‌లెట్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీన ప్రక్రియకు సంబంధించిన బుక్‌లెట్‌ను టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) అధ్యక్షులు వీరాంజనేయులు శనివారం బస్‌భవన్ వద్ద ఆవిష్కరించారు. ఈ అంశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుభవాలు, స్టాఫ్ అండ్‌వర్కర్స్ ఫెడరేషన్ అధ్యయన కమిటీ నివేదిక, ప్రతిపాదిత అంశాలను ఈ బుక్‌లెట్‌లో పొందుపర్చారు. ఆర్టీసీలో ప్రస్తుత పరిస్థితి, విలీనానికి ముందు పరిష్కరించాల్సిన అంశాలు, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, బ్రెడ్ విన్నర్స్ స్కీం , కార్మిక సంఘాలను అనుమతించటం, సీపీఎస్, పీఎఫ్, ఎస్‌బీటీ, ఎస్ఆర్‌బీఎస్ బకాయిల చెల్లింపు సమస్యలపై ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ, ప్రభుత్వ విలీన కమిటీ, ఇతర అధికారులకు ఇచ్చిన వినతి పత్రాలను ఈ బుక్‌లెట్‌లో ప్రచురించారు. దీన్ని కార్మికుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఖమ్మం రీజియన్‌లో కూడా బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందనీ, అక్కడ ఎస్‌డబ్ల్యూఎఫ్ పూర్వ అధ్యక్షులు ఎంఎన్ రెడ్డి దీన్ని ఆవిష్కరించారని తెలిపారు. బస్‌భవన్ వద్ద జరిగిన బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పీ రవీందర్ రెడ్డి, కోశాధికారి కే గంగాధర్, కార్యదర్శులు జీఆర్ రెడ్డి, చంద్రప్రకాష్, సీనియర్ నాయకులు వీ రాములు తదితరులు పాల్గొన్నారు.



1,523 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అనుమతి

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖలో 1,523 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) 796 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయ పోస్టులు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) 727 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్టు తెలిపారు. అయితే 5,089 ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేస్తూ శుక్రవారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో డీఎస్సీ ద్వారా భర్తీ చేసే ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య 6,612కు చేరింది. అందుకు సంబంధించిన విధివిధానాలపై విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఉప్పుడు బియ్యంపై 20 శాతం ఎగుమతి సుంకం



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఉప్పుడు బియ్యం ఎగుమతులపై 20 శాతం సుంకం విధించింది. ఈ ఎగుమతి సుంకం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించింది. దేశంలో ఉప్పుడు బియ్యం ధరలను అదుపులో ఉంచేందుకే వాటి ఎగుమతులపై ఎక్స్‌పోర్ట్ డ్యూటీ విధించామని సంబంధిత నోటిఫికేషన్‌లో సర్కారు పేర్కొంది. కాగా, దేశంలో లభ్యత పెంచేందుకు గతేడాది బ్రోకెన్ రైస్ (నూకలు) ఎగుమతులపై కేంద్రం నిషేధం విధించింది. దేశంలో ఎక్కువగా వినియోగమయ్యే నాన్ బాస్మతి తెల్లబియ్యం ధరలు పెరిగిపోవడంతో గత నెల వాటి ఎగుమతులను కూడా ప్రభుత్వం నిషేధించింది. ఉల్లిగడ్డల ధరల నియంత్రణ కోసం గతవారం ఉల్లి ఎగుమతులపై 40 శాతం ఎగుమతి సుంకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది.

రంగమైదేనా... సంకల్ప శక్తితో రాణించవచ్చు అని నిరూపించాడా యువకుడు. నిరంతర శ్రమ, పట్టుదలతో... సిద్దిపేట క్రీడా చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న వ్యాయామ ఉపాధ్యాయుడు నాయిని గోవర్ధన్ రెడ్డి. చిన్న వయసులోనే సిద్దిపేట జిల్లా నలుమూలల ఆటై విస్తరించాడు. తనతోపాటం తన విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నాడు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడు. గోవర్ధన్ రెడ్డి పరిచయం ఈ వారం జోష్..





ఆటల్లో రాణింపు... పతకాల గుబాళింపు...

జిల్లాలో ఏ క్రీడా పోటీలు జరిగినా పతకాల గుబాళింపు తన విద్యార్థులదే. ఏ క్రీడా కార్యక్రమం జరిగినా తనదైన ప్రత్యేకతను చాటుకున్నాడు. ఏ సాహిత్య కార్యక్రమాలు జరిగినా కవిత్వమా గుబాళిస్తాడు. అందుకే ఈ పేరు వింటే సిద్దిపేట జిల్లా క్రీడాకారులు, సాహిత్యకారులు ఒక్కసారిగా మురిసిపోతారు. అలా అతడొక అద్భుతం... ఒక మంచి గురువుగా అతని పాత్ర ఒక అనిర్వచనీయం. ప్రతి రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్న 'ఆయన' క్రీడా రంగంతోనే కాకుండా సిద్దిపేట జిల్లాలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. వివక్షతలను ఎదిరించి, అడ్డంకులను అధిగమించి క్రీడల్లో మంచి వ్యాయామ ఉపాధ్యాయుడిగా పేరుపొందిన యువకుడు నాయిని గోవర్ధన్ రెడ్డి.

ఆయనది మెదక్ జిల్లా శివంపేట మండలం కొత్తపేట్ గ్రామం. అమ్మ తారమ్మ, నాన్న జనార్ధన్ రెడ్డి. అక్క గీత తమ్ముడి ఆసక్తిని నిరంతరం ప్రోత్సహిస్తుంది. 2016లో కీర్తనతో వివాహమైంది. వీరి ఏకైక కుమార్తె ప్రణవి. గోవర్ధన్ ప్రతి విజయం వెనుక ఆమె అందించిన సహకారం ఎంతో గొప్పది.



వృత్తి నేపథ్యం

పాఠశాల స్థాయి నుండి వాలీబాల్ ఆటపై ఆసక్తితో అనేక మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. బ్యాచులర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బి.పి.ఇడి) కోర్సును పూర్తి చేసి 2012 డి.ఎస్సీ ద్వారా ప్రభుత్వ వ్యాయమ ఉపాధ్యాయుడిగా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. 2012 నుండి ZPHS ఏటిగడ్డ కిష్టాపూర్ మండలం, తొగుట, సిద్దిపేట జిల్లా నందు వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఆ పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులను, క్రీడాకారులుగా తయారు చేసి వివిధ క్రీడలలో జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గోనేలా కృషి చేశాడు.



వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, యోగ, నెట్‌బాల్, బాస్కెట్‌బాల్, టెన్నిస్ వాలీబాల్, సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, ఆథ్లెటిక్స్, మొదలగు క్రీడలలో జాతీయ స్థాయికి 30 మంది, రాష్ట్రస్థాయి పోటీలకు 150 మందికి పైగా క్రీడాకారులను పంపించాడు. అనేక రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కోచ్‌గా, అబ్జర్వర్‌గా వ్యవహరించాడు. మండల స్థాయి నుండి జాతీయ స్థాయి పోటీల్లో ఆ పాఠశాల క్రీడాకారులను విజేతలుగా నిలపడంలో గోవర్ధన్ కృషి చాలా కీలకం. 2000లో Minastary of youth affirs and Sports నిర్వహించిన online sports training సర్టిఫికెట్ పొందాడు.

సిద్దిపేటలో జిల్లాస్థాయి ఖో-ఖో పోటీల్లో ఏటిగడ్డ కిష్టాపూర్ బాలబాలికల జట్లు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. SGF జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

ఆయన చేసిన కృషికి 2015లో CM Friendly Policing cup Tournament ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి ఉత్తమ రెఫరీ అవార్డు అందుకున్నాడు. 2016లో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంఈఓ యాదవరెడ్డి నుండి అవార్డు అందుకున్నాడు. సంగారెడ్డి 2018లో జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడలో under-14 బాలికల విభాగాలలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. సిద్దిపేట జిల్లాలో 2018లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుడు అందుకున్నాడు. గజ్వేల్ లైన్స్ క్లబ్ స్నేహ వారిచే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నాడు.

2018లో ఏటిగడ్డ కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో SGF జిల్లా వాలీబాల్ పోటీలు రెండు రోజుల పాటు గోవర్ధన్ నిర్వహిస్తే అందులో అండర్ - 14, అండర్ -17 బాలబాలికల విభాగంలో 150 జట్లు పాల్గొన్నాయి. 2019 సం॥లో SGF 63 వ జోనల్ ఖో-ఖో టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్, నెట్ బాల్, టెన్నీస్, వాలీబాల్ రాష్ట్ర స్థాయి క్రీడలకు అండర్-14 & అండర్- 17 బాల బాలికల విభాగంలో సెలక్షన్స్‌ను నిర్వహించారు. ఆ పాఠశాల నుండి 14 మంది క్రీడాకారులు వ్యాయామ విద్యా కోర్సులను పూర్తి చేయడానికి తగిన సహాయ సహకారాలు అందించారు. 2022 లో కేరళలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొన్నారు.

సాహిత్యకారుడిగా

వ్యాయామ ఉపాధ్యాయుడే కాకుండా అతనికున్న సాహిత్యాభిలాషతో సాహిత్యరంగంలోనూ తనదైన ముద్ర వేసుకున్నాడు. ధరిత్రి సాహితీ సమూహం వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితల పోటీల్లో "చిత్తు కాగితం" అనే కవితకు గాను రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి అందుకున్నాడు. మూఢ నమ్మకాలు అనే కవితకు గాను తెలంగాణ సాహితీ యువ సమూహం వారిచే ప్రథమ బహుమతిని అందుకున్నాడు. 2018లో అనేక సామాజిక అంశాలతో కూడిన గోవర్ధన్ రెడ్డి కవితా సంపుటి 'కందిలి'ని ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం ఆవిష్కరించారు.

అతని విద్యార్థులిప్పుడు వ్యాయామ ఉపాధ్యాయులు

2012 నుండి ఇప్పటి వరకు వ్యాయామ ఉపాధ్యాయుడిగా తమ గురువుని స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకొని 20 మందికి పైగా విద్యార్థులు ప్రస్తుతం పీటీ ట్రైనింగ్ పూర్తి చేసుకుని విధులు నిర్వర్తిస్తున్నారు.



మా గురువే మాకు ఆదర్శం, ఆయనే స్ఫూర్తి అని తెలిపారు. ఆయన దగ్గర నుండి ఎన్ని మంచి విషయాలను నేర్చుకున్నాం. సమాజంలో ఎలా ఉండాలి ,ఎలా మెలగాలి, ఎలా ప్రవర్తించాలి అని అన్ని మాకు గోవర్ధన్ సార్ ఒక అమ్మలా అన్ని నేర్పించారు.

క్రీడల్లోనే కాకుండా చదువులో కూడా మమ్మల్ని ఎంతో ఎంకరేజ్ చేసేవారు. మా గురువుగారి వలనే మేము ఇప్పుడు ఈ పొజిషన్లో ఉన్నాం. ఎంతో మందీ విద్యార్థులను జాతియ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. మేము మంచిగా కష్టపడి మంచిగా ఉన్నత స్థాయికి ఎదిగి మా గురువు గారి పేరు నిలబెడుతం అని వారి విధ్యార్థులు తెలిపారు.

క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్, ఇతర కార్యక్రమాలు :

క్రీడాజ్యోతి sports foundation స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాడు గోవర్ధన్ రెడ్డి. kreeda Jyothi foundation ద్వారా పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలను Exams pads ను పంపిణీ చేసాడు. TNF వారిచే 50,000/- రూ.ల విలువైన బెంచీలు, నోట్ బుక్స్ ను అందించారు.

ప్రభు అనే క్రీడాకారుడికి DPED చదువుకై దాతల సహకారంతో 30,000/- రూ. ఇప్పించాడు. అదే విధంగా జాతీయ స్థాయి క్రీడాకారులు ప్రతి ఒక్కరికీ అందించాడు. రూ.2,000 /- ఖర్చుల నిమిత్తం అందించాడు.

పాఠశాల పూర్వ విద్యార్థుల ద్వారా రూ.10,000/- విలువైన Sound system ఇప్పించాడు. Loins club of Siddipet వారి సౌజన్యంతో పాఠశాలకు నోట్ బుక్స్ ఇప్పించాడు.

అనాథ పిల్లలకు Loins club వారిచే, పాఠశాల ఉపాధ్యాయుల నుండి రూ.20,000/- ఇప్పించాడు. పాఠశాలకు అవసరమైన క్రీడా సామాగ్రి, శానిటేషన్ మెటీరియల్స్ రూపాయలు సుమారుగా 50,000/- రూ, స్పాన్సర్స్ ద్వారా తీసుకువచ్చారు.

kreeda Jyothi Sports foundation ద్వారా పేద క్రీడాకారులకు వారి చదువుల నిమిత్తం ఆర్థికంగా వారికి సహాయం చేసాడు. క్రీడా జ్యోతి sports foundedtion ద్వార Summer camps, Tournaments నిర్వహించాడు.



క్రీడాజ్యోతి సౌజన్యంతో గజ్వేల్లోని IOC గ్రౌండ్ Summer campలను, ఖో-ఖో tounament నిర్వహించాడు. Sports Foundation ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేసాడు. ఇలా ఎంతో మంది క్రీడాకారులకు ఆర్థిక చేయూతనందించాడు.

2012- 2021 వరకు జి.ప.ఉ.ప ఏటిగడ్డ కిష్టాపూర్ పాఠశాలలో విధులు నిర్వర్తించాడు. 2021 - 22 లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు, బాలుర పాఠశాలలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ స్థాయిలో ఇద్దరు విద్యార్థులు, రాష్ట్ర స్థాయిలో 10 మంది విద్యార్థులను పాల్గొన చేసాడు. 2022-23 నుండి ఇప్పటి వరకు జి.ప.ఉప ఆర్ & ఆర్ కాలనీ, గజ్వేల్ నందు డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తూ, జాతీయ స్థాయి క్రీడలలో ఒకరు, రాష్ట్ర స్థాయి క్రీడలలో 8 మంది విద్యార్థులను పొల్గొనచేసాడు మన వ్యాయామ ఉపాధ్యాయులు నాయిని గోవర్ధన్ రెడ్డి.

- అనంతోజు మోహన్ కృష్ణ

నేస్తం

కలలతో నడిచిన ప్రతి అడుగు
నీదే కదా నేస్తం...
భయంతో ఎందుకు
వెనక్కి వెనక్కి అడుగులు వేస్తున్నావ్..
నీతో వీళ్ళు నిలబడరనా..
నీతో వీళ్ళు నడవరానా...
లేదా అవకాశాల మెట్లు
కూలిపోతున్నాయనా...
ఒంటరితనం గాయపు
ఆగాధపు అలజడిలోకి నెట్టి వేస్తుందా...
అలసిపోయిన హృదయం...
బలహీనతల వెనక పరిగెడుతుందా..
అవమానపు అడుగుల భారం మోయలేవా..
నీ కదలక పునడకలన్నీ
వెనక్కి వెనక్కి కదులుతున్నాయి..
మాటల నిందలను నెత్తికెత్తుకోలేవా
నీలో ఈ వింత పోకడలు...
నీలో ప్రశాంతత లేని యుగాంతం
ఏదో విధ్వంశాన్ని గుర్తిస్తుందా..
కాలు కదిపితే
మళ్ళీ వెనక్కి రాలేదని మొహమాటమా..
ఇంట్లో పెళ్ళాం బిడ్డలు..
అమ్మానాన్నలు యాదికొస్తున్నారా..
ఎంచుకున్న దారేమో..
ఏ పొదల మాటున
ఏ ఆపద పొంచి ఉంచిందో తెలియదు..
ఏ కనికరం వెనక
ఏ కుట్ర అల్లిందో తెలియదు కదా..
అందుకే ప్రతినిత్యం అప్రమత్తమ అంటూ..
గుండె ప్రతిధ్వనిస్తుందా...
ఆశయపు కనికల చుట్టూ...
ఆవేదన మబ్బులు ముసిరినాయా...
చల్లారుస్తూ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాయా...
పొందితే మరణమే కదా...
చిందితే రక్తమే కదా...
శవాలన్నీ కవాతు చేస్తూ..
చైతన్యాన్ని పురుడు పోసుకుని..
మళ్లీ పుట్టుకొస్తుంది కదా..
అందుకే
అడుగులు ముందుకు వెయ్యి
అడుగులు ముందుకు వెయ్యి....

- టి.వి.కౌశిక్
7601061383

మానవత్వం ఎక్కడ?

మనిషిని మనిషిగా బ్రతకనివ్వని ఓ మనిషి..
మానవత్వం,మనిషితత్త్వం నీలోన వెతకక...
అక్కడ ఇక్కడ ఎక్కడెక్కడో వెతికి...
ఎక్కడా లేదంటు నిట్టూర్చి నీల్గుతూ...
రచనలే చేసేవు,రాగాలు తీసేవు...
మార్పు మార్పంటూ గోల చేసేవు...
మార్పన్నది అవసరం...
నీకు కాక అందరికీ...
తప్పన్నది చేస్తారు...
నువ్వు కాక అందరూ..
మనసన్నదే లేదు...
నీకు తప్ప ఎవ్వరికీ...
అనుకుంటూ గడిపేవు ఏళ్లకు ఏళ్ళు...
కలగంటు మరిచేవు నిజానిజాలు..
మార్పన్నదితెస్తే కాగలవో లేదో మహాత్ముడివి
అది నీలో వస్తే తప్ప కాలేవు మనిషివి...
మహాత్ములు కాలేని మనుషులెందరున్నా
బ్రతికి ఉంటుందేమో మానవత్వం..
మనుషులు కాలేని మహాత్ములెందరైనా
బ్రతికించలేరు ఇది సత్యం...



- కె.ఉమా
6301861963

అద్భుత ఆవిష్కరణ

శతాబ్దాల శాస్త్రీయ దృక్పథంతో
హేతుబద్ధ ఆలోచనలతో
దశాబ్దాల తరబడి
వేలాది శాస్త్రవేత్తల కృషి
అధ్యయనాలు ప్రయోగాలు
పరిశీలనలు అనుభవాలు
సోపానాలుగా చేసుకుని
ముందుకు సాగిన పయనం
విజయాలను అపజయాలను
పునాదులుగా వేసుకుని
నిప్పులు చెరుగుతూ నింగికెగసిన చంద్రయాన్
రోజులూ గంటలూ గడిపిన
ఉత్కంఠతకు తెర తీస్తూ
ఇంతవరకు ఏ దేశం చేరని
చంద్రుని దక్షిణ ధ్రువం పైకి చేరడం
చంద్రయాన్ విజయం
ఇస్రో చరిత్రలో ఒక మైలురాయి
భారతీయులకు గర్వకారణం
భావితరాలకు ప్రయోజనకరం
చంద్రుని గుట్టు విప్పడానికి
మరింత సమాచార సేకరణకి



విశ్వ రహస్యాలు రాబట్టడానికి
మరెన్నో వింతలు తెలుసుకోవడానికి
అద్భుత ఘటన ఆవిష్కరణ
అంతరిక్ష చరిత్రలో
ఇస్రోకు దక్కిన ఘనత
కొత్త అధ్యయనానికి శ్రీకారం
సాంకేతికాభివృద్ధికి మరో ముందడుగు
ప్రపంచాన్ని ఆశ్చర్యపరచిన
అపూర్వ సంఘటన
భారతీయుల సంబరాలు
అంబరాని అందుకున్న వేళ
మువ్వన్నెల జెండా
రెపరెపల ఆనంద డోల
శాస్త్రవేత్తల కృషి అభినందనీయం
ఇది సైన్సు సాధించిన విజయం

- పి. రామనాథం
భద్రాద్రి కొత్తగూడెం